www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 264 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH




## యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

- కలసి పోరాడుదామని భట్టి పిలుపు

**తిరువనంతపురం,ఫిబ్రవరి20( వెలుతురు ):** యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని



## గుట్ట దేవాలయ బంగారపు విమాన గోపురం కార్యక్రమానికి సీఎం కు ఆహ్వానం

- సీఎం ను మంత్రి కొండా సురేఖ తో కలిసిన దేవాలయ అధికారులు, అర్చకులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ



2 లో..

## 'మన మన్యంకొండ' వీడియోను ఆవిష్కరించిన మంత్రి సురేఖ

- రాష్ట్రంలోని ఆలయాల విశిష్టత వీడియో తీసిన శ్రీధర్ ను అభినందించిన దేవాదాయ శాఖ మంత్రి



2 లో..

## కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?

- కెసిఆర్ ఇంకా పగటి కలలుకంటున్నాడు: పిసిసి చీఫ్




2 లో..

## బిఆర్ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

- కృష్ణా జలాల్లో 200 టిఎంసిలు చాలన్న ఘనులు
- శ్రీశైలం,సాగర్‌లను ఎపికి అప్పగించి చోద్యం చూశారు
- నీటిపారుదల రంగాన్నిసర్వనాశనం చేశారు
- బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్



**హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):** ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని కమిషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయటపడేందుకు తాము ప్రయత్నిస్తుంటే..బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు

2 లో..

## ఎస్సీ వర్గీకరణలో మోడీ, రేవంత్ పాత్ర ఏమీ లేదు

- సుప్రీం తీర్పుతోనే దళితులకు బాసట
- ఎమ్మెల్సీ కవిత వెల్లడి



2 లో..




## ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

- ప్రమాణం చేయించిన ఎల్జీ వికె సక్సేనా
- హాజరైన ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు
- ఎన్‌డి పక్షాన పలువురు సిఎంలు, డిప్యూటి సిఎంలు హాజరు
- ప్రత్యేక ఆకర్శణగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20( వెలుతురు ):** దేశ రాజధాని దిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలా మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీలో అధికారాన్ని దక్కించుకున్న భాజపా.. ఈ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించింది. దీనికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భాజపా అగ్రనేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర



హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తోపాటు కేంద్రమంత్రులు, ఎన్డీయే కీలక నేతలు, 20 రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు పాల్గొన్నారు. మరోవైపు సినీ, పారిశ్రామిక రంగాల పలువురు ప్రముఖులు సైతం విచ్చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో

2 లో..

### ఈసారి కేంద్ర బడ్జెట్ లో పన్నులు, పథకాల రూపంలో
## తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించాం




- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందనడం పచ్చి అబద్ధం
- కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోధులు కాంగ్రెస్ నేతలు
- 6 గ్యారంటీలపై డైవర్ట్ చేయడానికే కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారు
- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది

### ప్రజల కోసం అసెంబ్లీకి
## పోతారా లేదా

- ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారా లేదా
- ప్రజలు ఎన్నుకున్నది ఇంట్లో కూర్చోవడానికి కాదు
- వైసిపికి సవాల్ విసిరిన పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల




**విజయవాడ,ఫిబ్రవరి20( వెలుతురు ):** అసెంబ్లీకి వెళ్లే అంశంపై వైసీపీ పాలసీ ఏంటో చెప్పాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజల పక్షాన పోరాడుతారా లేదా చెప్పాలన్నారు. వైసీపీ సభ్యులు అసెంబ్లీకి

2 లో..



## ప్రజా సమస్యలపై పోరాడే వెలుతురు జాతీయ తెలుగు దినపత్రిక ను ఆదరించండి

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- వెలుతురు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన బండి సంజయ్ కుమార్
- కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20:** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు- ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న వెలుతురు జాతీయ దిన పత్రిక ను అందరు ఆదరించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు, గురువారం నాడు ఆయన వెలుతురు జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్-2025 ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని చీకటిని పారదోలుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న వెలుతురు తెలుగు దినపత్రిక నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని ఈ పేపర్ ను ఆదరించాలని బండి సంజయ్ కుమార్ ఆకాంక్షించారు, వెలుతురు తెలుగు న్యూస్ పేపర్ ను సమాజ అభిరుద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న వెలుతురు తెలుగు న్యూస్ పేపర్ ఎడిటర్ బక్క యాదయ్య గౌడ్ ను ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ అభినందించారు, ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కోశాధికారి ఏ రాజేష్ యాదవ్, బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ జి. మనోహర్ రెడ్డి, డాక్టర్ ఎస్. ప్రకాష్ రెడ్డి, ఎస్ కుమార్, ఎన్ వి ఎస్ ఎస్ సుభాష్, బోసుపల్లి ప్రతాప్, సొలంకి శ్రీనివాస్, మౌనిక సుంకర, తూళ్ళ నర్సింహా గౌడ్, నిట్టు శ్రీశైలం, శ్యామల, రానా ప్రతాప్, బొంగు రఘు గౌడ్, నర్సింహా, చాటింపు తెలుగు దినపత్రిక ఎడిటర్ ఏ. అశోక్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ఆదుకుని తీరుతాం

- కేంద్రం దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లాం
- ధరలు పడిపోవడంతోనే రైతులకు నష్టం
- ఢిల్లీలో సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20( వెలుతురు ):** మిర్చి రైతులను ఆదుకొంటామని.. వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సీఎం చంద్రబాబు నాయుడు

2 లో..

## కూటమి నేతల్లో ఎక్కడా సమన్వయ లోపం లేదు

- వెన్ను నొప్పి కారణంగానే కొన్నికార్యక్రమాలకు దూరంగా ఉన్నా
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం
- ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి20 (వెలుతురు ):** ఏపీలో మూడు పార్టీల నేతలు సమన్వయంతోనే కలిసి ముందుకు వెళుతున్నట్టు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఢిల్లీలో సిఎం రేఖాగుప్తా ప్రమాణ స్వీకారానికి గురువారం హాజరైన ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. వెన్ను నొప్పి



2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## యూనివర్సిటీలపై కేంద్రం కుట్రలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన.. విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్నారు. విద్యా, ఆరోగ్య రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాలు పరిపాలన విభాగాలే కాదు..దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్శిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.

## 'మన మన్యంకొండ' వీడియోను ఆవిష్కరించిన మంత్రి సురేఖ

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 20:**

మహబూబ్ నగర్ జిల్లాలో కొలువై ఉన్న మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి జాతర విశిష్టత, ప్రశస్తృత గురించి ప్రత్యేకంగా రూపకల్పన చేసిన వీడియోను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం ఆవిష్కరించారు. ప్రముఖ దర్శకులు , గద్దర్ అవార్డ్స్ కమిటీ సభ్యుడు, ఉత్తమ దర్శకుడు నంది అవార్డు గ్రహీత అల్లాణి శ్రీధర్ రచన దర్శకత్వంలో, ఫిల్మ్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై సాయి తేజ నిర్మించిన వీడియో చిత్రం 'మన మన్యంకొండ' వీడియోను మంత్రి తన పేషీలో విడుదల చేశారు. "మహిమగల మన్యం, దర్శిస్తేనే పుణ్యం " అని తెలుగు ప్రజలు విశ్వసించే మన్యంకొండ బ్రహ్మోత్సవాలు జరుగుతున్న ఈ శుభ సందర్భంగా ఈ వీడియో చిత్రం ఆవిష్కరణ రాష్ట్ర సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా వైభవంగా జరిగింది. మన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నెన్నో అద్భుతమైన ఆలయాలు ఉన్నాయని, వాటి వైభవోపేతమైన చరిత్రను, స్థల పురాణాన్ని, ప్రజల విశ్వాసాలను అందరికీ చేరేలాగా ప్రచారం జరగాలని అందుకు ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి చెప్పారు. సమాజం ఉత్తమ విలువలతో ముందుకు సాగాలంటే, ధార్మిక చింతన కలిగించే ఇటువంటి చిత్రాలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని ఆమె ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా దేవాదాయ శాఖ మన తెలంగాణ ఆలయాల అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపట్టిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకు ఆలయాల సందర్శనకు పెరుగుతున్న జన సందోహమే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. ఎంతో బిజీగా ఉన్నా ఈ వీడియో ఆవిష్కరణకి సమయం ఇచ్చి ప్రోత్సహించినందుకు తమ యూనిట్ తరఫున దర్శకుడు అల్లాణి శ్రీధర్ ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. కాగా, దేవాలయాలపై ఎంతో శ్రమకోర్చి వీడియో తీసిన శ్రీధర్ ను మంత్రి సురేఖ ప్రత్యేకంగా అభినందించారు. శాలువా కప్పి సన్మానించారు.

## గుట్ట దేవాలయ బంగారపు విమాన గోపురం కార్యక్రమానికి సీఎం కు ఆహ్వానం

మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని గురువారం నాడు ఆహ్వానించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య , దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ లతో పాటు ఆలయ ఈవో, అర్చకులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ నెల 23 న నిర్వహించే స్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గుట్ట ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, త్వరలోనే ఆలయ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు, భక్తులకు మెరుగైన సేవలు అందించాలని సీఎం అధికారులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ శైలజ అయ్యర్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు,

## కెసిఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా?

**నిజామాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):**

కేసీఆర్ చెప్పినంత మాత్రాన మా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లా అని అని పీసీసీ చీఫ్ బీ. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్‌కు పగటి కలలు కనడం అలవాటుగా మారిపోయిందని, ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని సూచించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే సత్తాలేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. 'ఫామ్ హౌజ్‌లో విశ్రాంతి తీసుకునే కేసీఆర్‌కు,అభివృద్ధిని పరుగులెత్తించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలికేంటని' అంటూ మండిపడ్డారు. ప్రజలు తమ వెంటే ఉన్నప్పుడు, కాంగ్రెస్ బలంగా కొనసాగుతున్న సమయంలో, గ్రాఫ్ తగ్గిపోతుందన్న అభిప్రాయం అసత్యమని ఖండించారు. ఫామ్ హౌజ్‌లో కూర్చొని పెన్ను, పేపర్ తీసుకుని గ్రాఫ్ గీస్తే, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తగ్గిపోతుందా? అంటూ కేసీఆర్‌ను ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని, ఏడాదిలో 56,000 ఉద్యోగాలను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ సహా పలు కీలక హామీలను అమలు చేసినట్లు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో, కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిపోతుందనే వాదన నమ్మశక్యం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ గ్రాఫ్ పూర్తిగా కిందపడిపోయి, ఫామ్ హౌజ్‌కే పరిమితం అయిపోయిందని వ్యాఖ్యానించారు. 'నీ అల్లుడు, బిడ్డ హరీష్ రావు, కవితలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ఇదే మీ పార్టీ పరిస్థితిని అర్థమయ్యేలా చేస్తుంది' అంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అదృశ్యం అవుతుందని, ఆ పార్టీలో తండ్రి, కొడుకు మాత్రమే మిగిలిపోతారని గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

## ఎస్సీ వర్గీకరణలో మోడీ, రేవంత్ పాత్ర ఏమీ లేదు

**హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):**

సుప్రీంకోర్టు తీర్పు వల్లే ఎస్సీ వర్గీకరణకు బాటలు పడ్డాయని, ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో దళితబంధు సాధన సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదు. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను బయటపెట్టి.. వెంటనే వర్గీకరణ చేయాలి. దళితుల మధ్య పంచాయితీ పెట్టవద్దు? ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి. ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారు. వర్గీకరణకు, ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి లింక్ పెడుతున్నారు. వర్గీకరణ వంకతో జాబ్ క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దు. కోర్టు తీర్పు వచ్చి 6 నెలలు గడిచినా ఆలూలేదు చూలు లేదన్నట్లుగా ఉందని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలు చెబితే నమ్మరని ఢిల్లీ నుంచి ప్రియాంగా గాంధీని తీసుకొచ్చి హామీ ఇప్పించారు. దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలకు బదులు 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి కుదేలు చేశారు. ఇప్పటికే కేసీఆర్ మంజూరు చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయాలి. ధైర్యం ఉంటే 18 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు డబ్బులను డిమాండ్ చేయాలి. బ్జడెట్ ప్రవేశపెట్టే ముందే ఈ డబ్బులు విడుదల చేయాలి. ఎస్సీలకు బ్జడెట్‌లో 33 వేల కోట్లు కేటాయించి? కేవలం 9800 కోట్లే ఖర్చు చేశారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డిది మనసున్న ప్రభుత్వం కాదు.. మానవత్వం కూడా లేదు. రేవంత్ రెడ్డి ఆలోచన చిన్నది.. చూపు పెద్దవాళ్లపైనే ఉంది. అందుకే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలదండ కూడా వేయలేదు. అంబేద్కర్‌ను, ఆయన వారసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారు. అంబేద్కర్ జయంతిలోపు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కేబినెట్ మొత్తం వెళ్లి పూలదండలు వేయాలి. లేదంటే ప్రభుత్వం మూసివేసిన గేట్లను బద్దలుకొట్టి మేమే అంబేద్కర్‌ను గౌరవించుకుంటాం. అంబేద్కర్‌ని గౌరవించని ముఖ్యమంత్రి మన ఆకలిని అర్థం చేసుకుంటారా..? అని కవిత ప్రశ్నించారు. అట్టడుగు వర్గాల వారిని వేలు పట్టుకొని ముందుకు నడిపించాలన్నది కేసీఆర్ ఆలోచన. పేదలు, అణగారిన వర్గాల కోసం పనిచేయాలని కేసీఆర్ ఎప్పుడూ అంటున్నారు. దళితులను ధనవంతులను చేయాలన్న ఉద్దేశంతో దళిత బంధును ప్రవేశపెట్టారు. ఎన్నికల కోసం? రానున్న తరాల కోసం కేసీఆర్ ఆలోచిస్తారు. అన్ని వర్గాలకు ఆత్మబంధువు అంబేద్కర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైంది. అంబేద్కర్‌పై ప్రేమను ప్రదర్శించడానికి 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు అని కవిత పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ అండతోనే ఎపి జలదోపిడీ

పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వే లకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించు కోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, దిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శించారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్ ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది.. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడించారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు..అసలు దేనికి పనికి రాడన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు . జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా.. 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగానితనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. మేడిగడ్డ కూలితే ఒక్క పిల్లరే కూలిందని వాదిస్తున్నారు. వాళ్లే కట్టారు..వాళ్లే దోచుకున్నారు..వాళ్లే కూలగొట్టారు. కాళేశ్వరం అప్పులు తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ భారమే. పాలమూరుకు వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నీళ్లివ్వలే. నీళ్ల కోసం కాదు బీఆర్ఎస్ నేతలు జేబులు నింపేందుకు కట్టారు. కృష్ణా నీళ్లలో ఏపీ దోపిడిని కేంద్రానికి వివరించాం.. కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. ఏపీ నీళ్ల దోపడిలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ అన్నారు.

# ఢిల్లీ సిఎంగా రేఖాగుప్తా ప్రమాణం

**(మొదటి పేజీ తరువాయి..)**

బీజేపీ కార్యకర్తలు, నేతలు సంబరాల్లో మునిగితేలుతున్నారు. ఉదయం ఇంటినుంచి బయల్దేరిన రేఖాగుప్తా.. హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఆమె రామ్‌లీలా మైదానానికి చేరుకొని, అందరినీ పలకరించారు. ఈ కార్యక్రమానికి సాధువులు, పలువురు ప్రముఖులు హాజరుకావడంతో భారీ భద్రత ఏర్పాటుచేశారు. 25,000 మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. రేఖా గుప్తాతో పాటు భాజపా ఎమ్మెల్యేలు పర్వేశ్ వర్మ, ఆశీశ్ సూద్, మజీందర్ సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కొత్త సీఎంకు జడ్ కేటగిరీ సెక్యూరిటీని కేటాయించనున్నారు. హరియాణాలోని జులానాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బీకాం చదివారు. ఆ సమయంలోనే ఏబీవీపీ ద్వారా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించారు. 1995-96లో దిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పనిచేశారు. 1996-97లో అధ్యక్షురాలిగా సేవలందించారు. మేరఠ్‌లోని చౌధరీ చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా పుచ్చుకొని కొంతకాలం న్యాయవాదిగా పనిచేశారు. 1998లో మనీశ్‌గుప్తాను వివాహం చేసుకున్నారు. 2007లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షిణ దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆరెస్సెస్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయి. సంఘ్ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ప్రస్తుతం భాజపా మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలిగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. భాజపా నుంచి సుష్మాస్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్‌ల తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 5వ మహిళగా, దేశంలో విభిన్న పార్టీల నుంచి సీఎం పదవిని చేపట్టిన 18వ అతివగా రేఖాగుప్తా నిలిచారు.

# ప్రజల కోసం అసెంబ్లీకి పోతారా లేదా

**(మొదటి పేజీ తరువాయి..)**

వెళ్లకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంట్లో కూర్చొని ప్రెస్ మీట్‌లు పెట్టడానికి కాదు ప్రజలు మీకు ఓట్లు వేసిందని విమర్శించారు. దమ్ముంటే తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. వైసీపీ నేత బొత్స సత్యనారాయణపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు ఖాళీగా ఉన్నది ఎవరో, రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్నది ఎవరో రాష్ట్ర ప్రజానీకానికి తెలుసని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వైసీపీపై వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. బొత్స సత్యనారాయణ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుందని ఆక్షేపించారు. నమ్మి అధికారం ఇస్తే ఖాళీగా ఉన్నదెవరో తెలుసునని విమర్శించారు. ఐదేళ్లలో ఎలాంటి పని చేయకుండా రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా దోచుకుతిన్నారని ఆరోపించారు. ఐదేళ్లు కుంభకర్ణుడి లెక్క నిద్ర పోయారని ఎద్దేవా చేశారు. అధికారం అనుభవిస్తూ ఖాళీగా కూర్చున్నారని మండిపడ్డారు. పార్టీ పాలసీకి, తండ్రి ఆశయాలకు విరుద్ధంగా బీజేపీకి దత్తపుత్రుడిగా మారారని విమర్శించారు. ప్రజల సంపదను ప్యాలెస్‌కు మళ్లించుకున్నారని విమర్శించారు. ఐదేళ్లు ఖాళీగా ఉండి ఎన్నికల ముందు సిద్ధం అంటూ బయటకు వచ్చారని తెలిపారు. ఐదేళ్లు పని చేయకుండా ఖాళీగా ఉన్నారని తెలిసి ప్రజలు మిమ్మల్ని పనికి రాకుండా చేశారని మండిపడ్డారు. 151 సీట్ల నుంచి వైసీపీని 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని.. అయినా కూడా మీ వైఖరిలో మార్పు రావడం లేదని విమర్శించారు. చివరకు ప్రతిపక్ష హోదా లేకుండా ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. మిర్చి రైతుల కష్టాలపై వైసీపీ కంటే ముందుగానే కూటమి ప్రభుత్వాన్ని తాము ప్రశ్నించామని తెలిపారు. రేట్ల హెచ్చుతగ్గులపై రైతు నష్టపోకుండా రూ.5వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు తీసుకురావాలని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశామని అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా పెట్టుబడి సహాయం రూ.20 వేలను వెంటనే అమలు చేయాలని తాము డిమాండ్ చేశామన్నారు. ప్రతి నెల కూటమి హామీలపై ఏపీ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని గుర్తుచేశారు. అసెంబ్లీలో అడిగే అవకాశం కాంగ్రెస్ పార్టీకి లేదు కాబట్టి.. 11 సీట్లతో అసెంబ్లీకి వెళ్లే అవకాశం మీకుంది కాబట్టి.. వైసీపీని శాసన సభకు వెళ్లాలని డిమాండ్ చేశామన్నారు. రైతుల పట్ల కూటమి నిర్లక్ష్యాన్ని సభ వేదికగా ఎండగట్టాలని వైసీపీని అడిగామని అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూనే, వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లాలని కోరితే.. ప్రజల పక్షాన నిలబడాలని అడిగితే.. వ్యక్తిగత అజెండా అంటూ వైసీపీ నేతలు భుజాలు తడుముకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రజలకు సమాధానం చెప్పకుండా దాటవేయడం మీ అవివేకానికి నిదర్శనమని ఆక్షేపించారు. మళ్లీ మళ్లీ వైసీపీని అడుగుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

# కూటమి నేతల్లో ఎక్కడా సమన్వయ లోపం లేదు

**(మొదటి పేజీ తరువాయి..)**

కారణంగానే రాష్ట్రంలో కొన్ని సమావేశాలకు హాజరుకాలేకపోయానని.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. ఏపీని జగన్ అప్పుల కుప్పగా మార్చారని.. అందువల్ల ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని వెల్లడించారు. అయినా ఇచ్చిన హామీలు అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. పర్యావరణ, అటవీ శాఖలు తనకు చాలా ఇష్టమైన శాఖలని.. నిబద్ధతతో తన మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మధ్య ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొన్ని సమావేశాలకు దూరంగా ఉండడంపై సోషల్ మీడియాలో పలు రకాల చర్చలు జరుగుతున్నాయి.. అయితే, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రమాణస్వీకారానికి.. ఎన్డీఏ సమావేశానికి హాజరైన పవన్ కల్యాణ్.. మీడియా చిట్‌చాట్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో సమన్వయంతోనే కలిసి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. వెన్ను నొప్పి కారణంగానే ఏపీలో కొన్ని సమావేశాలకి హాజరుకాలేకపోయానన్న ఆయన.. ఇప్పటికీ వెన్ను నొప్పి తీవ్రంగా బాధిస్తోందన్నారు.. ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారం వేదికపై ఎన్డీఏ నేతలను అందరినీ పలకరిస్తూ ముందుకు సాగిన ప్రధాని మోడీ.. ఏపీ డిప్యూటీ సీఎంను ప్రత్యేకంగా పలకరించారు.. ఇద్దరి మధ్య సరదా సంభాషణ సాగినట్టు ఆ దృశ్యాలను చూస్తుంటే స్పష్టమవుతుండగా.. ఆ ర్వాత మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. మీరు హిమాలయాలకు వెళ్తున్నారా? అంటూ ప్రధాని మోడీ ప్రశ్నించారని.. వేదిక పైకి వచ్చే సమయంలో ఎన్డీఏ నేతలందరినీ పలకరించిన మోడీ.. ప్రత్యేక వస్త్రధారణలో ఉన్న పవన్ ను చూసి కొద్దిసేపు ముచ్చటించారు.. మోడీ ఏం మాట్లాడారని మీడియా ప్రతినిదులు ప్రశ్నించగా.. వివరాలు వెల్లడించిన ఆయన.. ప్రధాని నాపై చాలాసార్లు జోకులు వేస్తుంటారు.. ఈ రోజు నా వస్త్రధారణ చూసిన తర్వాత అన్నీ వదిలేసి హిమాలయాలకు వెళ్తున్నావా? అని ప్రధాని అన్నారు.. అలాంటిదేమీ లేదని నేను చెప్పాను.. చేయాల్సింది చాలా ఉంది అని ప్రధాని మోడీకి చెప్పానంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# మిర్చి రైతులను ఆదుకుని తీరుతాం

**(మొదటి పేజీ తరువాయి..)**



మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతుల సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. ఆ క్రమంలో కేంద్రం ఎదుట కొన్ని ప్రతిపాదనలు ఉంచామని చెప్పారు. అంశంపై సమీక్ష చేసి.. ఏ విషయం శుక్రవారం చెబుతారని తెలిపారని ఆయన పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయాలని కేంద్రాన్ని తాము కోరినట్లు తెలిపారు. ఏపీలో 5 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు అవుతోందని వివరించారు. ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది ధరలు పడిపోయాయన్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో రైతులు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవాలని కేంద్ర మంత్రిని తాము కోరామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాగే మిర్చి ఎగుమతులను ప్రోత్సహించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఇక ధరల స్థిరీకరణ కోసం ఆలోచన చేస్తున్నామన్నారు. అందుకోసం కేంద్ర వాణిజ్య శాఖతో సంప్రదింపులు చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం సేకరించాలంటే కొన్ని సమస్యలు ఉన్నాయని చెప్పారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసేలా పని చేస్తున్నామన్నారు. ఇక బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకారం కోరామని చెప్పారు. అందులోభాగంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో తాను చర్చించినట్లు పేర్కొన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్‌తోపాటు జల్‌జీవన్ మిషన్ గురించి సైతం తాను మాట్లాడానన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను సరిగా ఉపయోగించుకోలేదని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు విమర్శించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల.. జల్‌జీవన్ మిషన్ కింద రూ.27 వేల కోట్లే వస్తోందని.. కానీ ఇంకో రూ.54 వేల కోట్లు కావాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు.. ఈ రోజు కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శితో సమావేశమయ్యారు. ఏపీ మిర్చి రైతుల సమస్యలపై ఆయనకు సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో.. రైతులు నష్టపోతున్నారని ఆయనకు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో వారిని ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శిని సీఎం చంద్రబాబు కోరారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజకీయం చేయాలని వైఎస్ జగన్‌కు సీఎం చంద్రబాబు చురకలంటించారు. వైఎస్ జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నా జగన్ గుంటూరు వెళ్లారని గుర్తు చేశారు. ఈసీ ఆదేశాలను కూడా జగన్ పట్టించుకోలేదని చెప్పారు. కోడ్ ఉల్లంఘించి.. జగన్ మిర్చి యార్డుకు వెళ్లారని చెప్పారు. కోడ్ ఉన్నందున రావడానికి వీల్లేదని పోలీసులు సైతం ఆయనకు తెలిపారన్నారు. రావొద్దని ముందే చెప్పినా మిర్చి యార్డుకు వెళ్లి.. తనకు భద్రత కల్పించ లేదని వైఎస్ జగన్ అంటున్నారని వ్యంగ్యంగా అన్నారు. ఎన్నికల సంఘం కంటే.. వైఎస్ జగన్ గొప్పవారు కాదని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# ఈసారి కేంద్ర బడ్జెట్ లో పన్నులు, పథకాల రూపంలో
# తెలంగాణకు రూ.1.08 లక్షల కోట్లు కేటాయించాం




(మొదటి పేజీ తరువాయి..)

- కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగిందనడం పచ్చి అబద్ధం
- కళ్లుండి చూడలేని, చెవులుండి వినలేని కబోధులు కాంగ్రెస్ నేతలు
- 6 గ్యారంటీలపై డైవర్ట్ చేయడానికే కేంద్రంపై దుష్ప్రచారం చేస్తున్నారు
- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోంది
- తెలంగాణలోని గ్రామాలు, పట్టణాల వారీగా కేంద్రం ఏం చేసిందో, రాష్ట్రం ఏం చేసిందో చర్చించడానికి సిద్ధమా?
- తెలంగాణకు కేంద్రం ఏమిచ్చిందో? ఎవరు అన్యాయం చేశారో బహిరంగ చర్చకు మేం సిద్దం
- ప్రధాని హెూదాకు గౌరవం ఇవ్వకుండా అవాకులు పేలడం సరికాదు
- ట్యాక్స్ డివల్యూషన్ రూపంలో 29 వేల 899 కోట్ల రూపాయలు కేటాయించినం
- గత ఏడాదితో పోలిస్తే 10 శాతం నిధులు పెంచినం
- గ్రాంట్ల రూపంలో 21 వేల 75 కోట్లు కేటాయించినం
- రైల్వేల అభివృద్ధికి 5 వేల 336 కోట్లు కేటాయించినం. యూపీఏ హయాంతో పోలిస్తే 20 రెట్లు ఎక్కువ
- ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అభివృద్ధి కోసం ఈ ఏడాది బడ్జెట్ లో తెలంగాణకు 2 వేల 500 కోట్ల మేరకు రుణాలివ్వబోతున్నం
- తెలంగాణలో రోడ్లు, రైళ్లు, విమానయాన రంగాల అభివృద్ధి కోసం 28 వేల 302 కోట్లు కేటాయించినం
- ఇందులో జాతీయ రహదారుల విస్తరణ కోసం 15 వేల,640 కోట్లు కేటాయించినం.
- తెలంగాణలోని విద్యుత్, ఇంధన, నీటిపారుదల రంగాల అభివృద్ధి కోసం 10 వేల 285 కోట్లు కేటాయించినం
- తెలంగాణలోని గ్రామాల, పట్టణాల అభివృద్ధి కోసం ఈ ఏడాది మొత్తం 6 వేల 320 కోట్లు ఖర్చు చేయబోతున్నం
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజనలో భాగంగా ఇండ్ల నిర్మాణం కోసం 2 వేల 120 కోట్లు కేటాయించినం
- తెలంగాణలో వ్యవసాయం, సహకార, పశు సంవర్ధక శాఖల ద్వారా రైతులకు మేలు చేసేందుకు 5 వేల 920 కోట్లు ఖర్చు చేయబోతున్నం.
- తెలంగాణలోని ఆరోగ్యం, పారిశుధ్య రంగాల కోసం ఈ ఏడాది మొత్తం 5వేల 790 కోట్లు కేటాయించినం
- విద్యా, క్రీడా రంగాల అభివృద్ధి కోసం ఈ ఏడాది 4 వేల 930 కోట్లు ఖర్చు చేయబోతున్నం.
- MSME పథకాలు, రుణ సబ్సిడీల కోసం 2 వేల 150 కోట్లు కేటాయించినం. అట్లాగే స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్స్ కోసం 880 కోట్లు కేటాయించినం.
- రాష్ట్రంలోని మహిళా, శిశు సంక్షేమ రంగాల అభివృద్ధి కోసం 3 వేల 560 కోట్లు ఖర్చు చేయబోతున్నం.
- హెూం, జాతీయ విపత్తు నిర్వహణ, రక్షణ కార్యక్రమాల అమలుకు 3 వేల 290 కోట్లు కేటాయించినం
- కేంద్ర సంక్షేమ పథకాలకు సంబంధించి ద నేరుగా (DBT) లబ్దిదారుల ఖాతాలో నగదు జమ చేసేందుకు 5 వేల 420 కోట్లు కేటాయించినం.
- అట్లాగే తెలంగాణలోని పర్యాటక, సాంస్కృతిక రంగాల అభివృద్ధి కోసం 1210 కోట్లు
- అటవీ, పర్యావరణ శాఖలకు 980 కోట్లు ఖర్చు చేయబోతున్నం.
- బడ్జెట్ లో ఉద్యోగులకు 12 లక్షల 75 వేల వరకు ట్యాక్స్ కట్టే పనిలేకుండా మినహాయింపు ఇచ్చినం.
- ఒక్కో రైతుకు 5 లక్షల రూపాయల వరకు క్రెడిట్ కార్డులు ఇవ్వబోతున్నం
- తెలంగాణసహా దేశంలోని యువతకు ఉపాధిని పెంచేందుకు MSME క్రెడిట్ బూస్ట్ కింద 1 లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేయబోతున్నం.
- చిన్న వ్యాపారులకు 5 లక్షల రూపాయల వరకు కస్టమ్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించినం.
- స్టార్టప్ లను ప్రోత్సహించడానికి ఈసారి ఏకంగా 10 వేల కోట్ల రూపాయలతో ఫండ్ ను ఏర్పాటు చేస్తున్నం
- ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కింద కోటి మంది గిగ్ కార్మికులకు ఆరోగ్య సంరక్షణ కవరేజ్ అందించబోతున్నం.
- తొలిసారిగా వ్యాపారాన్ని, పరిశ్రమలను ప్రారంభించబోయే 5 లక్షల మంది మహిళలకు ఒక్కొక్కరికి 2 కోట్ల రూపాయల చొప్పున టర్మ్ రుణాలందించబోతున్నం.
- దేశానికి సంబంధించిన బడ్జెట్ లో ఒక రాష్ట్రం పేరు లేనంత మాత్రాన ఆ రాష్ట్రానికి నిధులివ్వలేదని సరికాదు
- క్రిష్ణా జలాలు వాటాలో తెలంగాణకు అన్యాయం చేసింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే....
- ఏపీతో కుమ్మక్కై తెలంగాణకు అన్యాయం చేసిన మొట్టమొదటి ద్రోహి కేసీఆర్
- ఎస్సెల్బీసీ ప్రాజెక్టు కట్టకుండా జాప్యం చేసింది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే
- ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
- క్రిష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని వేలెత్తి చూపింది మేమే
- బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ అభ్యర్థులే కరువయ్యారు. ఇగ ఆ పార్టీ యాడుంది?
- బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ చీకటి మిత్రులు...
- కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా ఈ రేస్ కేసులేమైనయ్...?
- ఢిల్లీకి పోయి కాంప్రమైజ్ అయిన మాట నిజం కాదా?
- మాపై కేసులు పెట్టొద్దు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అడ్డుకుందామని కేసీఆర్ ప్రతిపాదించారు
- కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండేందుకే అభ్యర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారు
- భూపాలపల్లి రాజలింగమూర్తి హత్యపై విచారణ జరిపి నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది
- ఒక వ్యక్తిని ప్రాణం తీయడమంటే అంతకంటే దుర్మార్గం ఇంకోటి లేదు... హతుడి భార్య చేస్తున్న ఆరోపణలపై లోతైన విచారణ జరపాలి
- ఎంక్వైరీ కాకముందే ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సరికాదు...
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి.... అందులో 10 శాతం ముస్లింలకు కేటాయిస్తే ఏం న్యాయం చేసినట్లు
- దీనిపై సీఎం క్లారిటీ ఇవ్వాలి....
- కుల గుణన తప్పుల తడక... జనాభా లెక్కలే తప్పు.
- 3.95 కోట్ల ఆధార్ కార్డులుంటే... జనాభా 3.7 కోట్లు ఎట్లా ఉంటారు?
- 6 గ్యారంటీలే ప్రధానాస్త్రాలుగా కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు
- మతపరమైన రిజర్వేషన్లకు మేం పూర్తిగా వ్యతిరేకం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై సొంత పార్టీ ఎమ్మెల్యేలే అసంతృప్తితో ఉన్నారు
- వాళ్లు రహస్య సమావేశాలు నిర్వహించుకుంటున్నారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 20:

# సీఎం ను కలిసే అవకాశం లేదా

## మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

- ఐదు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన సీఎం ను కలిసే అవకాశం లేదా



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20:**
ఐదు సార్లు ఎమ్మెల్యేనైన నాకే అపాయింట్మెంట్ ఇవ్వకపోతే ఇంకెవరికి ఇస్తారు? అంటూ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు, ప్రజా సమస్యలపై తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిసి మాట్లాడాలని అధికారులను కోరగా తనను పిలిచి సీఎం ను కలవకుండా చేయడం ఏమిటని గుమ్మడి నర్సయ్య ప్రశ్నించారు, కాంగ్రెస్ ప్రజా పాలన అని అంటున్నారు కానీ తాను అదే ప్రజల సమస్యల పరిష్కారానికి సీఎం ను కలిసి చెప్పడానికి మాత్రం అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు,రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి నేటి వరకు నాలుగు సార్లు అపాయింట్మెంట్ అడిగాను.ఇప్పటి వరకి తనకు అవకాశం ఇవ్వలేదని గుమ్మడి నర్సయ్య అన్నారు, తన స్వంతం కోసం తాను సీఎం ను కలవడం లేదన్నారు, తాను ముఖ్యమంత్రి ని పలు ప్రజా సమస్యలపై మాట్లాడానికే తప్ప మరొకటి కాదని గుమ్మడి నర్సయ్య స్పష్టం చేశారు,

# రాష్ట్రానికి వచ్చిన తమిళనాడు మంత్రి గాంధీ ని కలిసిన మంత్రి పొన్నం



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20:**
తమిళనాడు హ్యాండ్లూమ్స్ హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన స్టాల్ ను ప్రారంభోత్సవానికి వచ్చిన తమిళనాడు హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి తిరు ఆర్.గాంధీ ని మర్యాద పూర్వకంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిశారు, ఈ సందర్భంగా తమిళనాడు రాష్ట్ర మంత్రి తిరు ఆర్, గాంధీ ని కలిసి మంత్రి పొన్నం ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఇరువురు మంత్రులు పలు అంశాలపై చర్చించారు, ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# సీఎం వ్యక్తి గత సహాయకుడి కూతురు వివాహ వేడుక

- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి దంపతులు, ఇతర ప్రముఖులు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20:**
తెలంగాణా రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తి గత సహాయకుడు పురుషోత్తం రెడ్డి కూతురు వివాహ వేడుకల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించారు, ఈ వివాహానికి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో పాటు జిల్లా కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):**
నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబజార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు.. భారాస ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ తెలిపారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు మార్చి 23కి వాయిదా వేసింది.

# “మహాత్మా గాంధీ ఎన్ఆర్ఇజిఎస్ అమలు: అవకాశాలు మరియు సవాళ్లు” అనే అంశంపై రెండు రోజుల సెమినార్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 20:**
హైదరాబాద్లోని ఎన్ఐఆర్డి & పిఆర్ లో “మహాత్మా గాంధీ ఎన్ఆర్ఇజిఎస్ అమలుః అవకాశాలు మరియు సవాళ్లు” అనే అంశంపై రెండు రోజుల సెమినార్ నిర్వహిస్తున్నారు. జీవనోపాధి, వాతావరణ స్థితిస్థాపకత, డిజిటల్ గవర్నెన్స్, స్కిల్ డెవలప్మెంట్, జెండర్ ఈక్విటీ మరియు ఎస్డిజి (సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్) సహా ఆరు ఇతివృత్తాలపై దేశవ్యాప్తంగా ఉన్న పండితులు మరియు అభ్యాసకులు పత్రాలను సమర్పించారు. ఐఎఫ్పిఆర్ఐకి చెందిన సీనియర్ రీసెర్చ్ ఫెలో డాక్టర్ సుధా నారాయణన్ కీలకోపన్యాసం చేశారు. మహాత్మా గాంధీ ఎన్ఆర్ఇజిఎస్ గతం, వర్తమానం, భవిష్యత్తు



గురించి ఆమె నొక్కి చెప్పారు. ఎన్ఐఆర్డి & పిఆర్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర ఎస్. గవాలి ప్రారంభోపన్యాసం చేశారు. డాక్టర్ సి. ధీరజ ప్రతినిధులను స్వాగతించారు మరియు సెమినార్ యొక్క రోడ్మ్యాప్ను రూపొందించారు. ప్రారంభ సమావేశంలో నైరూప్య పుస్తకాన్ని కూడా విడుదల చేశారు. సెంటర్ ఫర్ వేజ్ ఎంప్లాయిమెంట్ అండ్ లైవ్లీహుడ్స్ (సిడబ్ల్యుఇఎల్) ఎన్ఐఆర్డి & పిఆర్ కు చెందిన డాక్టర్ సోనాల్ మొబర్ రాయ్, డాక్టర్ సి. ధీరజ మరియు డాక్టర్ దిగంబర్ ఎ. చిమాంకర్ ఈ సదస్సును సమన్వయం చేస్తున్నారు.

# సంపాదకీయం..

## సౌర విద్యుత్ పెరిగితేనే సమస్యకు పరిష్కారం !

మార్చి రాకముందే రాష్ట్రంలో ఎండలు దంచికొడ్తున్నాయి. ఇటు గృహవినియోగంతో పాటు వ్యవసాయం, పరిశ్రమలకు విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతున్నది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఈ ఎండాకాలం క రెంట్ వినియోగం పెరగగలదని అంచనాలు ఉన్నాయి. అయితే డిమాండ్‌కు తగ్గట్లుగా ఉత్పత్తి సామర్థ్యం ఇంకా పెరగలేదు. రెండు రాష్ట్రాల్లోనూ పవర్ ప్రాజెక్టులు అందుబాటులోకి రావాల్సి ఉంది. పిఎం సూర్య ఘర్ యోజనకింద ఇప్పుడిప్పుడే ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్ కోసం దరఖాస్తులు చేస్తున్నారు. ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున సౌర విద్యుత్ ప్రోత్సహిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు, ఉత్పత్తి పెరిగి, గ్రామాలకు రక్షగా ఉంటుంది. అయితే ఈ పథకంపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన రావాల్సి ఉంది. అలాగే పెద్దపెద్ద కమ్యూనిటీలు సౌర విద్యుత్ ఫలకాలు వాడకాన్ని తప్పనిసరి చేయాల్సి ఉంది. అలాగే ఉచిత విద్యుత్ కారణంగా వ్యవసాయ విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతోంది. వ్యవసాయ విద్యుతుపై అజమాయిషీ, ఆడట్ లేకపోవడంతో అక్కడ ఎంత ఖర్చు చేస్తున్నారన్న దానికి సమాధానం లేదు. ఎపిలో స్మార్ట్ మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగం అంచనా వేయాలన్న ప్రయత్నాలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ఇప్పుడు స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి పోయింది. ఇకపోతే వ్యవసాయ విద్యుత్ ఇతర రంగాలకు వినియోగి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎవరికి ఎంత పొలం ఉంది..ఏయే పంటలు పండిస్తున్నారన్న ఆడిట్ కూడా జరగడం లేదు. పంటలకు అనుగుణంగా విద్యుత్ వాడకం ఎంత జరిగిందన్న దానికి లెక్కలు లేవు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే సమస్య ఉంది. ఇకపోతే ఇప్పటికే వరుసగా కోతలు అవస్థలు పెడుతున్నాయి. అప్రకటిత కరెంట్ కోతలు చికాకు కలిగిస్తున్నాయి. తెలంగాణలో అప్రకటిత కోతలు నడుస్తున్నాయి. ఎప్పుడు సడన్‌గా కరెంట్ పోతుందో తెలియడం లేదు. కరెంట్ వినియోగంలో ముందున్న తెలంగాణ రాష్ట్రం.. ఉత్పత్తిలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో బయట ఎక్కువ రేటు పెట్టి కరెంట్ కొనాల్సిన పరిస్థితి నెలకొంది. గత పదేండ్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తిందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిరోజు సగటున **300** మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం పడుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది**115** మిలియన్ యూనిట్లు మాత్రమేనని తెలుస్తోంది. మిగిలిన **185** మిలియన్ యూనిట్లు అంటే **60** శాతానికి పైగా ఇతర రాష్ట్రాలు, పవర్ ఎక్ఛ్సేంజ్‌ల నుంచి కొనాల్సి వస్తున్నది. విద్యుత్ డిమాండ్ పెద్దగా లేని సమయాల్లో యూనిట్‌కు రూ.**2.50** రేటుతో కరెంట్ దొరుకుతున్నప్పటికీ.. డిమాండ్ పీక్స్‌కు చేరే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో యూనిట్‌కు రూ.**10** నుంచి రూ.**20** దాకా పెట్టి కొనాల్సి వస్తున్నది. దీని వల్ల ఈ మూడు నెలల కాలంలో మన విద్యుత్ పంపిణీ సంస్థలపై, తద్వారా రాష్ట్రంపై రూ.**3**వేల కోట్లకుపైగా అదనపు భారం పడనుంది. గతేడాది మార్చి **8**న అత్యధికంగా **15,623** మెగావాట్ల డిమాండ్?నమోదు కాగా, ఈసారి ఫిబ్రవరి**10**వ తేదీనే **15,998** మెగావాట్ల డిమాండ్ తో గత రికార్డులన్నీ తుడిచిపెట్టుకుపోయాయి. ఈసారి యాసంగి సాగు విపరీతంగా పెరగడంతో మార్చి, ఏప్రిల్, మే నెలల్లో డిమాండ్ **17**వేల మెగావాట్లకు చేరుకుంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తున్నది. కొద్ది రోజులుగా రాష్ట్రంలో **300** మిలియన్‌యూనిట్ల దాకా వినియోగం జరుగుతుండగా, అందులో మన దగ్గర ఉత్పత్తి అయ్యేది కేవలం **115** మిలియన్ యూనిట్లు మాత్రమే. తెలంగాణ జెన్‌కో విద్యుత్‌కేంద్రాల నుంచి **82**ఎంయూలు, సింగరేణి నుంచి **27**ఎంయూలు, హైడల్ ద్వారా**8** ఎంయూలకు అటు ఇటుగా ఉత్పత్తి జరుగుతున్నది. దీంతో సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ సహా వివిధ పవర్ ఎక్ఛ్సేంజీల నుంచి సుమారు **185** ఎంయూల దాకా కొనాల్సి వస్తున్నది. తెలంగాణ ఏర్పడే నాటికి జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం **5,405** మెగావాట్లు ఉండగా, ప్రస్తుతం **7,285** మెగావాట్లకు చేరింది. అంటే గడిచిన పదేండ్లలో జెన్‌కో సామర్థ్యం కేవలం **1,880** మెగావాట్లు మాత్రమే పెరిగింది. తెలంగాణ వచ్చాక **1,080** మెగావాట్ల కెపాసిటీతో భద్రాద్రి థర్మల్ ప్లాంట్, **4**వేల మెగావాట్ల సామర్థ్యంతో యాదాద్రి పవర్ ఎ÷-లాంట్ల నిర్మాణాన్ని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టింది. వీటిలో ప్రస్తుతం భద్రాద్రిలోని**1,080** మెగావాట్ల థర్మల్ ప్లాంట్?తో పాటు యాదాద్రిలోని **5** యూనిట్లలో **800** మెగావాట్ల ఒక యూనిట్ మాత్రమే పూర్తయింది. దీంతో కొత్తగా కేవలం**1,880** మెగావాట్ల పవర్ అందుబాటులోకి వచ్చింది.ప్రస్తుతం జెన్‌కో సామర్థ్యం **7,285** మెగావాట్లు కాగా.. డిమాండ్ మాత్రం **15**వేల మెగావాట్లను దాటుతుండడంతో బయట కొనుగోలు చేయక తప్పడం లేదు. గత డిసెంబర్, జనవరి నెలల్లో ఒక్కో యూనిట్‌కు సరాసరి రూ.**2.69** నుంచి రూ.**2.89** మధ్య పవర్ ఎక్ఛ్సేంజీల నుంచి టీజీ ట్రాన్స్‌కో కరెంట్ కొనుగోలు చేసింది. ఇలా డిమాండ్ పెద్దగా లేనప్పుడు యూనిట్‌కు సగటున రూ.**2.50**కు దొరికే కరెంట్.. డిమాండ్ ఎక్కువగా ఉండే రాబోయే మూడు నెలల్లో యూనిట్ రేటు రూ.**10** నుంచి రూ.**20** దాకా చేరవచ్చని ట్రాన్స్‌కో అధికారులు అంటున్నారు. ప్రస్తుతం ఇండియన్ ఎనర్జీ ఎక్ఛ్సేంజ్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో అమ్ముతున్న కరెంట్‌లో **90** శాతానికి పైగా తెలంగాణే కొంటున్నది. ఎండాకాలం మొదలై మిగతా రాష్ట్రాలు కూడా పోటీ పడితే పవర్‌ఎక్ఛ్సేంజీలో ధరలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఆయా నెలల్లో విద్యుత్ కొనుగోళ్లపై ఏకంగా ప్రతినెలా రూ.వెయ్యి కోట్ల చొప్పున రూ.**3**వేల కోట్ల అదనపు భారం పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ క్రమంలో సౌర విదయుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తితో గ్రీన్ ఎనర్జీకి అవకాశాలు ఉన్నాయి. ఇటీవల ఎపి సిఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ ఎనర్జీపై ఫోకస్ పెట్టారు. దీనిని పెంచుకోగలిగితే విద్యుత్ రంగం స్వయం సమృద్ధి సాధించగలదు.

# పత్తి రైతులను నిండా ముంచిన అధికారులు

- **టిఆర్‌ఎస్ పత్రాలతో బురిడీ కొట్టించిన సెక్రటరీలు**
- **ఏడుగురి సస్పెన్షన్‌తో బయటపడ్డ వైనం**
- **వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు):**

పంట ఏదైనా రైతులు చిత్తవుతున్నారు. పంటలు దండిగి పండించినా గిట్టుబాటు ధరలు లేకపోవడం, మోసపోవడం ఏటా షరామామూలుగా మారింది. ప్రధానంగా మార్కెట్ కమిటీలు, ఉత్సవ విగ్రహాల్లా మారాయి. రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన మార్కెటింగ్ అధికారులు, దళారులతో కుమ్మక్కవుతున్నారు. లేని రైతుల పేరుతో టెంపరరీ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అధికారులనే బురిడీ కొట్టిస్తున్నారు. రైతుల వద్ద తక్కువ ధరకు పత్తిని కొని ఎక్కువ రేటుకు అమ్ముకొని కోట్లు వెనకేసుకున్నారు. ఈ క్రమంలో మార్కెట్ కమిటీ సెక్రటరీలకు భారీ మొత్తంలో ముట్టజెప్పారు. కొందరు సీసీఐ అధికారులు, రైతుసంఘాల నుంచి ఫిర్యాదులు రావడంతో ఉన్నతాధికారులు ఎంక్వైరీ చేయగా, అక్రమాలు బయటపడ్డాయి. దీంతో ఏడుగురు మార్కెట్ సెక్రటరీలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ కావడం రెండు శాఖల్లో సంచలనం సృష్టించింది.టీఆర్ పత్రాలు చేతిలో ఉండడంతో మార్కెట్ కార్యదర్శులు, దళారులతో కలిసి అక్రమాలకు తెరలేపారు. పత్తి రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొన్న దళారులు పత్తి క్వాలిటీ లేదని, గింజ పొడవు లేదని, మాయిశ్చర్ రావడం లేదని రకరకాల సాకులు చెప్పి క్వింటాల్ రూ.5 వేలు, ఆలోపే కొని సీసీఐకి రూ.7,121 చొప్పున అమ్ముకున్నారు. ఈక్రమంలో ఒక్కో క్వింటాల్‌కు రూ.2 వేల చొప్పున కోట్లు వెనకేసుకొని.. మార్కెట్ కార్యదర్శులకు కమిషన్ కింద లక్షల్లో ముట్టజెప్పారు. టీఆర్ పత్రాలపై పదే పదే అవే పట్టాదారు పాస్‌బుక్ నంబర్లు వేస్తే దొరికి పోయే ప్రమాదం ఉండడంతో ఏజెన్సీలోని పోడు, పట్టాబుక్‌లు లేని ఇతర భూముల్లో పత్తి పండించినట్టు




చూపిస్తూ.. దందా కొనసాగించారు. ముఖ్యంగా ఏజెన్సీ భూములు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెట్ల పరిధిలో ఈ తరహా అక్రమాలు ఎక్కువగా జరిగినట్టు మార్కెటింగ్?శాఖ అధికారులు గుర్తించారు. రైతులు సీసీఐ ఏర్పాటుచేసిన కేంద్రాల్లో పత్తిని విక్రయించాలం టే ముందుగా ఆయా మండలాల్లోని వ్యవసాయ అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇందుకు పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లి.. తాను ఈ సీజన్‌లో ఎన్ని ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నది, ఎంత దిగుబడి వస్తున్నది వివరించాలి. దీనిని ధ్రువీకరించుకున్నాక సంబంధిత ఏఈవో రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. అనంతరం సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ముకునే ముందు సంబంధిత ఏఈవో దగ్గరికి వెళ్తే రిజిస్ట్రేషన్? పత్రాలను ఇస్తారు. వాటిని మార్కెట్‌కు తెస్తేనే సీసీఐ అధికారులు కొనుగోలు చేస్తారు. కానీ ఈ విషయం తెలియని రైతులు నేరుగా సీసీఐ కేంద్రాలకు పత్తిని తీసుకొస్తున్నారు. ఇలాంటి వారు వేల మంది ఉండడంతో వీరికి టెంపరరీ రిజిస్ట్రేషన్( పత్రాలు జారీ చేసే అధికారాన్ని మార్కెట్ సెక్రటరీలకు మార్కెటింగ్‌శాఖ అప్పగించింది. ఇది దళారులకు వరంగా మారింది. టీఆర్ అక్రమాలపై సీసీఐ అధికారులతోపాటు కొందరు రైతు సంఘాల నేతలు ఫిర్యాదు చేయడంతో మార్కెటింగ్‌శాఖ ఉన్నతాధికారులు ఇటీవల ఆదిలాబాద్, చెన్నూర్, పెద్దపల్లి, వరంగల్, జనగామ, భద్రాచలం, సిద్దిపేట జిల్లాల్లో విచారణ చేశారు. ఆయా చోట్ల సీసీఐ కొనుగోళ్ల కోసం జారీ చేసిన టెంపరరీ రిజిస్ట్రేషన్‌లో తేడాలను గుర్తించి నివేదిక పంపించారు. దీంతో ఆయా జిల్లాల్లో సెక్రటీరీలపై వేటు పడింది. ఆఫీసర్ల పాత్రపైనా ఆ శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాసినట్టు తెలిసింది. మార్కెటింగ్‌శాఖ అధికారులు ఇచ్చిన ఆధారాలతో ఆయా చోట్ల పలువురు ఏఈవోలపైనా వేటు పడవచ్చనే చర్చ జరుగుతున్నది.

# వందశాతం పంచాయితీ పన్నుల వసూలు లక్ష్యం

- **స్పెషల్ టీమ్స్‌తో ఇంటి పన్నులకు యత్నం**

**కామారెడ్డి,ఫిబ్రవరి20( వెలుతురు ):**

కామారెడ్డి జిల్లాలో 100 శాతం ఇంటి పన్నుల వసూళ్లపై యంత్రాంగం దృష్టి సారించింది. నిధులు లేక పంచాయితీలు నీరసించడంతో పాటు, అభివృద్ధి ఆగిపోయింది. జిల్లాలో కచ్చితంగా వందశాతం ఇంటి పన్నులు , ఇతర పన్నులను వసూళ్లు చేస్తాం అని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. ఇప్పటికే 74 శాతం దాటింది. మిగతా 26 శాతాన్ని మార్చి చివరి వరకు పూర్తి చేస్తామన్నారు. మార్చి మొదటి వారం వరకు పన్నుల వసూళ్లపై సమీక్షించి ఎక్కువగా బకాయిలు ఉన్న పంచాయతీల్లో స్పెషల్ టీమ్స్‌ద్వారా పూర్తి స్థాయిలో కలెక్షన్ చేయిస్తామని అన్నారు. పన్నులు పూర్తి స్థాయిలో కలెక్షన్‌అయితే గ్రామాల్లో పనులు చేపట్టానికి వీలుంటుందని వివరించారు.ఇంటి పన్నులు డ్యూ ఉంటే వారి చేత కట్టిస్తున్నారు. ఈ ఏడాది మార్చి 31కి ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్న దృష్ట్యా అప్పటి లోగా100 శాతం ఇంటి పన్నులు వసూళ్లు చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎక్కువగా ఇంటి పన్నులు చెల్లించని గ్రామాలు, మండలాలను గుర్తించి అవసరమైతే స్పెషల్? టీమ్స్? ఏర్పాటు చేయనున్నారు. మార్చి 2వ వారం వరకు అధిక మొత్తంలో కలెక్షన్లు ఉన్న చోట మండల పరిధిలోని పంచాయతీ సెక్రెటరీలు, ఎంపీవోలు టీమ్‌గా వెళ్లి కలెక్షన్ చేస్తారు. పన్నులు చెల్లించటం ద్వారానే గ్రామాల్లో వీధి దీపాలు (స్ట్రీట్? లైట్లు) శానిటేషన్‌ను సక్రమంగా చేపట్టడానికి వీలుంటుందని ప్రజలకు తెలియజేస్తూ పూర్తిస్థాయిలో పన్నులు చేయటానికి కార్యాచరణ రెడీ చేస్తున్నారు. జిల్లాలో 535 గ్రామ పంచాయతీల్లో 2024-25 ఆర్థిక ఏడాదిలో ఇంటి పన్నులు చెల్లించాల్సింది రూ. 7.97 కోట్లు కాగా.. ఇప్పటి వరకు రూ. 6. 17 లక్షలు మాత్రమే వసూల్ అయ్యాయి. నాన్ ట్యాక్స్‌ల కింద రూ. 2.71 కోట్లకు రూ. 2 కోట్లు వచ్చాయి. ఇంటి పన్నులు, ఇతర ట్యాక్స్‌లు కలిపి ఇప్పటి వరకు మొత్తం రూ. 8 .19 కోట్లు కలెక్ట్ అయ్యాయి. ఆర్థిక ఏడాది మరో 45 రోజులే మిగిలి ఉండటంతో మిగతా ట్యాక్స్ వసూలుకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే స్పెషల్‌టీమ్స్‌ఏర్పాటు చేసి 100 శాతం పన్నులు వసూళ్లు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ, శానిటేషన్ కార్మికుల జీతాలు, ఇతర స్టాఫ్? జీతాలు, బ్లీచింగ్, ఆఫీసు నిర్వహణ, బోర్ మోటార్ల నిర్వహణ ఇంటి పన్నులపై ఆధారపడి ఉంటాయి. ఇంటి పన్నులు, నీటి కుళాయి బిల్లులు, నాన్ ట్యాక్స్‌ల లాంటి పన్నుల ద్వారానే పంచాయతీకి ఆదాయం వస్తుంటుంది. ఈ పన్నులు పూర్తి స్థాయిలో కలెక్షన్ అయితేనే స్థానికంగా ఇబ్బందులు లేకుండా పాలన అందించటానికి వీలుంటుంది. పంచాయతీల్లో వసూళు అయ్యే వివిధ రకాల పన్నులపై ఎప్పటికప్పుడు సంబంధిత బ్యాంక్ అకౌంట్లలో జమ చేసి ట్రెజరీ ద్వారా ఖర్చు చేస్తున్నారు. గతంలో ఏండ్ల తరబడి ఇంటి పన్నులు బకాయిలు ఉండేవి. కానీ పంచాయతీలకు సెక్రటరీల నియామకం తర్వాత అన్ని పంచాయతీల్లో 100 శాతం పన్నులు వసూళ్లు చేయాలని జిల్లా అధికారులు లక్ష్యంగా పెట్టారు. ప్రతినెలా మండలాల వారీగా పన్నుల వసూళ్లపై రివ్యూ చేస్తున్నారు. వివిధ ధ్రువీకరణ పత్రాలు పంచాయతీ నుంచి జారీ చేసేటప్పుడు సంబంధిత ఇంటి యజమాని పన్నులు పెండింగ్ లో లేకుండా చూస్తున్నారు.

# ద్వారంపూడిలో అతిపెద్ద ఆదియోగి విగ్రహం

- **కోయంబత్తూరు నమూనాలో ఏర్పాటు**
- **శివరాత్రి రోజు ఆవిష్కరణ**

**రాజమండ్రి,ఫిబ్రవరి20( వెలుతురు ):**

తెలుగు రాష్టాల్లోనే అతిపెద్ద ఆదియోగి విగ్రహం ఏర్పాటయ్యింది. 60 అడుగుల ఎత్తు, 100 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధిగాంచిన ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నిర్మించారు. మహాశివరాత్రి పర్వదినం రోజున ఈ విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు ఈసా యోగా కేంద్రంలో ఉన్న ఆదియోగి విగ్రహ నమూనా ఆధారంగా అచ్చం అలాంటి విగ్రహాన్నే ద్వారపూడిలో ఏర్పాటు చేశారు. కోయంబత్తూరులో ఉన్న విగ్రహం 112 అడుగుల ఎత్తు, 82 అడుగుల వెడల్పులో ఉంటుంది. అదే నమూనాను బిక్కవోలు మండలం కొమరిపాలెం కు చెందిన శిల్పి పెద్ద రాఘవ బృందం పదినెలలు పాటు శ్రమించి ఈ విగ్రహాన్ని రూపొందించారు. సుమారు రూ.20 లక్షల వ్యయంతో పూర్తిగా సిమెంట్ తో ఈ విగ్రహాన్ని నిర్మించినట్లు ఆలయ గురుస్వామి ఎస్ఎల్ కనకరాజు తెలిపారు. ఇప్పటికే ద్వారపూడి అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో అరుదైన శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలతో పాటు పదుల సంఖ్యలో ఆలయాలు రూపుదిద్దుకున్నాయి. ఇప్పుడు ఈ ఆదియోగి విగ్రహం ద్వారా ఈ ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మండపేట మండలానికి చెందిన ఈ ద్వారపూడి.. రాజమహేంద్రవరం నుంచి 20 కిలోమీటర్లు, అనపర్తికి నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో సామర్లకోట కెనాల్ రోడ్ ను ఆనుకుని ఈ ఆలయం ఉంటుంది.



# లోక్పాల్ ఉత్తర్వులపై సుప్రీం స్టే

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20( వెలుతురు ):**

హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఇచ్చిన ఉత్తర్వులపై గురువారం సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ ఉత్తర్వులు న్యాయవ్యవస్థను భంగపరిచేవిధంగా ఉన్నాయని పేర్కొంది. కేంద్రానికి, లోక్‌పాల్ కార్యాలయానికి, ఫిర్యాదుదారునికి నోటీసులిచ్చింది.÷ూష్ట్రంలోని అదనపు జిల్లా జడ్జిని, అదే హైకోర్టు జడ్జిని ఒక ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుపై దాఖలైన ఫిర్యాదును ఆ కంపెనీకి అనుకూలంగా మార్చేలా ప్రభావితం చేశారని హైకోర్టు సిట్టింగ్ అదనపు జడ్జిపై రెండు ఫిర్యాదులు దాఖలయ్యాయి. ఈ ఫిర్యాదులపై హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో పేరున్న హైకోర్టు జడ్జి బార్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో ప్రైవేట్ కంపెనీ ఫిర్యాదుదారుగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ రెండు ఫిర్యాదులలో రిజిస్ట్రీలో నమోదైన వివరాలు, సంబంధిత మెటీరియల్‌ను పరిశీలన కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి పంపాలని లోక్‌పాల్ ఉత్తర్వులు జారీ చేసింది.

# శివుడికి పంచామృత అభిషేకం శ్రేష్టం

**శ్రీశైలం,ఫిబ్రవరి20( వెలుతురు ):**

పరమశివునికి అత్యంత పవిత్రమైన పండుగలలో శివరాత్రి ప్రధానమైనది. ఈ పండుగ భక్తులకు ఎంతో విశిష్టమైనది. ఈ పర్వదినాన శివుని ఆరాధించడం, శివలింగానికి పూజలు చేయడం ఎంతో పుణ్యప్రదమని నమ్ముతారు. ఈ సమయంలో శివలింగానికి అనేక పదార్థాలు సమర్పిస్తారు. వాటిలో పాలు ముఖ్యమైనవి. కొన్ని ప్రాంతాలలో పంచామృతంతో అభిషేకం చేస్తారు. పంచామృతం అంటే పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర కలిపిన మిశ్రమం. మహాశివరాత్రి పూజలో భక్తి, శ్రద్ధ ముఖ్యమైనవి. శివునికి ప్రీతికరమైన పదార్థాలను సమర్పించి ఆయనను ప్రార్థించడం వల్ల మనోభీష్టాలు నెరవేరుతాయి. రాగి చెంబులో పాలు పోయకూడదనే నియమం గురించి తెలుసుకొని దానికి అనుగుణంగా పూజ చేయడం మంచిది. భక్తితో శివుని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం. ఏదైనా సందేహం ఉంటే పూజారులు లేదా పెద్దల సలహా తీసుకోవడం మంచిది. అయితే రాగి చెంబులో పాలు



పోసి శివలింగానికి సమర్పించకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి.పాలు వస్తువులలోని నెగటివ్ ఎనర్జీని తొలగిస్తాయని నమ్మకం. అలాగే పాలు దాదాపు ప్రతి పూజలోనూ ఉపయోగిస్తారు. పాలు స్వచ్ఛతకు, పవిత్రతకు చిహ్నంగా భావిస్తారు. రాగి ఆరోగ్యానికి కూడా మంచిది. కానీ రాగికి కొన్ని పరిమితులు ఉన్నాయి. కొన్ని పదార్థాలతో రాగి చర్య జరుపుతుంది. పాలు ఏ వస్తువు నుండైనా నెగటివ్ ఎనర్జీని గ్రహిస్తాయి. రాగి చెంబు చుట్టూ ఏదైనా అశుద్ధం ఉంటే రాగి చెంబులో పాలు పోసినప్పుడు ఆ అశుద్ధం పాలతో కలిసిపోతుంది. దీనివల్ల పాలు అపవిత్రమవుతాయి. అలాంటి పాలను శివలింగానికి సమర్పించడం మంచిది కాదు. శివునికి సమర్పించే పాలు స్వచ్ఛంగా, పవిత్రంగా ఉండాలి. అందుకే రాగి చెంబులో పాలు పోసి శివలింగానికి సమర్పించకూడదు. హాశివరాత్రి రోజున శివుడిని భక్తితో పూజించడం వల్ల ఆయన అనుగ్రహం పొందవచ్చు. శివలింగానికి స్వచ్ఛమైన పాలతో అభిషేకం చేయడం ఎంతో పుణ్యప్రదమని భక్తులు విశ్వసిస్తారు. అయితే రాగి చెంబులో పాలు పోసి అభిషేకం చేయకూడదు. వేరే లోహపు పాత్రలో అంటే వెండి లేదా మట్టి పాత్రలో పాలు పోసి శివలింగానికి సమర్పించవచ్చు.

## నూతన జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి ని కలిసిన బీసీ ఉద్యమ నేత లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 20:** నూతన జేఎన్టీయూ వీసీ కిషన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా బీసీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కలిసి శాలువా కప్పి,పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందించేవిధంగా కృషి చేయాలని కోరారు. అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రక్రియలో ఏలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని కోరారు.

## కులగణన వివరాలను బీసీలు నమోదు చేసుకోవాలి

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 20:** కులగణన వివరాల నమోదుకు ప్రభుత్వం మరోసారి అవకాశం ఇచ్చినందున కుల గణన సర్వేలో పాల్గొనని బీసీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈనెల 28వ తారీకు వరకు సర్వేలో పాల్గొనగలరని తద్వారా బీసీల అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు.ఒకవేళ అందుబాటులో లేని ఎడల 040 21111111 ఫోన్ చేసి మీ వివరాలు తెలియజేయండి.లేదా మండల కార్యాలయానికి వెళ్లి వివరాలు తెలియజేయగలరు. తద్వారా బీసీల శాతం ఎంతో అంత వాటా సాధించుకోగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం ఓయు ఇంచార్జీ గోదా రవీందర్ పాల్గొన్నారు.

## నూతన జేఎన్టీయూ వీసీ కిషన్ రెడ్డి ని కలిసిన విద్యార్థి సంక్షేమ సంఘం నేతలు



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 20:** నూతన జేఎన్టీయూ వీసీ కిషన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా విద్యార్థి సంక్షేమ సంఘం నేతలతో కలిసి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఇంజనీరింగ్ కాలేజీల్లో నాణ్యమైన విద్యను అందించేవిధంగా కృషి చేయాలని కోరారు. అడ్మిషన్ల నోటిఫికేషన్ ప్రక్రియలో ఏలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని కోరారు.వీసీ ని కలిసిన వారిలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ నిరుద్యోగ జేఏసీ నాయకులు బండి నరేష్ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు రవికిరణ్ బీసీ విద్యార్థి సంఘం ఓయు ఇంచార్జీ గోదా రవీందర్ మాల మహానాడు అధ్యక్షులు చంద్రమోహన్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పద్మారావు ఆరోగ్యంపై ఆరా తీసిన బీఆర్ఎస్ నేతలు

- పద్మారావు గౌడ్ ను కలిసిన జగదీశ్వర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్ లు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, సికింద్రాబాద్ ఎమ్మెల్యే , మాజీ మంత్రి తీగుళ్ళ పద్మారావు గౌడ్ గత కొన్ని రోజుల క్రితం ఉత్తరాఖండ్ పర్యటనకు వెళ్లి అస్వస్థతకు గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయన ను గురువారం నాడు వారి నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి, సూర్య పేట్,ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి , తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ లు పరామర్శించారు, అలాగే ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు, అలాగే తన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే లకు ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు,

## హిమాయత్ నగర్ డివిజన్ లో తాగునీటి, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలి

- జలమండలి ఎండి అశోక్ రెడ్డి వినతిపత్రం ఇచ్చిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 20:** గురువారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జలమండలి ఎండి అశోక్ రెడ్డి గారిని వారి కార్యాలయంలో కలిసి హిమాయత్ నగర్ డివిజన్ లో మేల్కొన్న తాగునీటి , డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్, శేఖర్, సందీప్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు

## కె.విశ్వనాథ్ సినీ ప్రపంచంలో ఒకదిగ్గజం

- ఆర్.కె.కళా సాంస్కృతిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్య క్షుడు డాక్టర్ రంజిత్ కుమార్



**వెలుతురు, సిటీ కల్చరల్ 20 ఫిబ్రవరి:** కళాతపస్వి కె.విశ్వనాథ్ సినీ ప్రపం చంలో ఒక దిగ్గజం అని ఆర్.కె కళా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ డా. రంజిత్ కుమార్ అన్నా రు. విశ్వఆర్ట్స్ ఆధ్వర్యంలో పద్మశ్రీ, దాదాసాహెబ్ ఫాల్కే పురస్కార గ్రహీత, దర్శకులు నటుడు, రచయి త కళాతపస్వి డాక్టర్ కె విశ్వనాథ్ 96వ జయంతి వేడుకలు తెలంగా ణ సారస్వత పరిషత్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వి శ్వ వరల్డ్ రికార్డ్ లో నమోదుకై సంగీ త నాట్య కళా సమ్మేళనం పేరిట సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకు న్నాయి. ఈ వివిధ రంగాలలో విశేష సేవలు అందిస్తున్న పలువురిని సత్కరించి, అభినందనలు తెలిపా రు. అనంతరం ఆయన మాట్లాడు తూ... విశ్వనాథ్ సృజనాత్మక దర్శ కుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా సినీ లోకలంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నా రని కొనియాడారు. కె.విశ్వనాథ్ జయంతిని పురస్కరించుకొని సాం స్కృతిక కార్యక్రమాలు, వివిధ రం గాలలో రాణిస్తున్న పలువురు ప్ర ముఖులకు పురస్కారాలు ప్రదానం చేయడం అభినందనీయం అన్నా రు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, లయన్ డాక్టర్ రంజిత్, లయ న్ సామ్రాట్ నేత, బిక్కునాథ్ నాయక్, మూస అలీఖాన్, మాదాల నాగూర్, డా.నాని,డాక్టర్ విరభోగవసంత రాయలు,చందు ఆంజనేయులు,దైదా పద్మారెడ్డి, దాసరిప్రవీణ్,రాఘవ, గురువులు శ్రీవల్లి శర్మ,వాణి కులకర్ని,కల్పన, పట్టపు గోపికృష్ణ నాయుడు, వినోద్ కుమార్ ఆకుల, రవికుమార్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర డ్రగ్ పెడ్లర్ అరెస్ట్

- 3 వందల కిలోల గంజాయి పట్టివేత

**వెలుతురు, ఎల్ బి నగర్, ఫిబ్రవరి 20:** అంతరాష్ట్ర డ్రగ్ పెడ్లర్ ను హైదరాబాద్ నగరం లోని ఎల్ బి నగర్ ఎస్ వో టీ పోలీసులు అరెస్ట్ చేసినట్లుగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు,అరకు నుంచి గంజాయి ని అక్రమంగా మహారాష్ట్ర కు తరలిస్తున్నట్లుగా పోలీసులకు సమాచారం అందిందని అప్రమత్తమైన ఎస్ ఓ టీ ఎల్ బి నగర్ పోలీసులు పక్కాగా వల వేసి పట్టుకున్నారని సీపీ వెల్లడించారు, ఈ మేరకు ఈ రైడు లో 3 వందల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లుగా సీపీ సుధీర్ బాబు తెలిపారు, ఈ గంజాయి అక్రమ రవాణా ను వెస్ట్ పదార్థాల మధ్య లో గంజాయి ని పెట్టి



అక్రమంగా రవాణా చేస్తున్న వారిని అరెస్టు చేయడం జరిగిందని సీపీ తెలిపారు,

## ఆదెమ్మ నువ్వు గ్రేటమ్మా..

- పెద్దగట్టు జాతరకు 101 ఏళ్ళ బామ్మ
- అవ్వకు ఆరాధ్యదైవం లింగమంతుల స్వామినే..
- ఇంత వయసులో కంటి చూపు తగ్గలేదు
- చురుకుదనం తగ్గలేదు
- అనాధలను చేర తీసే గొప్ప సహృదయురాలు
- చివరి రోజు లింగమంతుల స్వామిని దర్శనం చేసుకున్న అవ్వ...






**సూర్యాపేట, వెలుతురు:-** ఆమె వయసు 101. అయినా కంటి చూపు తగ్గలే, పంటిబలం తరగలే, కాళ్ళలో చురుకుదనం చేదరలే, వడివడిగా నడుస్తూ, తడబడకుండా మాట్లాడుతూ, ఉత్సాహంతో అడుగులేస్తూ ఓ లింగా నామాన్ని జపిస్తూ, తన ఇంటి ఇలవేల్పు అయిన లింగమంతుల స్వామిని దర్శించుకునెందుకు పెద్దగట్టు గుట్టకు చేరింది సూర్యాపేట జిల్లా కేసారం గ్రామానికి చెందిన శేషగాని ఆదెమ్మ.. ముప్పై సంవత్సరాలకే ముసలి తనం మీద పడి మోకాళ్ల నొప్పులతో మూలిగే ఈ రోజుల్లో కూడా నూట ఒక్క ఏడు వయసున్న ఈ అవ్వ గుట్ట మీదికి చేరుతుంటె చూసిన భక్తులు సైతం విస్మయంచేంది తమ మొబైల్ ఫోన్ లతో సెల్ఫీలు దిగారు. అవ్వ ఆరాధ్య దైవంగా కొలుచుకునేటి లింగమంతుల స్వామిని దర్శించుకునేందుకు సూర్యోదయానికి ముందే తన మనుమడు, ప్రముఖ కవి గాయకుడు, విద్యావేత్త కొ0పెల్లి దశరథను తోడురాగ, గుట్ట మెట్లు ఎక్కుతూ అనేక భక్తులను ఆచర్యపరచింది.. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ తాను పుట్టి నప్పటి నుండి క్రమం తప్పకుండా జాతరకు వస్తానని తెలిపింది.. తమ సొంత గ్రామం కేసారం గ్రామానికి చెందిన దేవుడు కావడం మా అదృష్టమని, ఈ వయసులో ఇంత ఆరోగ్యంగా ఉండడానికి ఈ దేవుని ఆశిస్సులే అని తన విశ్వాసాన్ని ప్రకటించారు ఆదెమ్మ. ఈ సందర్భంగా ప్రముఖ కవి గాయకుడు కొంపెల్లి దశరథ మాట్లాడుతూ.. తన అమ్మమ్మ ఆరోగ్యానికి కారణం క్రమశిక్షణతో కూడిన జీవన విధానం, ఎల్లవేళలా ఇతరులకు సహాయం చెయ్యాలన్న సహృదయత తనది అని తెలిపారు.. తనకు ముగ్గురు ఆడ పిల్లలు ఒక కుమారుడున్నప్పటికీ ఒక అనాధను చేరదీసి వివాహం చేసిన సహృదయురాలని అని కొనియాడారు ఆయన.. సంఘ సేవలో తనకు ఆమెనే స్ఫూర్తి అని అన్నారు.. తనను కూడా ఆమే పెంచి పెద్ద చేసింది అని తెలిపారు.. ఇదిలా ఉంటే గుట్ట మీదికి వెళ్లిన ఆదెమ్మ లింగమంతుల స్వామి వారి పూజలు చేస్తున్న యాదవన్నను గుర్తు పట్టి మందలించిడం గమనార్హం.. వంద సంవత్సరాలు పై బడినప్పటికీ తనకు కంటి చూపు తగ్గక పోవడం, జ్ఞాపకశక్తి తగ్గక పోవడం దేవుడు ప్రసాధించిన గొప్ప వరమే అనుకుంటున్నారు అవ్వను చూసిన పలువురు..

## సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

- ఆకట్టుకున్న కల్చరల్ వాక్ షో..





**వెలుతురు సిటీ కల్చరల్ 20, ఫిబ్రవరి :** సంస్కృతి సంప్రదా యాలను కాపాడుకోవాలని మిస్ గ్లోబ్ ఇండియా డాక్టర్ పి.ఐశ్వర్య అన్నారు. ప్రలాష్ వీల్ ఫౌండేషన్, అపర్ణ ఫైన్ ఆర్ట్స్ ఫౌండేషన్, శ్రీమా నస ఆర్ట్స్ థియేటర్స్ సంయుక్తా ధ్వర్యంలో ట్రెడిషనల్ కల్చరల్ వాక్ షో నిర్వహిం చారు. నగరంలోని ప లువురు ఔ త్సాహిక మోడల్స్ సం ప్రదాయ పద్ధతిలో వాక్ నిర్వహిం చారు. చక్కటి ఆహార్యంతో ఆకట్టు కున్నారు. ఈ కార్యక్రమానికి డా.పి. ఐశ్వర్య ముఖ్యఅతిథిగా పాల్గొని మోడల్స్ ను సత్కరించి అభినం దించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదా యాలను కాపా డుకోవాల్సిన అవ సర ముందని అన్నారు. సంప్రదా య పద్ధతిలో వాక్ షో నిర్వహించ డం అభినందనీయమన్నారు. వెస్ట్ర న్ కల్చరల్ లో సాగుతున్న నేటి స మాజానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ శాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ ఆమని, ఎం.ఉ మ, వీవీ లక్ష్మీదుర్గ, ప్రవళిక హాజ రవగా మానస ఆర్ట్ థియేటర్స్ రా ఘుశ్రీ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

## శంషాబాద్ సాయిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ర్యాలీ





**మేడిపల్లి, వెలుతురు:-** శంషాబాద్ సాయిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ర్యాలీ నిర్వహించారు. బుద్దానగర్ కాలనీలో దాదాపు 300 వందల మందితో ఘనంగా ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి విచ్చేసి ర్యాలీలో పాల్గొన్నారు.. ర్యాలీలో జై శివాజీ వీర భవాని అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఅర్ఎస్ యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాజ, రంజిత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు..

## నోముల స్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన నీర్నెంల



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 20** నీర్నెంల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ గతవారం అకాల మరణం పొందింది నోముల స్వామి కుటుంబానికి 13,100 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలబడిన జాంబవ మహాసేన. ఈ సందర్భంగా జాంబవ మహాసేన నాయకులు మాట్లాడుతూ, జాంబవ మహాసేన ఎల్లవేళలా నిరు పేదలకు అండగా ఉండి నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలుస్తామని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూసూఫ్ గూడ ఆర్, సి, ఐ నోముల నర్సయ్య , నోముల యాదగిరి, నోముల సుదర్శన్, చిప్పలపల్లి రవీందర్, నోముల మల్లేష్, నోముల స్వామి, ముత్యాల శివ, నోముల శ్రీరాములు, నోముల పతాప, చిప్పలపల్లి లక్ష్మయ్య, చిప్పలపల్లి రామచంద్రం, నోముల నరసింహ, నోముల లింగయ్య, నోముల విష్ణు, నోముల పర్వతాలు, చిప్పలపల్లి నరసింహ, నోముల నరసింహ, నోముల లింగస్వామి, నోముల చిరంజీవి, చిప్పలపల్లి రాములు, నోముల మురళి, తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో మృతి చెందిన ప్రజాపక్షం రిపోర్టర్ యండీ గౌస్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం ఆఫీస్ నుండి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం**

రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 20 గుండె పోటుతో మృతిచెందిన ప్రజాపక్షం రిపోర్టర్ యండీ గౌస్ ఫ్యామిలీకి ఆసరగా ప్రజాపక్షం ఆఫీస్ నుండి 20000/- రూపాయల ను అందజేసిన మాజీ యంఎల్ఏ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి , ఉజ్జిని రత్నాకర్ రావు వారితో పాటు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్, శివరాత్రి సమ్మయ్య, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, కళ్ళెం యాదగిరి, చారి, పల్లె మల్లేష్,ఊట్కూరి కృష్ణ, కొండ వీరస్వామి తదితరులు ఉన్నారు.



# శివాజీ జయంతి సందర్భంగా భారీ బైక్ ర్యాలీ

- సంస్థాన్ నారాయణపురం శివాజీ అభిమానులు
- హిందూ సామ్రాజ్య స్థాపన కోసం చత్రపతి శివాజీ తల్లి ఒడిలో ఓనమాలు నేర్చారు.
- మతమార్పిడిలు జరుగుతున్న తరుణంలో హిందువులకు అండగా శివాజీ సైన్యం నిలిచిందన్న
- హిందు వాహిని ప్రచారక్ గీత ఆనంద్
- జమ్మూ కాశ్మీర్, పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ లలో హిందువుల పై జరుగుతున్న దాడులను చూసి హిందువులు జాగృతం కావాలని కోరిన
- రాష్ట్రీయ శివాజీ సేన అధ్యక్షుడు శ్రీనివాసచారి.





**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 20:**
సంస్థాన్ నారాయణపూర్ మండలంలో చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం మండల శివాజీ అభిమానులు భారీ బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఆలయం నుండి శేరిగూడెం గ్రామంలో గల శివాజీ విగ్రహం వరకు బైకులపై ర్యాలీగా వెళ్లి శివాజీకి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రీయ శివాజీ సేన అధ్యక్షుడు తాడోజు శ్రీనివాసచారి, హిందు వాహిని తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్ గీస ఆనంద్ పాల్గొని మాట్లాడారు. మొగల్ చక్రవర్తులను మట్టికరిపించి హిందూ సామ్రాజ్య స్థాపన కోసం పదహారేళ్ల వయస్సు నుండే పోరాడిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. తల్లి జిజియా భాయ్ శివాజీ చిన్నతనం నుండే హిందుత్వం, హిందూ ధర్మం కోసం పోరాడేందుకు ఓనమాలు నేర్పింది. మొగల్ సైన్యం హిందూ మహిళలను చిత్రహింసలకు గురిచేసి అత్యాచారాలు చేశారు. మత మార్పిడులకు పాల్పడ్డారు వాటిని ప్రతిఘటిస్తూ శివాజీ సైన్యం హిందువులకు అండగా నిలిచింది. గురువు సమర్థ రామదాసు శిశ్యరికంలో శివాజీ హనుమాన్ మందిరాలను, హనుమాన్ వ్యాయామశాలలను నిర్మించారు అని గుర్తు చేశారు. అలాగే హిందువులు ఐకమత్యంగా లేకపోవడం వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ గతంలో కాశ్మీర్ లో, ప్రస్తుతం బంగ్లాదేశ్ లో హిందువులపై జరిగిన దాడులను, ఊచకోతలను, ధన మాన ప్రాణాలకు నష్టం కలిగిస్తున్న చర్యలపై తీవ్రంగా ఖండిస్తూ అలాంటి పరిస్థితి మనకు రాకుండా ఉండాలంటే హిందువులందరూ జాగృతం కావాలని పిలుపునిచ్చార. బిజెపి మండల అధ్యక్షుడు సూర్య రాజు గౌడ్ మాట్లాడుతూ హిందుత్వం కోసం పోరాడిన మహాయోధుడు వీరుడు అని కొనియాడారు. మన ప్రాంతంలో హిందూ పండుగలను హేళన చేసే చర్యలు నేటికీ ఉర్సు ఉత్సవాల పేరుతో నిర్వహిస్తున్నారు. వాటిని హిందువులు బహిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా సంయోజక్ గరిశ శేఖర్, వీహెచ్పీ మండలాధ్యక్షుడు ఐత రాజు స్వామి, సంపతి సుధాకర్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, ఉప్మాగుల గిరిబాబు, రాసమల్ల ముత్యాలు, వెలిజాల శీను, నార్సింగ్ రమేష్, కోగురి శ్రవణ్, ఎదుటి తిరుమలేష్ సాగర్, ఏలే సుభాష్, వీరమల్ల అరుణ్, నవీన్, గణేష్, అనిల్,



ఏనాల తిరుమల రెడ్డి, గూడూరు మంజునాథరెడ్డి, సింగం నాగరాజు, కాసుల యాదయ్య, గొల్లూరి సాయి సాగర్, లింగారెడ్డి, కద్తాల స్వామి వర్ధం రాజు, బద్ధం సాయికిరణ్, నీళ్ల సురేష్, గంటికా మహేష్, రాపర్తి నవనీత్, మారసనీ సాయి, మద్ది అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ కు అండగా రాష్ట్ర ప్రభుత్వం : సీఎం రేవంత్ రెడ్డి

- కండరాల క్షీణత వ్యాధి తో రాకేష్
- వైద్యం కు డబ్బుల కొరత
- నన్ను కాపాడాలంటూ వినతి
- సమాచారం అందుకున్న సీఎం రేవంత్ ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ
- రాకేష్ వైద్య సేవల కోసం సీఎం ఓఎస్డీ శ్రీనివాసులు ఆరా, రంగంలోకి దిగిన వైద్య అధికారులు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20:**
కండరాల వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోలేకపోతున్న నిరుపేద యువకుడు గూళ్ల రాకేష్ ను గురించి తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చలించిపోయారు. తక్షణమే రాకేష్‌కు కావాల్సిన వైద్య సాయం అందించాలని వైద్య అధికారులను సీఎం ఆదేశించారు. రాకేష్ కు ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందించడంతో పాటు ఆయన కోసం ఛార్జింగ్ వాహనాన్ని కూడా అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు టీమ్ బాధితుడు రాకేష్ కుటుంబీకులతో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాకేష్ కు అన్ని రకాలుగా ఆదుకుంటామని సీఎం తరఫున సీఎం ఓఎస్డీ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. కాగా



వ్యాధి గ్రస్తుడు రాకేష్ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్య పల్లి గ్రామానికి చెందిన వాడు, అయితే గూళ్ల రాకేష్ చాలా కాలం సూడో మస్క్యులర్ డిస్ట్రోఫీ అనే కండరాలవ్యాధితోబాధపడుతున్నాడు.

ఇటీవల వ్యాధి తీవ్రత పెరగడంతో నడవలేని పరిస్థితికి వచ్చాడు. రాకేష్‌కు ఆరోగ్యం మెరుగు కావాలంటే ఖరీదైన ఇంజక్షన్లను క్రమం తప్పకుండా ఇవ్వాలని వైద్యులు సూచించారు. పేదరికంలో ఉన్న రాకేష్ కుటుంబం ఖరీదైన వైద్యం చేయించలేకపోతుందని, పలు పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చిన కథనంపై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు. తమ బిడ్డను ఆదుకోవడానికి స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాకేష్ తల్లిదండ్రులు గూళ్ల సమ్మయ్య, లక్ష్మి ధన్యవాదాలు తెలిపారు.

## బస్తీ ధవా ఖానాలు ఆకస్మిక తనిఖీ
## సిబ్బంది పనివేళలు పాటించి ఆరోగ్య సేవలు అందించాలి

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె వెంకట్.

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 20:**
జిల్లాలోని అన్ని బస్తీ దవా ఖానాలు నిర్ణీత పని వేళ లలో బయటి రోగులకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని, సిబ్బంది అందుబాటులో ఉండాలని, తగు వసతులు కల్పించాలని జిల్లా వైద్య మరియు








ఆరోగ్యశాఖ అధికారి సూచించారు. గురువారం UPHC ఆంధ్ర మహిళా సభ, పోచమ్మ సిహెచ్ బీడీకే బస్తీ దవఖానాలు శ్యామ్ లాల్ బిల్డింగ్ మరియు pouldas లను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, చికిత్సలు, వసతులు, మందులు నిల్వలు పరిశీలించినారు, మెడికల్ ఆఫీసర్, సిబ్బంది నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, అందించిన సేవలు ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలన్నారు. బస్తీ దౌఖానాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, పారి శుద్యము మెరుగు పరచాలన్నారు.

## భువనగిరి లో జరిగిన బీజేపీ ఎంఎల్ సి అభ్యర్థుల ప్రచారం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, ఫిబ్రవరి 20:**
గురువారం నాడు కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్, నల్లగొండ-వరంగల్-ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరి వివేరా హోటల్లో జరిగిన ఉపాధ్యాయులు స్నేహ సమ్మేళనంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు, మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి టీచర్లను ఓటు అడిగే ధైర్యం బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు లేదని విమర్శించారు, ఈ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తోంది. ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును దిశానిర్దేశం చేసేవి. లక్ష్మీ నరసింహా స్వామి పాదాల చెంత జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ భవిష్యత్తు కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఉపాధ్యాయులను, పట్టభద్రులను కోరారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బీజేపీ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు,




## దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి పరీక్షలు



**రంగారెడ్డి జిల్లా వెలుతురు ఫిబ్రవరి 20:**
ఆర్ బి ఎస్ కే (RBSK) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం. (17-2-2025) నుంచి కంటి పరీక్షలు చేయిస్తోంది. దృష్టి లోపం ఉన్నవారికి కంటి పరీక్షలు చేసి అద్దాలను అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. జిల్లా వ్యాప్తంగా దృష్టిలోపం ఉన్న వారిని ఫేజ్ 1, ఫేజ్ 2 లో గుర్తించిన 2, 250 విద్యార్థులకు మరల కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను రెండు (లేదా) మూడు వారాలలో ప్రభుత్వం అందించడానికి ప్రయత్నం చేస్తుంది. 10 రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమాన్ని అమలు పరుచడానికి రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అన్ని వైద్య శాఖలను సమన్వయం చేసుకొని దంగారెడ్డి జిల్లా పరిధిలో 3 ప్రధాన ఆసుప్రతి లో (ఏరియా హాస్పిటల్ - వనస్థలిపురం, DH - కొండాపూర్, CHC - షాద్ నగర్) రోజుకు 200 విద్యార్థులను కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్లు, జిల్లా వైద్యధికారి, జిల్లా ఇమ్మ్యునైజెషన్ వైద్యరాలు మరియు 14 RBSK.- వైద్య బృందాలు మురియు 102 వాహనాలు పాల్గుంటున్నాయి .





## పెళ్లిరోజు సందర్భంగా శివ స్వాములకు అన్నదానం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ జెడ్పిటిసి బొల్ల శివశంకర్



**చౌటుప్పల్ మండలం వెలుతురు ఫిబ్రవరి 20 :**
చౌటుప్పల్ మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సంస్థాన్ నారాయణపురం మండలం మాజీ జడ్పిటిసి బొల్ల శివశంకర్-కవితల పెళ్లిరోజు సందర్భంగా చౌటుప్పల్ మండలం వలిగొండ రోడ్డులో గల నూతన శివాలయంలో గల శివ స్వాములకు గురు స్వాములకు, దోర్నాల గజేందర్ పద్మశాలి గురు స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు అధిమూలం శంకర్, జులు శంకర్, బండి స్వామి, కుక్కల నర్సింహ్మ, భోగ నర్సింహ్మ, కోయడ కృష్ణ, వనం సత్యనారాయణ, ముప్పిడి కృష్ణ, పిట్టల సదానధం, తదితరులు, పాల్గొన్నారు.

## ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్త ప్రమాణ స్వీకారం నేపథ్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్య వైశ్య ప్రతినిధుల పూజలు...

- దేశ రాజధాని ఢిల్లీ కి రేఖా గుప్త ముఖ్యమంత్రి కావడం ఆర్యవైశ్యులకు గర్వకారణం...



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 20:**
భారతదేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్త ప్రమాణ స్వీకార నేపథ్యంలో కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య యువజన అధ్యక్షులు తణుకు సాయి ఆధ్వర్యంలో గురువారం రోజున కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీకి ఆర్యవైశ్యురాలు రేఖ గుప్తా ముఖ్యమంత్రి కావడం ఆర్యవైశ్య జాతికే గర్వకారణం అన్నారు. సాధారణ ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించిన రేఖ గుప్తా విద్యార్థి రాజకీయాల నుంచి ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం దాకా రాణించడం గొప్ప విషయమన్నారు. ఆర్యవైశ్యురాలు రేఖ గుప్త కు ఢిల్లీ ముఖ్యమంత్రి పదవి అవకాశం ఇచ్చిన బిజెపి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్, పట్టణ మహిళా సంఘం అధ్యక్షులు రావి కంటి భాగ్యలక్ష్మి, యువజన సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి కన్న సాయి, అయితసూరజ్, చిట్టి మల్ల రాహుల్, కన్న రాజేష్, సంతోష్ రాజ్, సుద్దాల వెంకటేష్, కొంజర్ల శ్రీకాంత్, పబ్బజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయిన షెడ్యూల్ కులాల మేనేజర్ ఆనంద్ కుమార్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 20:**
ఫిర్యాదుదారునికి సంబంధించి మంజూరైన రూ.33,32,350/- విలువైన బిల్లును ప్రాసెస్ చేసినందుకు గాను బహుమతిగా మరియు ముమ్ముందు రాబోయే బిల్లుల మంజూరీకి ఏలాంటి ఇబ్బంది లేకుండా చేయడం కోసం" అతని నుండి రూ.1,33,000 లంచం డిమాండ్ చేసి అందులో భాగంగా రూ.1,00,000/- లంచం తీసుకుంటూ తెలంగాణ అనిశా అధికారులకు చిక్కిన తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ జనరల్ మేనేజర్ (పూర్తి అదనపు బాధ్యతలు), ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ - బొప్పూరి ఆనంద్ కుమార్, ఏసీబీ అధికారులు ఆయన ను అరెస్టు చేశారు, అలాగే ఆయన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, అలాగే ఆయన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపి నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు తెలిపారు, అయితే ఏ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే 1064కు డయల్ చేయండి అంటూ ఏసీబీ అధికారులు తెలిపారు,

## షాట్ పుట్ లో సంపత్ కు పతకం



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 20**
ఈనెల 18 వ తేదీనుండి 19 వ తేదివరకు వరకు ఉస్మానియా యూనివర్సిటీ క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యూత్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం నాగంపేట గ్రామానికి చెందిన ఈర్ల సంపత్ రాష్ట్రస్థాయిలో సత్తా చాటి పురుషుల విభాగంలో పతకం సాధించాడని కోచ్ సల్పాల సంతోష్ యాదవ్ తెలిపారు. షాట్ పుట్ లో సంపత్ కంచు పతకం సాధించాడని అయన తెలిపారు. మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి ఈ. మారయ్య మాట్లాడుతూ యువతకు క్రీడలు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తూ రానున్న కాలం లో క్రీడల పట్ల మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. కోచ్ సంతోష్ యాదవ్ ను, అథ్లెట్ సంపత్ ను అభినందించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మంది కి రెండు రోజుల సామాజిక సేవ శిక్ష విధించిన మెజిస్ట్రేట్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 20**
మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి గౌరవ ఫస్ట్ అడిషనల్ జే ఎఫ్ సి ఎం న్యాయస్థానం రెండు రోజులపాటు మంచిర్యాలలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుభ్రం చేయాల్సిందిగా సామాజిక సేవ శిక్ష విధించారు. ఈ మధ్యకాలంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న మందమర్రి పోలీసులకు మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 13 మంది పట్టుబడ్డారు.వీరిని కోర్టులో హాజరుపరుచగా , విచారించిన కోర్టు 13 మందికి రెండు రోజులపాటు పాఠశాలను శుభ్రం చేయాల్సిందిగా సామాజిక సేవ శిక్ష విధించారని మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఇల్లు కాలిన బాధితులకు చేయూతనిస్తున్న గ్రామ పెద్దలు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 20**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని బట్వాన్ పల్లి గ్రామానికి చెందిన ఇ దుగురాళ్ల భీమయ్య చెందిన ఇల్లు షార్ట్ సర్కిట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఉండడానికి గూడు లేక తినడానికి తిండి లేక అయోమయ స్థితిలో ఉన్న భీమయ్యకు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్, మాజీ ఎంపీపీ తొంగల మల్లేష్ వారి కుటుంబానికి 12,000 రూపాయలతో పాటు నిత్యవసర సరుకులు, దుస్తులు, వంట సామాగ్రి సమకూర్చారు. అలాగే మాజీ పిఎసిఎస్ చైర్మన్ సింగర్ పెద్దన్న భీమయ్య కుటుంబానికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సింగతి సత్యనారాయణ, సంగతి కిరణ్ కుమార్, దుర్గం శ్రావణ్, సింగతి సురేందర్, ఇడిగిరల వినోద్ తదితర దాతలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్, మార్కెట్ ఫీ చెల్లింపు

● జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 20**
2023-24 సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్, 1 శాతం మార్కెట్ ఫీ చెల్లించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళలతో కలిసి ధాన్యం కొనుగోలు ఏజెన్సీలకు సొసైటీ కమీషన్ అందించడం జరిగినది. డి.ఆర్.డి.ఎ.కు 1 కోటి 98 లక్షల 1 వేయి రూపాయలు, డి.సి.ఓ.కు 78 లక్షల 45 వేల రూపాయలు, డి.సి.ఎం.ఎస్.కు 2 కోట్ల 4 లక్షల 8 వేల రూపాయలు, మెప్మాకు 9 లక్షల 61 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మార్కెటింగ్ శాఖ వారికి 1 శాతం మార్కెట్ ఫీ 4 కోట్ల 74 లక్షల 29 వేల 282 రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. 2023-24 సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనలకు లోబడి రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు.

## రాజలింగమూర్తి హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు : డీఎస్పీ

**భూపాలపల్లి,ఫిబ్రవరి20( వెలుతురు ):**
రాజలింగమూర్తి హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. ఈ హత్య కేసులో ఇంకా ఎవరిని కస్టడీలోకి తీసుకోలేదని చెప్పారు. 'హత్య వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టం. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేశాం. రాజలింగమూర్తితో హంతకులకు భూతగాదాలు ఉన్నాయి. హత్యకు ఇతర కారణాల కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విచారణ జరుపుతున్నాం'అని డీఎస్పీ వెల్లడించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి భారాస ప్రభుత్వమే కారణమంటూ కేసు వేసిన రాజలింగమూర్తి (47) హత్యకు గురయ్యారు. ఈ హత్యపై తెలంగాణ సీఎం కార్యాలయం (సీఎంవో) ఆరా తీసిన విషయం తెలిసిందే.

# ప్రజా గొంతుక వినిపించాలంటే... బిజెపి ఎమ్మెల్సీలను గెలిపించండి

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 20**



శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య ను శాసన మండలికి పంపాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి కొయ్యల ఏమాజి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బెజ్జూర్, దహేగాం, పెంచికల పేట్ , సిర్పూర్ మండలాల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాల్క కొమరయ్య బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని అన్నారు. శాసన మండలి లో ప్రజల గొంతుక వినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. డిగ్రీలు పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న గ్రాడ్యుయేట్ ల సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపి ఎంఎల్ సి అభ్యర్థి అంజిరెడ్డి నీ గెలిపించలని కోరారు. ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా సమస్యల్లో ఉన్నారని బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య ను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చడానికి బిజెపిని గెలిపించాలని అన్నారు.

సమావేశానికి మండల అధ్యక్షులు లావణ్య, ధనుంజయ్, జాడి తిరుపతి, రాజేష్ ఆధ్యక్షత వహించగా, జిల్లా కార్యదర్శి వీరభద్ర చారి, అశోక్ ఆర్యా, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, వివిధ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 20**
జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని చున్నంబట్టివాడలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, ఐ.బి. చౌరస్తాలో కొనసాగుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్య మెరుగుపరిచే ఆలోచనతో ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలతో పాటు అన్ని రకాల మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వ



సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కొరకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, 225 పడకలతో మాత శిశు, 425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించడం జరుగుతుందని తెలిపారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజాపాలన సేవా కేంద్రాలు, కార్యాలయ రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్. ఆర్. ఎస్. దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 20**
లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్.-2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో పట్టణ ప్రణాళిక అధికారులు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 28వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని 7 మున్సిపాలిటీలలో 39 వేల 512 దరఖాస్తులు రాగా 9 వేల 500 నిషేధిత భూములుగా గుర్తించడం జరిగిందని, ప్రాథమిక స్థాయిలో రెవెన్యూ,



నీటిపారుదల శాఖ పరిధిలో 7 వేల 444 దరఖాస్తులు ఉన్నాయని, 2వ స్థాయిలో పట్టణ ప్రణాళిక విభాగం పరిధిలో 3 వేల 790 దరఖాస్తులు ఉన్నాయని తెలిపారు. 3 వేల 745 ఆమోదించబడగా 130 మంది లబ్దిదారులు రుసుము చెల్లించడం జరిగిందని, 3 వేల 615 మంది చెల్లించవలసి ఉందని తెలిపారు. మాసాంతంలోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా మనోహరాబాద్, తూప్రాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్ కు రానున్న కేంద్ర మంత్రి వర్యులు



**తూప్రాన్ వెలుతురు ఫిబ్రవరి 20:**
భారతీయ జనతా పార్టీ కేంద్ర మంత్రివర్యులు,రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు "G. కిషన్ రెడ్డి గారు, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేపు 3 గంటలకు తూప్రాన్ లోని దేవి గార్డెన్స్ కి రానున్నారు కావున విజ్ఞులు, మేధావులు మరియు పట్టభద్రులు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, రాష్ట్ర సర్పంచుల పోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, సీనియర్ నాయకులు సంద ఐలయ్య యాదవ్, పురం మహేష్, కొత్తూరు నరేష్ గౌడ్,ముదిరాజ్, ప్రభాకర్ గౌడ్, హరిబాబు గౌడ్, కొత్తూరి మల్లేష్ గౌడ్, ఎర్ర కృష్ణ, మంచి గిరీష్ తదితరులు పాల్గొన్నారు.


## నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించాలి : మంత్రి సీతక్క



**వెలుతురు, ఆదిలాబాద్ జిల్లా, ఫిబ్రవరి 20:**
ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజాంబాద్ మరియు మెదక్ జిల్లాల ఎంఎల్ సి అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా రాష్ట్ర మంత్రి సీతక్క గురువారం ప్రచారం నిర్వహించారు .బీజేపీ తెలంగాణ అభివృద్ధి పట్టదు, అక్షింతలు, అబద్ధాలు మాత్రమే ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క విమర్శించారు ,అటు కేంద్రంలో కుల మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప యువతకు ఉపాధి, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు భర్తీ చేయడం లేదని ఆమె ఆరోపించారు . వాస్తవాలు గ్రహించి పటబద్రులు మొదటి ప్రాధాన్య ఓటు ను నరేందర్ రెడ్డి కి వేయాలని మంత్రి సీతక్క కోరారు,కాంగ్రెస్ పార్టీ తో మాత్రమే అభివృద్ధి మరియు సంక్షేమం రెండు జోడెద్దుల బండిలా పరిపాలన సాగుతుందని మంత్రి సీతక్క తెలిపారు, ఈ ప్రచార కార్యక్రమంలో ఎంఎల్ సి అభ్యర్థి నరేందర్ రెడ్డి తో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

## కుత్బుల్లాపూర్‌లో పుట్‌పాత్ ఆక్రమణల కూల్చివేత

**హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):**
కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని 131 కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ నుండి పద్మనగర్ రింగ్ రోడ్ మీదిగా సుచిత్ర వైపునకు వెళ్లే ప్రధాన దారికి ఇరువైపులా ఉన్న



పుట్ పాత్ ఆక్రమణలను కూల్చేశారు. గురువారం టౌన్ ప్లానింగ్ అధికారులు సురేందర్ రెడ్డి, రమేష్ నేతృత్వంలో కూల్చివేతలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా కాలనీలకు అంతర్గతంగా వెళ్లే రహదారులను పూర్తిగా ఆయా దుకాణ సముదాయాలు, వ్యాపారస్తులు రోడ్డుపై ఫుట్ పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం సమయంలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీనికి తోడు స్కూల్ బస్సులు ఇతర పెద్ద వాహనాలు ఈ దారుల గుండా రావాలంటే గగనంగా మారింది. అయితే స్థానికంగా కాలనీల వాసులు, వాహనదారులు చేస్తున్న ఫిర్యాదుల మేరకు కుత్బుల్లాపూర్ టౌన్ ఎ÷-లానింగ్ అధికారులు జేసీబీలు, ఇతర యంత్రాలతో ఫుట్ పాత్ ఆక్రమణలు పూర్తిగా తొలగించారు. ప్రధానంగా చింతల్ బస్ స్టాప్ నుండి ఎల్లమ్మ గుడి టెంపుల్ వరకు ఈ ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించగా మిగిలిన ప్రాంతంలో త్వరలో తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారులు తెలిపారు.

## స్కూల్ హెడ్‌మాస్టర్ గది ముందు పసుపు.. కుంకుమ నిమ్మకాయలు

● ఆందోళనకు గురైన విద్యార్థులు.. పోలీసులకు ఫిర్యాదు



**కరీంనగర్,ఫిబ్రవరి20( వెలుతురు ):**
కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ జిల్లా పరిషత్ పాఠశాలకు ఎప్పటిలాగే విద్యార్థినీ, విద్యార్థులు ఉదయాన్నే యథావిధిగా వచ్చారు. ఒక్కసారి స్కూల్ ఆవరణలోకి అడుగుపెట్టేసరికి హెడ్ మాస్టర్ గది ముందు పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజలు చేసి, ముగ్గు వేసిన దృశ్యం ఆ విద్యార్థుల్ని ఆందోళనకు గురిచేసింది. పక్కనే చెల్లాచెదురుగా పడి ఉన్న నిమ్మకాయలతో ఏం జరిగి ఉంటుందన్న విషయం ఆ పసి హృదయాలకు అర్థం కాలేదు. వెంటనే వారి గురువుల వద్దకు విషయాన్ని తీసుకెళ్లారు. అప్పుడప్పుడే బడికి చేరుకుంటున్న టీచర్లూ ఆ క్షుద్రపూజల ముగ్గులు చూసి అవాక్కయ్యారు. అసలు ఎవరు చేసుంటారు ఈ పని అన్నది ఇప్పుడు దుర్శేడ్ జెడ్పీ హైస్కూల్‌లో చర్చనీయాంశంగా మారింది. పిల్లలను ఎవరైనా టార్గెట్ చేసుకుని ఏవైనా క్షుద్ర ప్రయోగాలు చేసుంటారా లేక, బళ్లో గురువులంటే పడనివారి పనయ్యుంటుందా లేక, మధ్యాహ్నం మాత్రమే బిజీగా ఉంటూ రాత్రంతా కామ్‌గా ఉంటుందని ఈ బడిని తమ క్షుద్రపూజల కోసం ఎంచుకుని ఉంటారా.. ఇలా పలురకాల అనుమానాలకు ఆస్కారమిచ్చింది. స్కూల్ హెడ్మాస్టర్ స్థానిక కరీంనగర్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోలీసులు ఆ పని ఎవరు చేసి ఉంటారనే కోణంలో ఇప్పుడు విచారణ చేపట్టారు. కానీ, రేపట్నుంచీ పిల్లల్ని బడికి పంపాలంటే తల్లిదండ్రుల్లోనూ ఒకింత తెలియని ఆందోళనకు గురవుతన్నారు.

## పాలమూరు బిడ్డలకు అండగా ఉంటా - మంత్రి జూపల్లి

**హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):**



హైదరాబాద్ నగరానికి వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ జన్మభూమి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో 'పాలమూరు బిడ్డలు.. సంక్షేమ సంఘం' కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం సభ్యులు మంత్రికి బోనాలు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. భారీ క్రేయిన్‌తో మంత్రిని గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబయ్, పుణే నగరాలలోనే కాకుండా దేశ విదేశాల్లో అనేక ఆకాశ హర్మ్యాలు నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలీ పని చేసుకునే జీవించే నిస్వార్థ జీవులు వారన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసం ఉంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలు, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమసంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు శ్రీధర్ పంతులు, రవీందర్, సంకి సత్యం, గోపాస్ చంద్రశేఖర్, బంగారి బండి, కుర్మయ్య, రాములు, లోకేష్‌రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గోపాల్, సాయి పాల్గొన్నారు.

## మక్తల్ ఎమ్మెల్యేపై సీఎం రేవంత్‌కు ఫిర్యాదు

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి20( వెలుతురు ):**



మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై ఆ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగబడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అవినీతి చేశాడంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మక్తల్ కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగా లేఖ రాశారు. ఎన్నికలకు ముందు డబ్బులు లేవని అప్పులు తీసుకున్న వాకిటి శ్రీహరి ఇప్పుడు తన ఇంటి పక్కనున్న మరో ఇల్లును కోటి 50 లక్షలు పెట్టి ఎలా కొన్నాడు? అని ప్రశ్నించారు. అలాగే లహరి కన్వేషన్ పక్కన 100 గజాల స్థలం, హైదరాబాద్‌లో 5 ప్లాట్లు, భూత్పూర్ దగ్గర 10 ఎకరాల భూమి, కుటుంబసభ్యులు తిరగడానికి 5 కార్లు ఎలా వచ్చాయి? అని నిలదీశారు. వైన్ షాపులో పని చేసే నాగరాజు అనే వ్యక్తి వాకిటి శ్రీహరి గెలిచాక కోట్ల రూపాయలకు ఎలా పడగెత్తినాడు? వాకిటి శ్రీహరి అనుచరులు కల్లు మామ్లు చేసుకునే గౌడ కులస్తులతో మామూళు ఎందుకు వసూలు చేస్తున్నారు? వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇస్తే మక్తల్ మొత్తం నాశనం అవుద్ది అంటూ సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలోని పలువురు పెద్దలకు మక్తల్ కాంగ్రెస్ కార్యకర్తలు లేఖలు రాశారు. ప్రస్తుతం ఈ లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరి ఈ లేఖపై రేవంత్ రెడ్డి ఎలా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే.

## వివేకా పిఎ ఫిర్యాదుపై పోలీసుల విచారణ

**కడప,ఫిబ్రవరి20( వెలుతురు ):**
మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి పీఏ కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసుల విచారణ ముగిసింది. వివేకా హత్య కేసులో వైకాపా నాయకుల పేర్లు చెప్పాలని సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్ కొట్టారని, ఆయన చెప్పినట్లు వినాలని వివేకా కుమార్తె సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి తమను బెదిరించారని కృష్ణారెడ్డి 2022లో పులివెందుల కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టు ఆదేశాలతో పోలీసులు అప్పట్లో వారి ముగ్గురిపై కేసు నమోదు చేశారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన పులివెందుల పోలీసులు తప్పుడు ఫిర్యాదుగా తేల్చారు. ఈ మేరకు పులివెందుల కోర్టులో తుది నివేదికను డీఎస్పీ మురళీ నాయక్ సమర్పించారు. పోలీసులు ఇచ్చిన నివేదికను మేజిస్ట్రేట్ పరిశీలించనున్నారు. ఫిర్యాదు తప్పుగా నిర్ధరణ అయిందని తేలడంతో కృష్ణారెడ్డికి డీఎస్పీ నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో 23 మంది సాక్షులను విచారించామని డీఎస్పీ కోర్టుకు తెలిపారు. ఇదే కేసు విషయమై సునీత దంపతులు గురువారం పులివెందుల డీఎస్పీని కలిసి ఆరా తీశారు.


# CC కెమెరాల వ్యాపారం ముసుగులో గంజాయి ముఠా గుట్టు రట్టు

● 22 మంది పైన కేసు నమోదు.

● 23.5 కిలోల గంజాయి పట్టివేత... విలువ సుమారు 11లక్షల 75 వేల రూపాయలు..

● 11 మంది నిందితుల అరెస్ట్...

● పరారిలో ముఠా నాయకుని తో సహా 11 మంది సహచర నిందితులు



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 20**



రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి లోని మంచిర్యాల జోన్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో C.P రామగుండము శ్రీనివాస్ (I.P.S.) I.G.P ఆదేశాల మేరకు DCP మంచిర్యాల భాస్కర్ (ఐపీఎస్ ) ఆద్వర్యం లో ACP మంచిర్యాల పర్యవేక్షణ లో గుట్టు గా సాగుతున్న గంజాయి ముఠా వ్యాపారం ను మంచిర్యాల పోలీసులు గుట్టు రట్టు చేశారు .
I.B x రోడ్, మంచిర్యాల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాంప్లెక్స్ కింద గల సెల్లార్ లో సోమ ప్రవీణ్ కుమార్ యొక్క Y info సొల్యూషన్స్ సీసీ కెమెరాల షాప్ గోదాం నందు చట్ట వ్యతిరేకంగా గంజాయి నిలువ ఉందనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యల్ పోలీసులు సోమ ప్రవీణ్ కుమార్ కు చెందిన Y info solutions cc కెమెరాల షాప్ గోదాం దగ్గరికి వెళ్లగా అక్కడ అనుమానాస్పదంగా ఉన్న కొంతమంది వ్యక్తులను అదుపులోకి తీసుకోని విచారించి పరిసరాలను తనిఖీ చేయగా, అక్కడ కాటన్ బాక్స్ లలో ప్యాక్ చేయబడిన గంజాయి కనిపించగా వాటిని పరిశీలించి చూడగా అందులో వాసనను బట్టి గంజాయి ఉన్నట్లు గుర్తించడం జరిగింది వెంటనే అక్కడ ఉన్నవారిని అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్ తరలించి వారిపై కేసు నమోదు చేసి ఈరోజు రిమాండ్ కు పంపడం జరుగుతుందని సీపీ తెలిపారు. .

పట్టుబడిన నిందితుల వివరాలు..
1) ఇరుగురాళ్ల సతీష్ కుమార్, 2) మహ్మద్ సమీర్, 3. మైనర్, 4) భీమ అనుదీప్, 5) మొహమ్మద్ అబ్దుల్ ఉబేద్ , 6) అర్జున్ బాబురావు చౌహాన్, 7) మహ్మద్ అజీజ్, 8) జాడి రాఘవేంద్ర స్వామి, 9) గూడూరు రాము, 10) Sk అథాహుర్ , 11) sk సమీర్

పరారీలో ఉన్న నిందితుల వివరాలు
1. సోమ ప్రవీణ్, 2. తగరపు రాజు, 3. తగరపు శృతి, 4. తగరపు వినయ్, 5.రామాలయం రాకేష్, 6.శ్రీధర్, 7.మున్నీ, 8.వికలాంగుడు (చింటూ), 9.అల్మేకర్ శ్యామ్, 10.క్వార్టర్ సాయి, 11.సోహెల్ r/o తిలక్ నాగర్

స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు
23. 5 కిలోల గంజాయి
ఫోన్లు:11, బైక్‌లు:5 ,
1 ఎలక్ట్రానిక్ వేయిగింగ్ యంత్రం స్వాధీనం

ఇరుగురాళ్ళ సతీష్ కుమార్ గత కొన్ని సం,,రాలుగా డ్రైవరు గా పని చేయగా వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోకపోవడంతో అక్రమ మార్గం లో ఎక్కువ డబ్బులు సంపాదించడానికి ఏదయినా చేయాలని అనుకోనీ మంచిర్యాలలో సీసీ కెమెరాల బిజినెస్ చేసే తన ఫ్రెండ్ సోమ ప్రవీణ్ తో గంజాయి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, అమ్మకం గురించి చెప్పగా స్నేహితుడు ప్రవీణ్ తన అభిప్రాయాన్ని చెబుతూ సీలేరు వద్ద తక్కువ ధరకు ఎండు గంజాయి దొరుకుతుంది, తను కూడా ఇంతకముందు తెచ్చి మంచిర్యాల లో గంజాయి తాగే యువకులకు అమ్మినాను గనుక అక్కడ గంజాయి పెద్ద మొత్తం లో కొనుగోలు చేసి మంచిర్యాల కు తీసుకువచ్చి తన సిసి కెమెరాల షాప్ గోదాం లో పెట్టి ఇక్కడ మనం కొందరం ఒక గ్రూప్ గా ఏర్పడి ఇక్కడ గంజాయి తాగే యువకులకు ఎక్కువ ధరకు అమ్మడం వల్ల గంజాయి త్వరగా అమ్ముడు పోయి తక్కువ కాలం లో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని ప్లాన్ వేశారు.
సోమ ప్రవీణ్ తన ఫ్రెండ్స్ కూడా గంజాయి తాగే వారు ఉన్నారు, ఈ విధంగా మనం అందరం కలిసి పెద్ద మొత్తం లో గంజాయి బిజినెస్ చేస్తే అధిక మొత్తం లో తొందరగా డబ్బులు సంపాదించవచ్చు అనో మాట్లాడుకొని అందరు కలిసి 2024 డిసెంబర్ నెల చివరి వారం లో ప్రవీణ్ మరియు సతీష్ వీరికి తెలిసిన గంజాయి తాగే అలవాటు ఉన్న వీరి స్నేహితులు గద్దెరాగడి రాజు ఏ తగరపు రాజు,మహమ్మద్ సమీర్, కృష్ణ చైతన్య, భీమ అనుదీప్, సోహెల్, కోటూరి సాయి, మహమ్మద్ అబ్దుల్ ఉబెద్, అర్జున్ చౌహాన్, మహమ్మద్ అజీజ్, జాడీ రాఘవ, గూడూరు రాము, షేక్ అతహర్, షేక్ సమీర్, రాజు భార్య శృతి, తగరపు వినయ్, శ్రీధర్, షేక్, మున్నీ, రామాలయం రాకేశ్, అల్మేకర్ శ్యామ్ ఏ మేస్త్రి, చింటూ లు ప్రవీణ్ యొక్క సిసి కెమెరాల షాప్ గోదాం నందు సమావేశం అయ్యి అందరు చర్చించుకోమని ప్రణాళిక ప్రకారం గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని సీలేరు నుండి గంజాయి నీ ఇక్కడికి తీసుకువచ్చి అమ్మాలని నిర్ణయించుకున్నారు.
ఈ విధం గా వీరి ప్లాన్ లో భాగం గా జనవరి నెల మొదటి వారం లో మేమందరం తలా కొన్ని డబ్బులు వేసుకోని 75,000/- రూపాయలు జమా చేయగా సతీష్, ప్రవీణ్, రాజు లు ప్రవీణ్ యొక్క కార్ లో కరీంనగర్-వరంగల్-భద్రాచలం-నుండి సీలేరు కి వెళ్ళినారు. వీరు వెళ్తున్న కార్ కి ముందు రాము తన యొక్క pulsar మోటార్ సైకిల్ నెం. AP15AU1001 పై మరియు వెనుకాల క్రిష్ణ చైతన్య తన యొక్క pulsar motor cycle నెం. TS15EW5002 పై వీరి కార్ కి ఎస్కార్ట్ గా వెళ్ళినారు.
అక్కడికి వెళ్ళాక సీలేరు నది బ్రిడ్జ్ దగ్గర ఎవరికి అనుమానం రాకుండా ప్రవీణ్ తనకు తెలిసిన గంజాయి అమ్మే వారికి ఫోన్ చేయగా ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ పై రెండు కాలేజీ బ్యాగులలో రెండు కిలోల చొప్పున ప్యాకింగ్ చేసి ప్రవీణ్ చెప్పిన విధం గా 15 కిలోల ఎండు గంజాయి ని తెచ్చినారు. దానికి గాను ప్రవీణ్ వారికి కిలోకు 5000/- రూపాయల చొప్పున 75,000/- రూపాయలు నగదు యిచ్చినారు.
ఈ విధం గా అట్టి గంజాయిని బీజాపూర్-మేడారం-మంథని-గోదావరిఖని మీదుగా మంచిర్యాల కి తీసుకువచ్చి అట్టి గంజాయి ని ప్రవీణ్ యొక్క cc కెమెరాల గోదాం లో అందరు సమానం గా పంచుకొని ఎవరికి వారం అట్టి గంజాయి ని వీరు తాగుతూ మంచిర్యాల మరియు పరిసర ప్రాంతాల్లో గంజాయి తాగే యువకులకు చిన్న చిన్న ప్లాస్టిక్ కవర్ లలో ప్యాక్ చేసి ఒక్క ప్యాకెట్ కి 200 నుండి 300 ల రూపాయల చొప్పున అమ్మి అట్టి డబ్బులను వీరి జల్సాలకు, అవసరాలకు వాడుకున్నారు.
అందరు కలిసి కొన్ని కొన్ని డబ్బులు వాటాలు గా వేసుకోగా సోమ సతీష్ వాటాగా 40,000/- రూపాయలు వేసుకొని ఫిబ్రవరి 1st ఆదివారం రోజున సతీష్, ప్రవీణ్, అనుదీప్ లు ప్రవీణ్ యొక్క కార్ లో మంథని -మేడారం - భద్రాచలం- నుండి సీలేరు కి వెళ్లారు . వీళ్ళ కార్ కి ముందు కోటూరు సాయి ప్రవీణ్ యొక్క Yamaha Mt15 మోటార్ సైకిల్ నెం TS19 D1989 మహమ్మద్ అజీజ్ తన యొక్క Yamaha R15 V3 motor cycle నెం. TS 09 FK 2828 పై మరియు వెనుకాల అబ్దుల్ ఉబెద్ తన యొక్క pulsar motor cycle నెం. TS19H5137 పై మా కార్ కి ఎస్కార్ట్ గా వెళ్లారు. గతంలో మాదిరిగా నే సీలేరు బ్రిడ్జ్ దగ్గర కార్ లో ఉండగా సోమ ప్రవీణ్ కి తెలిసిన గంజాయి అమ్మేవాడు వచ్చి 35 కిలోల గంజాయి ని 1,75,000/- రూపాయలకు ఇవ్వగా అట్టి గంజాయి నీ విడి విడి గా రెండు కిలోల ప్యాకెట్ గా తెచ్చి కార్ లోనీ మ్యాట్ ల కింద, సీట్ల కింద కనబడకుండా దాచి ఉంచి మంచిర్యాల కు తెచ్చి అట్టి గంజాయి ని సోమ ప్రవీణ్ యొక్క సీసీ కెమెరాల గోదాం లో దాచి ఉంచినారు అట్టి గంజాయి నుండి గద్దెరాగడి రాజు , సోహెల్, కోటూరు సాయి, రాజు భార్య శృతి, తగరపు వినయ్,శ్రీధర్,షేక్, మున్నీ, రామాలయం రాకేశ్, అల్మేకర్ శ్యామ్ నారాయణ్ మేస్త్రి, చింటూ లు తలా కిలో చొప్పున మొత్తం 10 కిలోలు కొద్ది రోజుల క్రితం అమ్మడానికి తీసుకువెళ్ళినారు.
సోమ ప్రవీణ్, రాజు లు వారి పని నిమిత్తం గోడం నుండి బయటికి వెళ్లగా సతీష్ మరియు తదితరులు వాటా వారు పంచుకొవడానికి రాగా నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల్ పోలీస్ వారు పట్టుకోవడం జరిగింది.
అనంతరం షాప్ గోదాం లో ఉన్న సీలేరు నుండి కొనుగోలు చేసి తెచ్చినా గంజాయి ని సిజ్ చేయడం జరిగింది గంజాయిని తూకం వేయడానికి ఉపయోగి0చె ఎలక్ట్రానిక్ weighing mechine, సెల్ ఫోన్ ను, మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకోనీ పోలీసు స్టేషను కి తరలించి ఇట్టి ముఠా పైన NDPS ACT ప్రకారం మంచిర్యాల SHO శ్రీ ప్రమోద్ కుమార్ C .I కేసు నమోదు చేయడం జరిగిందనీ అందరినీ అరెస్టు చేసి కోర్టు లో హాజరు పరుచనున్నట్లు C P తెలిపినారు..
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి, డీజీపీ అదేశాల మేరకు రామగుండం కమిషనరేట్ పరిధిలో నీ రెండు జిల్లాల్లో గంజాయి ముఠాల పైన నిగా కొనసాగుతుందని వెరిపిన ఉక్కు పాదం మోపుతున్న0 అని గంజాయి అమ్మిన కలిగివున్న సేవించిన నేరం అని ..అలా చేసివారి పైన టాస్క్ ఫోర్స్, SB, లోకల్ పోలీసు వారితో నిగ పెటి కటిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఇట్టి ముఠా ను పట్టుకోవడం లో చాకచక్యం గావ్యవహరించి న టాస్క్ ఫోర్స్ మంచిర్యాల పోలీసు సిబ్బంది నీ C P అబినందించారు.
పత్రిక సమావేశంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., DCP అడ్మిన్ రాజు ఏసీపీ స్పెషల్ బ్రాంచ్ రాఘవేంద్ర ఏసీపీ మంచిర్యాల ప్రకాశ్, ఏసీపీ టాస్క్ ఫోర్స్ శ్రీ మల్ల రెడ్డి సీఐ లు ప్రమోద్ ఇన్స్పెక్టర్ మంచిర్యాల ,టాస్క్ ఫోర్స్ C .I లు రాజ్ కుమార్, రమేష్, టాస్క్ ఫోర్స్ S.I లు లచ్చన్న ఉపేందర్ ,కిరణ్ కుమార్ S.I మంచిర్యాల లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే వివేక్, ఎంపీ వంశీల కృషి

● కేంద్ర మంత్రులను కలిసి సమస్యను వివరించిన 24గం.ల్లోపే పరిష్కారం చూపిన ఎమ్మెల్యే, ఎంపీ

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బండి ప్రవీణ్ కుమార్ ఫిబ్రవరి 20**
మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో పత్తి కొనుగోలు 10 రోజుల విరామం అనంతరం, పత్తి కొనుగోలు బుదవారం రోజు మళ్లీ ప్రారంభమైంది, ఇది రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులకు గిట్టుబాటు ధరతొ కొంట్టున్న సీసీఐ గత 10 రోజులుగా పెద్దపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆధార్ ఆధారిత ధృవీకరణలో సాంకేతిక సమస్యల కారణంగా సీసీఐ పత్తి కొనుగోలు నిలిచిపోయింది. దీని వలన వేలాది క్వింటాళ్ల పత్తి అమ్మకానికి నోచుకోలేదు, రైతులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని డా. వివేక్ వెంకటస్వామి,



ఎంపీ వంశీ అత్యంత కీలకమైన పాత్ర తీసుకుని కేంద్ర అధికారులతో చర్చలు జరిపి సీసీఐ, వస్త్ర మంత్రిత్వ శాఖతో ప్రత్యేక చర్చలు నిర్వహించి తక్షణమే పత్తి కొనుగోలు చేసేలా వారితో మాట్లాడారు. పత్తి రైతులు ఎమ్మెల్యే, ఎంపీల కృషిని కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు

## కమ్యూనిస్టులపై కెసిఆర్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

● సహకరిస్తే త్యగధనులు...లేకుంటే తొత్తులా

● కెసిఆర్ తీరుపై మండిపడ్డ కూనంనేని

**హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):**
కమ్యూనిస్టు పార్టీలపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు సహకరిస్తే కమ్యూనిస్టులు త్యాగధనులా... సహకరించక పోతే తొత్తులా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు తొత్తులుగా కమ్యూనిస్టులు మారారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టుల త్యాగాలేంటో కేసీఆర్‌కు బాగా తెలుసని అన్నారు. సీఎం పదవి లేకుండా కేసీఆర్ ఉండలేరా అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల పక్షాన ఉండటం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. కమ్యూనిస్టుల ఎజెండా తీసుకుంటామని.. వారినే మోసం చేసిన చరిత్ర కేసీఆర్‌ది అని విమర్శించారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా మారారని భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఖండించారు. కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు కేసీఆర్‌కు లేదన్నారు. కేసీఆర్ బీజేపీకి భయపడుతున్నారా? లేక మోదీకి భయపడుతున్నారా అని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో భాజపాకు లాభం చేకూర్చేలా కేసీఆర్ వ్యవహరించలేదా? భాజపా పట్ల భారాస వైఖరేంటో స్పష్టంగా ప్రకటించాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.

## ఓటిటి ప్లాట్‌ఫామ్‌లకు కేంద్రం హెచ్చరిక

● ఎ రేటెడ్ కంటెంట్ లేకుండా చూడాలని ఉత్తర్వులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20( వెలుతురు ):**
'ఇండియాస్ గాట్ లాటెంట్' కార్యక్రమంలో రణ్‌వీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన క్రమంలో ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఓటీటీలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలని కేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఎ' రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండా చూడాలని ఆదేశించింది. సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 'ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు అందాయి. ఐటీ రూల్స్‌లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను సామాజిక మాధ్యమాలు, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు తప్పనిసరిగా పాటించాలి. ఈ నిబంధనలు ఉల్లంఘించే ఏ కంటెంట్‌ను ప్రసారం చేయకూడదు. వయస్సు ఆధారిత కంటెంట్ అందుబాటులో ఉండాలి. స్వీయ నియంత్రణ కలిగిన ఓటీటీలు నైతిక విలువలను పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొంది. ఐజీఎల్‌లో పాల్గొన్న ఓ వ్యక్తిని తల్లిదండ్రుల గురించి, శృంగారం పైన ప్రశ్నించడంతో ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అల్హాబాదియాపై తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అతడి వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సమయ్ రైనా షోలో రణ్‌వీర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. దాంతో అతడిపై పలు రాష్ట్రాల్లో ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. వాటిపై ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్ చేయాలని ఓ పిటిషన్‌లో పేర్కొన్నాడు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే సామాజిక మాధ్యమాల్లో అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఏవైనా చర్యలు తీసుకొనే యోచనలో ఉన్నారా..? అని సుప్రీం కేంద్రాన్ని ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులు సైతం జారీ చేసింది. ఈ క్రమంలో తాజా ఉత్తర్వులను కేంద్రం జారీచేసింది.

# సీఎం రేవంత్‌రెడ్డి నా దేవుడు

- పూజ గదిలో రేవంత్‌రెడ్డి ఫొటో పెట్టుకున్న కుమారి ఆంటీ...



**హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):**
కుమారి ఆంటీ మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు. తన ఇంట్లోని పూజ గదిలో సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పెట్టుకున్న ఆమె.. ప్రతి రోజూ దేవుళ్లతో పాటు నిత్యం హారతులిస్తూ రేవంత్ రెడ్డికి కూడా పూజలు చేస్తున్నారు. ఈ రోజు తాను ఫుడ్ స్టాల్ నడిపిస్తున్నానంటే అందుకు కారణం సీఎం అని, ఆయన తనకు దేవుడితో సమానం అని అందుకే పూజలు చేస్తుంటానని చెప్పుకొచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో తాజాగా నెట్టింట్లో వైరల్ అవుతోంది. సీఎంపై ప్రత్యేక అభిమానం హైదరాబాద్ మాదాపూర్ దుర్గం చెరువు సమీపంలో కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్ నడుపుతున్నారు. ఆమె ఫుడ్ స్టాల్‌లో తక్కువ ధరకే ఫుడ్ దొరుకుతుందని, టేస్టీగా ఉంటుందని కొందరు గతంలో సోషల్ మీడియాలో ఆమె వీడియోలో షేర్ చేశారు. ఆ వీడియోలు కాస్త వైరల్ గా మారడంతో కుమారి ఆంటీ సెలబ్రేటీగా మారారు. అయితే, పోలీసులు కుమారి ఆంటీ ఫుడ్ స్టాల్ తొలగించేందుకు ప్రయత్నించారు. కానీ, సీఎం రేవంత్ స్పందించి తొలగించవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో కుమారీ ఆంటీ సీఎం రేవంత్ రెడ్డిపై ప్రత్యేక అభిమానాన్ని పెంచుకుంది.

# కూలీ పనులు పరిశీలించి... పలుగు పారా పట్టిన కలెక్టర్

- భూగర్భ జలాలు భవిష్యత్తు తరాలకు అందించాలని పిలుపు

**హైదరాబాద్,ఫిబ్రవరి20 ( వెలుతురు ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం ఉదయం టేకులపల్లి మండలంలోని సులానగర్, చింతలంక, కోయగూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో కలిసి పలుగు పారా పట్టి పారం పాండు పనుల్లో పాల్గొన్నారు. స్వయంగా మట్టిని తట్టలోకి ఎత్తి దానిని మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకి భూగర్భ జలాలు ఉండాలంటే ప్రతి రైతు వ్యవసాయ భూములలో పారం పాండు నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఉపాధి కూలీల సాధకబాధకలు తెలుసుకున్నారు. పలు గ్రామాలలో విద్యుత్ సమస్య, పోడు భూముల్లో విద్యుత్ సమస్యల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రస్తుతం రైతులకు మిర్చి వాణిజ్య పంటలే కాకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే మునగ సాగు, వెదురు సాగుపై అవగాహన కల్పించారు. పలు గ్రామాలలో మునగ సాగు క్షేత్రాన్ని పరిశీలించారు. మునగ సాగుపై అధిక లాభం సాధించవచ్చని సూచించారు. కలెక్టర్‌తోపాటు డీఎల్‌పీఓ రమణ, మిషన్ భగీరథ డీఈ పద్మావతి, విద్యుత్ శాఖ డీఈ రంగస్వామి, ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీఓ గణేష్ గాంధీ, ఏపీవో శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఏఈ బుజ్జి కన్నయ్య, ఆయా పంచాయతీల కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హైడ్రాను మరింత పటిష్టం చేయాలి

- భూ కబ్జాదారుల ఆటకట్టిస్తున్న హైడ్రా
- విలేకరుల సమావేశంలో శివారు ప్రాంత బాధితులు




**హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):**
హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాను మరింత పటిష్టం చేయాలని పలువురు భూ కబ్జాదారుల బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కబ్జాదారుల నుంచి ఎదుర్కొంటున్న సమస్యలకు హైడ్రా పరిష్కారం చూపుతోందన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నగరం, శివారు ప్రాంతాలకు చెందిన బాధితులు నాగేశ్వరరావు, సాయికుమార్, చంద్రశేఖర్, తనూజ, శ్రీనాథ్, గాయత్రి, నవీన్ కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా వంటి మంచి వ్యవస్థను ఏర్పాటు చేసిందని, కబ్జాదారుల బారి నుంచి తమను రక్షిస్తుందని చెప్పారు. కొంత మంది కబ్జాదారులు హైడ్రాపై ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా హైడ్రా ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని చెప్పారు. పార్కులు, చెరువులు, ప్రభుత్వ స్థలాను కబ్జా చేస్తున్న వారిపై ఫిర్యాదు చేసిన బాధితులపై కక్షపూరిత కేసులు నమోదు చేస్తున్నారని, సీఎం స్పందించి బాధితులకు అండగా నిలవాలని కోరారు. ఈ మేరకు తమకు హైడ్రా చేసిన మేలును, కబ్జాదారులు వేధిస్తున్న వివరాలను పలువురు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దివ్యనగర్, కోహెడ, అమీన్‌పూర్, నాగిరెడ్డి చెరువు, ముత్తంగి, బడంగ్ పేట్ తదితర ప్రాంతాల్లో హైడ్రా వల్ల లబ్ధిపొందిన వారు పాల్గొన్నారు.

# కరెంట్‌షాక్‌తో ముగ్గురి మృతి


**నిజామాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):**



జిల్లాలోని బోధన్ మండలం పెగడపల్లి గ్రామ శివారులో కరెంట్ షాక్‌తో ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. పందుల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెంది ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతులు రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఓర్సు గంగారం, బాలమణి, కిషన్ గా గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 22 లక్షలకే టెస్లా కార్...

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20, ( వెలుతురు)**
దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మొదటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం.భారత ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లి వచ్చారు. ఆ సమయంలో ఆయన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ లతో భేటీ అయ్యారు. దీంతో భారత్ లోకి టెస్లా ఎంట్రీ ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలోని వివిధ విభాగాల్లో ఆ కంపెనీలో పని చేసేందుకు ఉద్యోగుల కోసం టెస్లా అన్వేషణ మొదలు పెట్టింది. అందుకు ఉద్యోగ ప్రకటనలను కూడా చేసింది. ప్రస్తుతం టెస్లా ఎప్పుడెప్పుడు భారత్ లోకి అడుగు పెడుతుందా అని చాలా మంది ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నెల నుంచి కార్ల ప్రియులకు టెస్లా కార్లు అందుబాటులో ఉంటాయని కంపెనీ ప్రకటించింది. దేశంలోని రెండు ప్రధాన నగరాల్లో ఇప్పటికే రిటైల్ అవుట్ లెట్ల కోసం స్థలాన్ని లీజుకు తీసుకున్న టెస్లా.. అక్కడి నుంచి అమ్మకాలను జరుపనుంది. ఏప్రిల్ నెలలో టెస్లా కంపెనీ భారత్ లో తన మొదటి షోరూమ్ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. అప్పుడే దాని తొలి ఎలక్ట్రిక్ కారు భారత్ లోకి రానున్నట్లు సమాచారం. అసలు టెస్లా కారు అమెరికాలో ఎందుకు ఇంత ఫేమస్ అయిందో చూద్దాం.టెస్లా కంపెనీ తన కార్ల ఆవిష్కరణ, అద్భుతమైన పనితీరు, పర్యావరణానికి హాని తలపెట్టకుండా ఉండడం, అత్యాధునిక డిజైన్, ఫీచర్ల కారణంగా అమెరికాలో ప్రజాదరణ పొందింది. దాంతో పాటు అక్కడి ప్రభుత్వం అందజేస్తున్నప్రోత్సాహకాలు, విస్తృతమైన సూపర్ చార్జర్ నెట్‌వర్క్ ల కారణంగా టెస్లా కార్లు కొనుగోలుదారులను ఆకర్షించాయి. కంపెనీ యజమాని అయిన ఎలోన్ మస్క్ తరచూ సోషల్ మీడియా ద్వారా టెస్లా కంపెనీ కార్ల గురించి ఇన్ఫర్మేషన్ ఇస్తూనే ఉంటాడు. దీంతో జనాల్లో ఎప్పుడూ ఈ కారు గురించిన చర్చలు నడుస్తూనే ఉంటాయి.వాస్తానికి కొన్నేళ్లుగా భారత్ మార్కెట్లో తమ వాహనాలను అమ్మాలని టెస్లా చూస్తుంది. ఎట్టకేలను కంపెనీ నిరీక్షణకు తెరపడింది. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ నుంచి దేశంలో టెస్లా కార్లు అందుబాటులోకి రాబోతున్నాయి. అయితే.. ప్రస్తుతానికి దేశీయంగా ఉత్పత్తి ప్లాంట్లను నిర్మించడం, ఇక్కడే ఉపాధి అవకాశాలను పెంచడం వంటి కండీషన్లను పక్కనపెట్టి..



బెర్లిన్ ప్లాంట్ నుంచి ఉత్పత్తి అయిన వాహనాలను దేశంలో కంపెనీ విక్రయించనుంది. ఇందుకోసం ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబైలలో షోరూంలను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ముంబైలోని బీకేసీ బిజినెస్ డిస్ట్రిక్ట్, ఢిల్లీలోని ఏరోసిటీలో షోరూమ్ లను ఏర్పాటు చేయనుంది టెస్లాటెస్లా తన కార్ల కోసం చాలా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వాడుతుంది. ఈ కార్లు ఒక్క సారి ఫుల్ చార్జీ చేస్తే ఎక్కువ దూరం ప్రయాణించగలవు. ఎలక్ట్రిక్ కార్లు కావడంతో పర్యావరణానికి కూడా హాని కలిగించవు. దీంతో పాటు కంపెనీ లాంగ్-రేంజ్ బ్యాటరీలు, సూపర్ చార్జర్ నెట్‌వర్క్‌లు, డ్రైవర్-ఫ్రెండ్లీ సిస్టమ్ ఏర్పాటు చేసింది. ఇవన్నీ ఉండడం వల్లే టెస్లా కార్లకు అంత క్రేజ్ ఏర్పడింది. సాధారణంగా భారత్ లో జనాభా ఎక్కువ అన్న సంగతి తెలిసిందే. అందుకే ఇతర దేశాలతో పోలిస్తే ఇక్కడ మార్కెట్ విస్తృతంగా ఉంటుంది. పైగా ఇక్కడ మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా ఉంటారు. అలాంటి వారిని టార్గెట్ గా తీసుకుని టెస్లా తన కార్లను ఇక్కడ ప్రవేశ పెట్టాలని భావిస్తోంది. అందుకే వారందరికీ అందుబాటు ధరల్లో ఉండే విధంగా కేవలం రూ.22లక్షలకే టెస్లా కార్లను అందించాలని కంపెనీ ప్రణాళికలను రచిస్తుంది. ఇంకా అంత కంటే తక్కువ ధరకైనా ఇచ్చి మార్కెట్లో తన సత్తా చాటాలని భావిస్తుంది. అదే నిజం అయితే ప్రస్తుతం మార్కెట్ ను ఏలుతున్న కంపెనీలు తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సిందే.

# నాగబాబు కోసం బీజేపీ డ్రాప్...

**విజయవాడ, ఫిబ్రవరి 20, ( వెలుతురు)**
ఏపీ నుంచి రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న విజయసాయిరెడ్డి రాజీనామా ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు పదవులను సైతం వదులుకున్నారు. మరో మూడున్నర ఏళ్ల రాజ్యసభ పదవికి సైతం రాజీనామా చేశారు. అయితే ఆయన రాజీనామాతో ఏపీ నుంచి ఒక రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. కచ్చితంగా ఈ రాజ్యసభ సీటు కూటమికి దక్కుతుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉండడంతో.. కూటమికి, ప్రధానంగా తెలుగుదేశం పార్టీ ఈ సీటు కైవసం చేసుకునే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు ఈ పదవి తమ పార్టీకి కావాలని.. మూడు పార్టీల నేతలు కోరుకుంటున్నారు. అయితే ఈసారి జనసేనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్యలు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇందులో మస్తాన్ రావు తో పాటు మోపిదేవి వెంకటరమణ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆర్ కృష్ణయ్య బిజెపికి మద్దతు ప్రకటించారు. దీంతో ఖాళీ అయిన మూడు స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీచేసింది. అయితే తొలుత కూటమిలోని మూడు పార్టీలు మూడు పదవులను సర్దుకుంటాయని అంతా భావించారు. కానీ తెలుగుదేశం పార్టీ రెండు రాజ్యసభ సీట్లు దక్కించుకోగా.. బిజెపి ఒకటి తీసుకుంది. జనసేనకు చాన్స్ లేకుండా పోయింది. టిడిపి నుంచి బీదా మస్తాన్ రావు తో పాటు సానా సతీష్ కు పదవి దక్కింది. బిజెపి నుంచి ఆర్ కృష్ణయ్య తిరిగి ఎన్నికయ్యారు. అయితే చివరి వరకు జనసేన నేత, మెగా బ్రదర్ నాగబాబు పేరు ప్రముఖంగా వినిపించింది. కానీ జనసేనకు చాన్స్ లేకుండా పోయింది.అయితే సమీకరణలో భాగంగా నాగబాబుక అవకాశం లేకుండా పోయిందని.. ఆయనను ఏపీ క్యాబినెట్లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో



నాగబాబుకు చాన్స్ ఇచ్చి.. తరువాత క్యాబినెట్ లోకి తీసుకుంటారని అంతా భావించారు. కానీ ఇప్పుడు పూర్తిగా సీన్ మారిపోయింది. నాగబాబుకు రాజ్యసభకు పంపిస్తారని తెలుస్తోంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో నాగబాబు రాజ్యసభకు పంపి.. ఏపీలో మరో బిజెపి నేతకు మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రచారం ప్రారంభం అయింది.వాస్తవానికి ఏపీ మంత్రి కంటే రాజ్యసభకు వెళ్లాలన్నది నాగబాబు అభిప్రాయం. తొలినుంచి పెద్దల సభకు వెళ్లాలని నాగబాబు భావిస్తున్నారు. అయితే ఇప్పుడు ఏపీ బీజేపీలో మరొకరికి మంత్రి పదవి ఖాయం అయినట్లు ప్రచారం నడుస్తోంది. ఈ ఎన్నికల్లో బిజెపి 8 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన సత్య కుమార్ యాదవ్ మంత్రి అయ్యారు. అయితే మంత్రివర్గంలో ఒక పదవి ఖాళీగా ఉంది. నాగబాబు కోసమే ఆ పదవి అంటూ ఇప్పటివరకు అంతా భావించారు. అయితే విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని బిజెపి నేతతో భర్తీ చేస్తారని అనుకున్నారు. కానీ ఇప్పటివరకు రాష్ట్ర మంత్రివర్గంలో ఉంటారనుకున్న నాగబాబు.. రాజ్యసభకు వెళితే.. రాష్ట్ర మంత్రిగా బిజెపి నేతకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మొత్తానికి అయితే నాగబాబు కోసం బిజెపి డ్రాప్ అయ్యిందన్నమాట.

# కేశవ్ కుంజ్ ప్రారంభించిన మోహన్ భగవత్




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20, ( వెలుతురు)**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కొత్త కార్యాలయం 'కేశవ్ కుంజ్'ను చీఫ్ మోహన్ భగవత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు కూడా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. ఝుండేవాలన్‌లోని కార్యాలయంలో నిర్వహించిన 'కార్మికుల సమావేశం'లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే కూడా పాల్గొన్నారు. ఆయనతో పాటు సంస్థలోని ఇతర సీనియర్ అధికారులు, ఆర్ఎస్ఎస్‌తో అనుబంధ సంస్థల అధికారులు, స్వచ్ఛంద సేవకులు కూడా హాజరయ్యారు.కొత్త ఆర్ఎస్ఎస్ కార్యాలయం సాంప్రదాయ భారతీయ నిర్మాణ శైలిని ఆధునిక సౌకర్యాలతో మిళితం చేస్తుంది. ఇందుకు తగ్గట్టుగా వైభవం చాటి చెప్పాలే ప్రతి ఒక్క ఆర్ఎస్ఎస్ సేవకులు నడుచుకోవాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. హిందూ సమాజం ఐక్యంగా ఉండి, కులం, ప్రాంత, భాష బేధం లేకుండా హిందువులందరినీ ఒకటిగా చూడాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. హిందూ ధర్మంలో ఎవరూ గొప్పవారు, ఎవరు తక్కువవారు కాదన్నారు. ప్రస్తుతం వివిధ కోణాల ద్వారా సంఘ్ విస్తరిస్తోందని ఆయన అన్నారు. సంఘ వాలంటీర్ ప్రవర్తన సమర్థవంతంగా, స్వచ్ఛంగా ఉండాలని పిలుపునిచ్చారు. నేడు సంఘ్ పరిస్థితి మారిపోయిందని, దిశను మార్చకూడదని భగవత్ అన్నారు. శ్రేయస్సు అవసరం, అవసరమైనంత సంపద ఉండాలి. కానీ అది పరిమితుల్లోనే చేయాలి. శ్రీ కేశవ్ స్మారక కమిటీ పునరుద్ధరించిన ఈ భవనం చాలా గొప్పది, దాని గొప్పతనానికి అనుగుణంగా పని జరగాలని మోహన్ భగవత్ ఆకాంక్షించారు. సర్ సంఘ్‌చాలక్ జీ సంఘ్ ప్రారంభం నుండి మొదటి సర్ సంఘ్‌చాలక్ ఎదుర్కొన్న వివిధ ఇబ్బందులను ప్రస్తావించారు. నాగ్‌పూర్‌లో మొదటి కార్యాలయం 'మహల్' ప్రారంభం గురించి మాట్లాడారు. ఢిల్లీ దేశ రాజధాని కాబట్టి, ఇక్కడి నుంచే సమాచార వనరులు పనిచేస్తున్నందున, ఇక్కడ ఒక కార్యాలయం అవసరం ఉందని, ఆ అవసరం మేరకు ఇక్కడ ఒక కార్యాలయం నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ గొప్ప భవనం నిర్మాణంతో సంఘ వాలంటీర్ పని పూర్తి కాదని ఆయన అన్నారు. నిర్లక్ష్యం, వ్యతిరేకత మనల్ని జాగ్రత్తగా ఉంచుతాయని గుర్తుంచుకోవాలన్నారు. ప్రస్తుతం అందుకు అనుకూలమైన వాతావరణం ఉంది. మనం మరింత అప్రమత్తంగా ఉండాలని మోహన్ భగవత్ సూచించారు. ఈ సందర్భంగా హాజరైన స్వచ్ఛంద సేవకులను ఉద్దేశించి సర్ సంఘ్‌చాలక్ జీ, కార్యాలయం మనకు పని చేయడానికి స్ఫూర్తినిస్తుందని, కానీ దాని పర్యావరణాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ప్రతి స్వచ్ఛంద సేవకుడి విధి అని అన్నారు.కొత్త ఆర్ఎస్ఎస్ కార్యాలయం సాంప్రదాయ భారతీయ నిర్మాణ శైలితోపాటు ఆధునిక సౌకర్యాల కలయికను నిర్మించారు.

ఈ భవనం దాదాపు 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇందులో ఒక టవర్, ఆడిటోరియం, లైబ్రరీ, ఆసుపత్రి, హనుమాన్ ఆలయం కూడా ఉన్నాయి. ఈ అద్భుతమైన భవనం ప్రజా విరాళాల ద్వారా నిర్మించారు. దీనికి 75,000 మందికి పైగా ప్రజలు విరాళాలు ఇచ్చారు. నిర్మాణ పనులు దాదాపు ఎనిమిది సంవత్సరాలు పట్టాయి. దాని మొత్తం ఖర్చు దాదాపు రూ. 150 కోట్లు.ఈ కొత్త RSS కార్యాలయాన్ని గుజరాత్‌కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ అనుప్ దేవ్ రూపొందించారు. ఇందులో, గాలితో కూడిన నిర్మాణం, సహజ కాంతి కోసం పూర్తి ఏర్పాట్లు చేశారు. ఈ మూడు స్తంభాలకు 'సాధన', 'ప్రేరణ', 'అర్చన' అని పేర్లు పెట్టారు. సంఘ్ కార్యాలయంలోకి అడుగుపెట్టగానే, ముందుగా గుర్తుకు వచ్చేది 'సాధన' టవర్, తరువాత 'ప్రేరణ', చివరకు 'అర్చన' టవర్.

# చిక్కుల్లో మోనాలిసా

**ముంబై, ఫిబ్రవరి 20, ( వెలుతురు)**
యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతోంది. ఈ కుంభమేళాకు వచ్చిన చాలామంది సామాన్యులు ఓవర్‌నైట్‌లోనే వైరల్‌గా మారారు. అలా వచ్చి సెలబ్రిటీగా మారిపోయింది మోనాలిసా. కుంభమేళాలో పూసల దండలు అమ్ముకునేందుకు వచ్చిన మోనాలిసా ఒక్కసారిగా నెట్టింట వైరల్ అయిపోయింది. ఈ నీలికళ్ల సుందరి ఓవర్ నైట్‌లోని సోషల్ మీడియా క్వీన్‌గా మారింది. ఆమె ఫోటోలు, వీడియోలు నెట్టింట తెగ చక్కర్లు కొట్టాయి. ఇదిలా ఉంటే.. తాజాగా ఈమె రిస్క్‌లో పడ్డట్టు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై ఇటీవల మోనాలిసా క్లారిటీ ఇచ్చింది.కుంభమేళా మోనాలిసాను చూసిన డైరక్టర్ సనోజ్ మిశ్రా ఆమె ఇంటికి వచ్చి సినిమా ఆఫర్ ఇచ్చారు. 'ది డైరీ ఆఫ్ మణిపూర్' పేరుతో ఓ సినిమా చేస్తున్నానని.. అందులో కుంభమేళా మోనాలిసా హీరోయిన్‌గా నటిస్తోందని తెలిపాడు. ఇది విన్న వారంతా ఓవర్‌నైట్‌లోనే మోనాలిసా దశ తిరిగిపోయిందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో ఆమె న్యూ లుక్‌లో దిగిన ఫోటోలు బయటకు వచ్చాయి. అలాగే తాజాగా మోనాలిసా ఓ బ్రాండ్ ప్రమోషనల్ ఈవెంట్‌కు హాజరయ్యింది. ఇదిలా ఉంటే.. తాజాగా నిర్మాత జితేంద్ర నారాయణ్ మోనాలిసా రిస్క్‌లో ఉన్నట్టు చెప్పాడు. మోనాలిసా దర్శకుడు సనోజ్ మిశ్రా ట్రాప్‌లో పడిందని ఆరోపించాడు. అతడి దగ్గర సినిమాను నిర్మించేందుకు



సరిపడా డబ్బులు లేవని, ఫేమ్ కోసమే అతడు మోనాలిసాను తిప్పుకుంటున్నాడని ఘాటైన వ్యాఖ్యలు చేశాడు.ఇక తాజాగా వీటిపై మోనాలిసా క్లారిటీ ఇచ్చింది. సనోజ్ మిశ్రాపై వస్తున్నా వార్తల్లో నిజం లేదని.. అవన్నీ వట్టి పుకార్లేనని కొట్టిపారేసింది. తానెవ్వరి ట్రాప్‌లో పడలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం తను మధ్యప్రదేశ్‌లోని యాక్టింగ్ స్కూల్‌లో నటన నేర్చుకుంటున్నానని.. తనతో తన కుటుంబం కూడా ఉందని స్పష్టం చేసింది. సనోజ్ ఎప్పుడూ తనను కూతురులా చూసుకుంటారని.. ఆయన చాలా మంచి మనిషి అని చెప్పుకొచ్చింది కుంభమేళా మోనాలిసా.

# రాజలింగమూర్తి హత్య కేసుపై ఫాస్ట్రాక్ కోర్టులో విచారిస్తాం

- దీని వెనుక బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావుల హస్తం
- హత్య రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్ - మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):



సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యపై సీబీసీఐడీతో విచారిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ హత్యపై పోలీసుల విచారణ జరుగుతోందని.. దోషులను 24 గంటల్లోనే పట్టుకుంటామని తెలిపారు. రాజలింగమూర్తి కేసును ఫాస్ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామని చెప్పారు. రాజలింగముర్తిని గండ్ర వెంకట రమణా రెడ్డి హత్య చేయించారని ఆరోపించారు. దీని వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని ఆరోపించారు. 'మీరు తెలంగాణలో ఎలా పుట్టారో అర్థం కావడం లేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు. బీఆర్ఎస్ నేతలు హత్యా రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. దోపిడీని ప్రశ్నిస్తే హత్య చేసే స్థాయికి దిగజారారని తెలిపారు. సామాజిక కార్యకర్త రాజలింగముర్తి హత్యను ఖండిస్తున్నాను" అని అన్నారు. మేడిగడ్డ అక్రమాలపై రాజలింగమూర్తి కోర్టులో పోరాడుతున్నాడని తెలిపారు. నీళ్లు పోసుకుని పెట్రోల్ అని చెప్పి అమాయకులు చనిపోవడానికి హరీష్ కారణం అయ్యారని దుయ్యబట్టారు. దోపిడీ బయట పడుతుందని హత్యలు చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. అడ్వకేట్ వామన రావును హత్య చేసిన వాళ్ళకే కేసీఆర్ టికెట్ ఇచ్చారన్నారు. హరీష్ రావు మానవత్వం ఉన్న మనిషేనా అని ప్రశ్నించారు. రాజలింగమూర్తి హత్యను డైవర్ట్ చేసేందుకు హరీష్ రావు కృష్ణా నీళ్ల గురించి మాట్లాతున్నారన్నారు. "స్కాముల గురించి ప్రశ్నిస్తే చంపేస్తారా? 15 నెలల నుండి కేసీఆర్ ఈ ఎవరికైనా కనిపించాడా? కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కేసీఆర్‌కు ఎలా తెలుసు? ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా భట్టి ఒంటరి పోరాటం చేశారు" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి: మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. హత్యకు కారకులను వెంటనే పట్టుకోవాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు.

# సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య కేసుపై ప్రభుత్వ కీలక నిర్ణయం

- ఐబీఐసీడీ విచారణకు ఆదేశం
- గండ్ర వెంకటరమణారెడ్డే హత్య చేయించాడని మృతుడి భార్య ఆరోపణలు

హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):



జయశంకర్ భూపాలపల్లిలో సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య తీవ్ర కలకలం రేపుతోంది. లింగమూర్తి హత్య ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ హత్యపై సీబీసీఐడీ ఎంక్వైరీ వేయాలని నిర్ణయించింది. మేడిగడ్డ అవినీతిపై పోరాడుతున్నందుకే లింగమూర్తిని హత్య చేసారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. మరోవైపు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన అనుచరులే రాజలింగమూర్తిని చంపారని మృతుడి భార్య, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా నడిరోడ్డు మీద తన భర్తను హత్య చేయించారన్న రాజలింగమూర్తి భార్య సరళ ఆరోపించారు. అన్ని ఆపేస్తే పది లక్షల రూపాయలు ఇస్తామని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారని తెలిపారు. మేడిగడ్డ కేసు గెలుస్తామని అక్కస్సుతో తన భర్తను దారుణంగా హత్య చేయించారని అన్నారు. కొత్త హరిబాబు రేణిగుంట్ల సంజీవ్ బుర్ర చంద్రయ్య, బుర్ర కొమురయ్య రేనిగుంట్ల కొమురయ్య మరికొంతమంది కలిసి హత్య చేశారని సరళ ఆరోపించారు. ఇప్పటికే భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు రాజలింగమూర్తి బంధువులు చేరుకున్నారు. కాగా... బైక్‌పై వెళ్తున్న రాజలింగమూర్తిని ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి హత్య చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుపై లింగమూర్తి కేసు వేశారు. ఆ ఫిర్యాదుతో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుతో పాటు ఐదుగురిపై కేసు నమోదు అయ్యింది. దీంతో పాటు భూపాలపల్లిలో వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణంపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై రాజలింగమూర్తి కేసు వేశారు.

# విహారయాత్ర విషాదాంతం

- ఈత కోసం తుంగభద్ర నదిలో దిగిన డాక్టర్ మృతి

హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):



హైదరాబాద్‌కు చెందిన ఓ లేడీ డాక్టర్‌కు ఈతే ఆమె పాలిట మృత్యువుగా మారింది. కర్ణాటక రాష్ట్రంలోని హంపిలో ఈ ఘటన చోటుచేసుకుంది. హంపి వద్ద హైదరాబాద్‌కు చెందిన లేడీ డాక్టర్ మృతి తీవ్ర కలకలం రేపుతోంది. విహారయాత్రకు వెళ్లిన అనన్యరావు ఈత కోసం తుంగభద్ర నదిలో దూకారు. అయితే కాసేపటికే నీటి ప్రవాహంలో ఆమె కొట్టుకుపోయారు. రెండు రోజుల క్రితం స్నేహితులతో కలిసి ట్రిప్‌కు వెళ్లారు డాక్టర్ అనన్య రావు. హంపిలోని ఓ రిసార్ట్‌లో స్నేహితులతో కలిసి స్టే చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల తర్వాత తుంగభద్ర నదిని చూసేందుకు వెళ్లిన సమయంలో ఆ నదిలో ఈతకొట్టాలని వారు భావించారు. ఈ క్రమంలో డాక్టర్ అనన్య రావు 25 అడుగుల ఎత్తు నుంచి కిందకు దూకారు. కాసేపు స్విమ్మింగ్ చేశారు. అయితే కొద్దిసేపటికే మరోవైపు నుంచి అలలు రావడంతో నీటి ప్రవాహంలో డాక్టర్ కొట్టుకుపోయారు. ఈ విషయాన్ని గుర్తించిన స్నేహితులు ఆమెను కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తుంగభద్రలో అనన్యరావు దూకుతున్న దృశ్యాలను స్నేహితులు వీడియో తీశారు. రెండు నిమిషాల పాటు స్విమ్మింగ్ చేయగా.. ఆ సమయంలో వ్యతిరేక దిశలో అలలు రావడంతోనే లేడీ డాక్టర్ కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. స్థానికంగా ఉన్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు స్నేహితులు. వెంటనే వారు అక్కడకు చేరుకుని దాదాపు మూడు గంటల పాటు తుంగభద్ర నదిలో గాలింపు చర్యలు చేపట్టి ఎట్టకేలకు అనన్యరావు మృతదేహాన్ని బయటకు తీశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ డాక్టర్ కుమార్తె అనన్యరావు. ఆమె కూడా డాక్టర్ చదవు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో స్నేహితులతో కలిసి విహారయత్రకు వెళ్లిన అనన్యరావు ప్రాణాలు కోల్పోయింది. కుమార్తె మృతి సమాచారం తెలుసుకున్న అనన్యరావు తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# విద్యార్థి దశ నుంచే ఎబివిపిలో చురుకుగా రేఖాగుప్తా

- రెండుసార్లు ఓడినా..మూడోసారి గెలుపు..సిఎంగా ఛాన్స్
- అఫిడవిట్‌లో స్థిరచరాస్థులు 5కోట్లుగా చూపిన రేఖాగుప్తా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20( వెలుతురు ):



షాలిమర్ బాగ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తా ఢిల్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తాకు ఢిల్లీ సీఎం సీటు దక్కడంతో ఆమెకు బీజేపీ అధిష్ఠానం ప్రాధాన్యం ఇవ్వడంలో అనేక కారణాలు ఉన్నాయి. ఆమె విద్యార్థి దశ నుంచే ఎబివిపిలో చురుకుగా ఉండడం కూడా కారణం. అలాగే ఎన్నికల అఫిడవిట్‌లో రేఖా గుప్తా ప్రస్తావించిన అంశాలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. 2023–24 ఆర్థిక సంవత్సరంలో రేఖా గుప్తా చేతిలో నగదు 6 లక్షల 92 వేల 50 రూపాయలుగా ప్రకటించారు. ఆమె భర్త మనీష్ గుప్తా చేతిలో నగదు 97 లక్షల 33 వేల 570 రూపాయలు. ఆమె పేరు మీద ఉన్న స్థిరాస్తులు 2 కోట్ల 3 లక్షలు. చరాస్తులు కోటీ 25 లక్షలు. రేఖా గుప్తా భర్త మనీష్ గుప్తా స్థిరాస్తులు కోటీ 14 లక్షలు. చరాస్తులు 30 లక్షలు. మొత్తంగా తన కుటుంబ స్థిరాస్తి, చరాస్తుల విలువ రూ.5 కోట్ల 3 లక్షలుగా ఢిల్లీకి కాబోయే ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రకటించారు. రేఖా గుప్తా వృత్తిరీత్యా అడ్వకేట్. ఆమె భర్త మనీష్ గుప్తాకు కూడా సంఘంలో పేరుప్రతిష్టలు, పరపతి ఉన్నాయి. మనీష్ గుప్తా కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెన్సీ అసోసియేట్.. దీంతో పాటు ఆయనకు వ్యాపార సంస్థలు కూడా ఉన్నాయి. రేఖా గుప్తాకు ఇద్దరు సంతానం. కొడుకు పేరు నికుంజ్ గుప్తా. ప్రస్తుతం చదువుకుంటున్నాడు. కూతురి పేరు హర్షితా గుప్తా. తండ్రి వ్యాపారాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. రేఖా గుప్తా హర్యానాలోని జింద్ జిల్లాలోని నందగఢ్ గ్రామంలో 1974 జూలై 19 జన్మించారు. ఆమె తండ్రి బ్యాంకు అధికారిగా పనిచేశారు. రేఖా గుప్తా రెండేండ్ల వయసు ఉండగా 1976లో వారి కుటుంబం ఢిల్లీకి వలస వచ్చింది. ఢిల్లీ యూనివర్సిటీలో చదివేటప్పుడే రేఖా గుప్తా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో చేరారు. 2004 నుంచి 2006 వరకు భారతీయ జనతా యువ మోర్చా లో చేరి ఢిల్లీ యూనిట్‌లో కార్యదర్శిగా పనిచేసి జాతీయ కార్యదర్శిగా నియమితులయ్యారు. 2007లో కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2009 వరకు ఎమ్ సీడీలో మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి కమిటీ అధ్యక్షురాలిగా పనిచేశారు. ఢిల్లీ బీజేపీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, పార్టీ జాతీయ కార్యనిర్వాహక సభ్యురాలు సహా అనేక కీలక పదవులను నిర్వహించారు. 2015, 2020లో ఢిల్లీ ఎన్నికలలో షాలిమార్ బాగ్ స్థానానికి పోటీ చేశారు. కానీ రెండు సార్లు ఆప్ అభ్యర్థి బందన కుమారి చేతిలో ఓడిపోయారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ మళ్లీ షాలిమార్ బాగ్ నుంచి పోటీ చేశారు. ఆప్ అభ్యర్థి బందన కుమారిని 29 వేల ఓట్ల తేడాతో ఓడించి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

# మొద్దు నిద్రవీడి కృష్ణా జలాల దోపిడీని అడ్డుకోండి

- చేతకాకపోతే చెప్పండి.. మేము చేస్తాం
- బీఆర్ఎస్ పొలాలకు నీళ్లు పారిస్తే.. కాంగ్రెస్ నీల్లు నములుతుంది : మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):




కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి, ఆంధ్రప్రదేశ్ చేస్తున్న జల దోపిడీని అడ్డుకోవాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రేవంత్ సర్కారుకి చేతకాకపోతే మేము వస్తాం.. ఢిల్లీకి పోదాం. ధర్నా చేద్దాం.. పదండి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సాగు, తాగు నీటి ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. సోయి లేని ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ఎంత నష్టం జరుగుతుందో అర్థం అవుతోంది. నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీళ్లు నములుతున్నారు. బీఆర్ఎస్ తెలంగాణ భూములకు నీరు పారిస్తే కాంగ్రెస్ నీళ్లు నములుతోంది. సాగర్ కుడి కాల్వ నుంచి రోజూ పది వేల క్యూసెక్కులు మూడు నెలలుగా పోతున్నా పట్టించుకోవడం లేదు. తాత్కాలిక వాటా అయినా 512 టీఎంసీలకు మించి 657 టీఎంసీలు తీసుకుపోయింది. 25 రోజుల్లోనే 65 టీఎంసీల నీటిని తరలించారు. తెలంగాణ నీటి ప్రయోజనాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టవా? ప్రభుత్వ నిర్లక్ష్యం తెలంగాణకు పెనుశాపంగా మారింది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ కేంద్ర బలగాల చేతిలో ఉన్నప్పటికీ కేంద్రం అనుమతి లేకుండా ఏపీ ఇష్టారీతిన నీటిని తరలించుకుపోతోంది. కేంద్రాన్ని అడిగే ధైర్యం లేదు, చంద్రబాబును అడిగే దమ్ము లేదు. ప్రతిపక్షాలను బాగా విమర్శిస్తారు కానీ, కేంద్రాన్ని అడిగే పరిస్థితి లేదు. శ్రీశైలం, సాగర్ నీటిని తరలించుకుపోతుంటే కనీసం స్పందించడం లేదు. 1015 టీఎంసీల నీరు కృష్ణాలో ఈ ఏడాది వచ్చింది. ఏపీకి కేవలం 9 టీఎంసీల హక్కు మాత్రం ఉంది. ఇవాళ కూడా ఏపీకి నీరు తరలిస్తూనే ఉన్నారు. 220 టీఎంసీలు మాత్రమే తెలంగాణ వాడుకుంది. ఇంకా 123 టీఎంసీలు రావాలి. తెలంగాణ ఇప్పటికే నష్టపోయింది. ఇప్పటికైనా కళ్లు తెరవాలి అని హరీశ్‌రావు సూచించారు. యాసంగి పంట కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇస్తారో ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చింది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు ఏసుకున్నారు, సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా చాలా జిల్లాల తాగునీటి అవసరాలు ఉన్నాయి. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి ఏపీకి నీరు ఆపేలా చూడండి. కృష్ణా బోర్డు కార్యాలయం ముందు, ఢిల్లీలో ధర్నా చేద్దాం.. మేమూ వస్తాం. సాగర్ కుడి కాల్వ, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు నుంచి నీరు వెళ్లకుండా అడ్డుకోవాలి. నీటి తరలింపు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది కాబట్టే ఏపీ ఇష్టం వచ్చినట్లు నీటిని తరలించుకుపోతోంది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు

# హత్యా రాజకీయాలు కాంగ్రెస్‌కే అలవాటు

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మతి భ్రమించింది
- బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు - గండ్రా వెంకటరమణారెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):



హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకే అలవాటు.. బీఆర్ఎస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు అని మాజీ ఎమ్మెల్యే గండ్రా వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో గండ్రా వెంకటరమణారెడ్డి మీడియాతో మాట్లాడారు. భూపాలపల్లిలో రాజలింగ మూర్తి హత్యను బీఆర్ఎస్ మాజీ శాసన సభ్యుడిగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హత్య తర్వాత కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతోందని అన్నారు. ఈ హత్యను బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, హరీశ్‌రావుకు ఆపాదించాలని కాంగ్రెస్ శతవిధాల ప్రయత్నించడం దుర్మార్గమని పేర్కొన్నారు. స్థానిక భూవివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగిందని ఎఫ్ఐఆర్ కూడా నమోదైందని వివరించారు. కొందరి ఒత్తిడితో రాజలింగ మూర్తి భార్య నాపై ఆరోపణలు చేస్తున్నారని అని వెంకట రమణారెడ్డి తెలిపారు. ఈ హత్యపై సీబీఐ, సీఐడీ విచారణను కాంగ్రెస్ నేతలు కోరుతున్నామన్నారు. ఎలాంటి విచారణ చేసుకున్నా మాకు అభ్యంతరం లేదని తేల్చిచెప్పారు. మేడిగడ్డపై రాజలింగమూర్తి కోర్టులో కేసు వేశారని.. దాన్ని న్యాయపరంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. మృతుడిపై భూ వివాదాల ఆరోపణలు ఉన్నాయి.. రౌడీ షీట్ కూడా ఉందన్నారు. బీఆర్ఎస్‌పై, నాపై ఆరోపణలు చేయడం ద్వారా విచారణను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. హత్యలో అరెస్టయిన వ్యక్తుల పేర్లతో రాజలింగ మూర్తి పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి మతి భ్రమించిందని తెలిపారు. బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. అని మాజీ ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి అలవాటు.. బీఆర్ఎస్ హత్యారాజకీయాలను ప్రోత్సహించదు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై కూడా కోమటిరెడ్డి నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌ను హత్య చేశారని ఆరోపించారు. వేముల వీరేశం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. కోమటిరెడ్డి పూటకో మాట మాట్లాడతారు.. ఆయన నోటికి మొక్కాలి. పోలీసులు నిస్పాక్షిక విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షలు పడేలా చేయాలని ఆయన కోరారు.

# తెలంగాణలో రంజాన్ రచ్చ




హైదరాబాద్, ఫిబ్రవరి 20, ( వెలుతురు)

తెలంగాణ రాజకీయాల్లో పూర్తిస్థాయిలో మార్పులు కనిపిస్తున్నాయి. మతం హైలెట్ అవుతోంది. అదే పనిగా కుల, మతాలను వాడేసుకుంటున్నారు మూడు పార్టీల నేతలు. తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు గంటపాటు వెసులుబాటు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై బీజేపీ రచ్చ ప్రారంభించింది. నిన్నటి వరకు బీసీ కుల గణనలో ముస్లిం బీసీలు అని పేర్కొడంపై బీజేపీ నేతలు మండిపడ్డారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అయితే బీసీ ముస్లింలు ఏంటి అని, తొలగించాలని డిమాండ్ చేశారు. దానిని తొలగిస్తే బీసీ రిజర్వేషన్ల పెంపు విషయం ఆలోచిస్తామని తెలిపారు. ఇక తాజాగా రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు వెసులుబాటుపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అవకాశం హిందువులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నిస్తోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ సడలింపు విధానం మొదలు పెట్టింది. పదేళ్లు కొనసాగించింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా పాత ఉత్తర్వులనే ఇచ్చింది. వారు స్పెసిఫిక్‌గా ఆ సమయంలో ప్రార్థనలకు వెళ్లాలి కాబట్టి అవకాశం కల్పిస్తున్నారు. గతంలో ఎవరూ అభ్యంతరం తెలుపలేదు. కానీ ఈసారి బీజేపీ దీనిని తప్పుపడుతోంది. ప్రభుత్వం తీరుపై విమర్శలు చేస్తోంది. అలాంటి ఛాన్స ఇవ్వడం కరెక్ట్ కాందటున్నారు ఆ పార్టీ నేతలు. ముస్లింలకు అవకాశం ఇస్తే మీకేం ఇబ్బంది అంటున్నారని, హిందువులకు ఇవ్వలేదు కదా అంటున్నారు. ఇక్కడే అసలు రాజకీయం మొదలైంది.బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలకు అధికార కాంగ్రెస్ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హిందువుల పండుగలకు కూడా అవసరమైనప్పుడు వెసులుబాటు ఇస్తున్నామని చెబుతోంది. అయినా బీజేపీ హిందువులకు ఇవ్వడం లేదని గట్టిగా వాయిస్ వినిపిస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ఛామల కిరణ్‌కుమార్‌రెడ్డి వివరణ ఇవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. దీంతో చర్చను మరింత పెంచింది. అయితే కాంగ్రెస్ వివరణ ఇచ్చుకునే తీరు ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.ముస్లింలకు వెసులుబాటు కల్పించడం కొత్తేమీ కాదు. కానీ బీజేపీ నేతలు కలిసివచ్చే అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. వచ్చే ఎన్నికలనాటికి బీజేపీ కాంగ్రెస్ మధ్యే పోటీ ఉండాలని బీజేపీ భావిస్తోంది. అప్పటి వరకు బీఆర్ఎస్‌ను బలహీనపర్చాలని రెండు జాతీయ పార్టీలు పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే రెండు పార్టీలు వీలు దొరికినప్పుడల్లా.. బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నాయి.

cinema

# అల్లుఅర్జున్‌కు మరో ఘనత

## ఏకంగా హాలీవుడ్ కవర్ పేజీలో బన్నీ ఫొటో

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున 'పుష్ప' చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. సుకుమార్ దర్శకత్వం మాస్ మసాలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హాలీవుడ్‌ను సైతం ఆకర్షించింది. తెలుగు సినిమాకు ఉత్తమ నటుడిగా నేషనల్ అవార్డు తీసుకొచ్చిన బన్నీ ఇప్పుడు మరో ఘనతను తన సొంతం చేసుకున్నారు. ప్రముఖ సినిమా మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్' ఇప్పుడు 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' పేరుతో భారత్‌లోనూ అడుగుపెట్టేసింది. ఈ మ్యాగజైన్ తొలి సంచిక అల్లు అర్జున్ ఫొటోతో రానుంది. తాజాగా ఈ కవర్ పేజ్ ఫొటో షూట్‌ను నిర్వహించారు. ఆ బీటీఎస్ ప్రోమో వీడియోను తాజాగా షేర్ చేశారు. అందులో అల్లు అర్జున్ పంచుకున్న కొన్ని విషయాలను చూపించారు. 'సినిమాకు హద్దులు లేవని నిరూపించిన స్టార్ అల్లు అర్జున్: ది రూల్'' పేరుతో ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియాలో ఇంటర్వ్యూ రానుంది. ఇందులో అల్లు అర్జున్ ఇప్పటివరకు సాధించిన విజయాలను వివరించనున్నారు. 'పుష్ప 2' విజయంపై ఆసక్తికర వివరాలు పంచుకున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ చెప్పిన కొన్ని విషయాలు..''ఇండియన్ బాక్సాఫీస్ వద్ద నటుడిగా గుర్తింపు తెచ్చుకున్నాను. నా జీవితంలో లభించిన అతిపెద్ద అవకాశం ఇదే అని భావిస్తున్నా. బలం, ఆత్మవిశ్వాసం అనేవి మనసులో ఉంటాయి. వాటిని ఎవరూ తీసేయలేరు. ప్రతి మనిషికి కొన్ని లక్షణాలు పుట్టుకతో వస్తాయి. ఇది అలాంటిదే. విజయం తర్వాత కూడా వినయంగా ఉండటం చాలా ముఖ్యం. జీవితంలో సక్సెస్ అయిన తర్వాత కూడా ఎలాంటి గర్వం లేని చాలా మందిని నేను చూశా. అది వారి వ్యక్తిత్వం మీద ఆధారపడి ఉంటుంది. ఇకపోతే నేను 100 శాతం సామాన్యుడిని. సినిమా చూస్తున్నప్పుడు కూడా ఇదే భావనతో ఉంటాను. అలాగే విరామ సమయంలో కేవలం విశ్రాంతి మాత్రమే తీసుకుంటాను. ఏమీ చేయకుండా ఉండటమే నాకిష్టం. కనీసం పుస్తకం కూడా చదవను" అని ఆ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ వివరించారు. ఈ ఇంటర్వ్యూలో బన్నీ ఇంకేం చెప్పుకొచ్చాడా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# మూడు రోజులు ఎవరితోనూ నో కంటాక్ట్ - సమంత

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సమంత.. తనకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంటుంటారు. తాజాగా సామ్ పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. సోషల్ మీడియా రాజ్యమేలుతున్న రోజుల్లో, ప్రతి ఐదు నిమిషాల్లో రెండు నిమిషాలు ఫోన్‌కే కేటాయిస్తున్న సమయంలో మూడు రోజులపాటు ఫోన్‌కు దూరంగా ఉన్నట్లు ఆమె చెప్పారు. ఆ అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. "మూడు రోజులు సైలెంట్‌గా ఉన్నాను. ఫోన్ లేదు. ఎవరితో కమ్యూనికేషన్ లేదు. నాతో నేను మాత్రమే ఉన్నాను. మనతో మనం ఒంటరిగా ఉండడం కష్టమైన విషయాల్లో ఒకటి. అతి భయంకరమైనది. కానీ, ఇలా మౌనంగా ఉండడాన్ని నేను ఇష్టపడతాను. మిలియన్ సార్లు ఇలా ఒంటరిగా గడపమని చెప్పినా ఉంటాను. మీరు కూడా ఇలా ఉండటానికి ప్రయత్నించండి" అంటూ సూచనలిచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఈ విషయం నెట్టింట వైరల్ అవుతోంది. జీవితంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న సమంత ప్రస్తుతం ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధ పెట్టినట్లు ఈ పోస్ట్ ద్వారా తెలుస్తోంది. ఇక సమంత సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె దృష్టి కథానాయికగా ప్రాధాన్యం ఉన్న చిత్రాలపై ఉంది. మరోవైపు ఓటీటీ వేదికగా భిన్నమైన కథలతో సత్తా చాటుతున్నారు. వరుణ్ ధావన్‌తో ఆమె నటించిన 'సిటడెల్ : హనీ బన్నీ' ప్రేక్షకులను అలరించింది. అయితే గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ కాగా అడుగు దూరంలో అవార్డ్ మిస్ అయింది. తాజాగా ఈ వెబ్‌సిరీస్‌కు ఐకానిక్ గోల్డ్ అవార్డ్ లభించింది. ఉత్తమ వెబ్‌సిరీస్‌గా అవార్డు గెలుచుకుంది. ఈ విషయాన్ని సామ్ ఇన్‌స్టా వేదికగా తెలిపింది. ప్రస్తుతం 'రక్త్‌బ్రహ్మాండ్'తో బిజీగా ఉన్నారు సామ్. ది బ్లడీ కింగ్‌డమ్ అనేది ఉపశీర్షిక. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకుడు. ఇటీవలే ఈ షూటింగ్‌లో జాయిన్ అయినట్లు సమంత చెప్పారు.. 'మళ్లీ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశా' అంటూ పోస్ట్ పెట్టారు. ఆదిత్యరాయ్ కపూర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటి వరకు తెరపైకి రాని కథతో దీన్ని రూపొందిస్తున్నారు.





# పింక్ సినిమా సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా : కీర్తి కుల్హారి

పింక్' చిత్రంలో ఫాలక్ అలీ పాత్రలో నటించి ప్రేక్షకులకు చేరువయ్యారు నటి కీర్తి కుల్హారి. ఆ సినిమా సమయంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. షూటింగ్, ప్రమోషన్స్‌లో ఎవరూ తనకు సరైన విలువ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమితాబ్ బచ్చన్ తర్వాత ఆ సినిమాలో విశేషమైన ఆదరణను సొంతం చేసుకున్న వ్యక్తి తాప్సీ మాత్రమేనని అన్నారు. " ఇండస్ట్రీలో చిన్నా, పెద్దా తేడాలు ఉండవని నటీనటులందరినీ ఒకేలా చూస్తారనే అభిప్రాయం నాది. గతంలో నేను వర్క్ చేసిన సినిమాల్లో అలాంటి బేధాభిప్రాయాలు ఎక్కడా చూడలేదు. ఆ సినిమా సెట్స్‌లో అందరూ కలసికట్టుగా ఉండేవాళ్లం. 'పింక్' చిత్రం చిత్రీకరణ సమయంలో నేను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. ఇండస్ట్రీలో పరిస్థితులు ఎలా ఉంటాయో అప్పుడే అర్థం చేసుకున్నా. సినిమా ట్రైలర్ విడుదలైనప్పుడు చూసి ఎంతో బాధపడ్డా. ఎందుకంటే, అందులో మొత్తం సీన్స్ అమితాబ్, తాప్సీవే ఉన్నాయి. సినిమా కోసం నేను ఎంతలా వర్క్ చేశానో తెలుసని నాకు నేను సర్దిచెప్పుకున్నా.

# ఆసక్తిరేపుతున్న ఓదెల-2

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం ఓదెల 2. సంపత్ నంది ప్రొడక్షన్ హౌజ్ నుంచి వస్తోన్న ఈ చిత్రానికి అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ ఇప్పటికే నెట్టింట పోస్టర్లు వైరల్ అవుతున్నాయని తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్‌ను షేర్ చేశారు మేకర్స్. ఈ సినిమా ఖాతాలో అరుదైన ఫీట్ చేరనుంది. ఓదెల 2 టీజర్‌ను ప్రయాగ్‌రాజ్‌లోని మహాకుంభ్ మేళాలో ఫిబ్రవరి 22న లాంచ్ చేయనున్నారు. ప్రఖ్యాత పుణ్యక్షేత్రంలో టీజర్ లాంచ్ చేసుకోబోతున్న తొలి ఇండియన్ సినిమాగా చరిత్రలో నిలిచిపోనుంది. ఈ లాంచ్ ఈవెంట్‌కు చిత్రయూనిట్, మేకర్స్ హాజరుకానున్నారు. మొత్తానికి దేశమంతా మహాకుంభ్ మేళావైపు చూస్తున్న నేపథ్యంలో అక్కడే టీజర్ లాంచ్ సినిమాపై అందరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటోంది. ఈ చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 కోసం తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్.





# దాదాపు పూర్తయిన వార్-2 షూటింగ్

### ఆగస్టు 25న ప్రేక్షకుల ముందుకు..

బాలీవుడ్ కథానాయకుడు హృతిక్ రోషన్ , టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రానున్న ఈ స్పై థ్రిల్లర్ ఇది. ఈ చిత్రానికి రైటర్ గా పని చేస్తున్న అబ్బాస్ ఓ అప్‌డేట్ ఇచ్చారు. "వార్ 2' షూటింగ్ దాదాపు పూర్తయింది. ఆగస్టు 25న విడుదలయ్యే అవకాశం ఉంది. ఆరోజు హృతిక్ రోషన్, ఎన్టీఆర్‌లను థియేటర్‌లో కలుద్దాం. 'వార్ 2'లో డైలాగులన్నీ నేనే రాశాను. అందరికి నచ్చేలా ఉంటాయి. షారుక్‌ఖాన్, సిద్ధార్థ్ ఆనంద్‌ల కాంబోలో ఓ సినిమా ప్రారంభం కానుంది. 'పఠాన్ 2' కూడా సిద్ధమవుతోంది. ఈ రెండు సినిమాలకు రచయితగా వర్క్ చేస్తున్నాను. " అని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అబ్బాస్ తెలిపారు. హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా తెరకెక్కిన చిత్రం 'వార్'. ఈ స్పై థ్రిల్లర్ సూపర్‌హిట్ కావడంతోపాటు భారీ వసూళ్లు రాబట్టింది. సినిమాపై అంచనాలు ఉండటంతో దీనికి సీక్వెల్‌గా 'వార్2' తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. గతంలో సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, షారుక్‌ఖాన్‌లు ఏజెంట్ పాత్రల్లో నటించి మంచి విజయాన్ని అందుకున్నారు. వీటన్నింటికంటే భిన్నంగా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఎన్టీఆర్ ఓ షెడ్యూల్ చేసి వచ్చారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత తారక్ ప్రశాంత్ నీల్ చిత్రం షూటింగ్‌లో పాల్గొనున్నారు.





# రామ్‌చరణ్‌తో నటించనున్న రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న పేరు దేశవ్యాప్తంగా మార్మోగిపోతున్నది. 'పుష్ప–2'తో గత ఏడాది పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ హిట్‌ను సొంతం చేసుకున్న ఈ సొగసరి తాజాగా 'ఛావా' సినిమాతో మరో సూపర్‌హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. 'ఛావా' సినిమాలో ఈ భామ అభినయానికి సర్వత్రా ప్రశంసలు దక్కుతున్నాయి. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక మందన్న తాజాగా తెలుగులో మరో భారీ ప్రాజెక్ట్‌కు అంగీకరించిందని వార్తలొస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ప్రస్తుతం రామ్‌చరణ్ ఓ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్న విషయం తెలిసిందే. బుచ్చిబాబు సానా దర్శకుడు. ఈ సినిమా తర్వాత సుకుమార్ దర్శకత్వంలో నటించనున్నారు రామ్‌చరణ్. 'రంగస్థలం' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానులు భారీ అంచనాల్ని పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌పై దృష్టి పెట్టారు దర్శకుడు సుకుమార్. గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరువయ్యేలా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని చెబుతున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్న ఎంపిక చేసే ఆలోచనలో చిత్రబృందం ఉందని తెలిసింది. చరణ్, రష్మిక మందన్న ఇప్పటివరకూ కలిసి నటించలేదు. దీంతో వీరిద్దరి జోడీ కొత్తగా ఉంటుందనే ఆలోచనలో దర్శకుడు సుకుమార్ ఉన్నారని అంటున్నారు. అయితే ఈ సినిమా పట్టాలెక్కడానికి ఇంకా చాలా సమయం ఉండటంతో కథానాయిక విషయంలో లెక్కలు మారే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. ఎక్కువ శాతం రష్మికకే అవకాశాలున్నాయని ఫిల్మ్ సర్కిల్స్‌లో టాక్ నడుస్తున్నది.

## ఉపాధిహామీ పనుల్లో నిర్లక్ష్యం

- ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్‌కు ఆదేశం
- టీబి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్న కలెక్టర్



**విజయవాడ,ఫిబ్రవరి20( వెలుతురు ):**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన వీరుళ్లపాడు మండలం, గూడెం మాధవరం ఫీల్డ్ అసిస్టెంట్ మన్నే సుధీర్ సస్పెన్షన్‌కు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశాలిచ్చారు. గ్రామంలో వేతనదారులకు పనులు కల్పించడంలోనూ సగటు వేతనం విషయంలో జిల్లాలోనే అట్టడుగు స్థానంలో నిలిచినందున చర్యలు తీసుకున్నారు. అలాగే ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విధులకు, సమావేశాలకు హాజరుకానందున క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెన్షన్ ఆదేశాలిచ్చారు. ఈ విషయమై సుధీర్‌కు నోటీసులు కూడా జారీఅయ్యాయి. ఇదిలావుంటే జిల్లాలో క్షయను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కలిసికట్టుగా అడుగేయాల్సిన అవసరముందని.. ఈ దిశగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఎన్‌టీఈపీ కింద చేపడుతున్న టీబీ నియంత్రణ కార్యక్రమాలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స, ఉచిత మందుల పంపిణీ, నిక్షయ్ పోషణ్ యోజన తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో టీబీ నిర్మూలన కూడా ప్రధానమైందని, ముఖ్యంగా వల్నరబుల్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 2018లో ఏర్పడిన జిల్లాస్థాయి టీబీ ఫోరం కమిటీ ఏడాదికి రెండుసార్లు సమావేశ మవుతోందని.. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 10 టీబీ యూనిట్ల ద్వారా ఎన్‌టీఈపీ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. క్షయను తొలిదశలోనే గుర్తించడం వల్ల మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందని, ఈ నేపథ్యంలో స్క్రీనింగ్‌కు చర్యలు తీసుకోవడంతో పాటు వ్యాధి ఒకరినుంచి మరొకరికి వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. టీబీ ఛాంపియన్ల సహకారంతోనూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోగికి చికిత్స సమయంలో నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా ప్రతినెలా రూ. వెయ్యి డీబీటీ ద్వారా అందించడం జరుగుతోందని.. ఇలాంటి ప్రభుత్వ మద్దతుతో పాటు మిగిలిన వారుకూడా నిక్షయ్ మిత్రలుగా ముందుకొచ్చి రోగులకు పోషకాహార బాస్కెట్లు అందించడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటికే పలు స్వచ్ఛంద సంస్థలు, కంపెనీలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయన్నారు. ప్రైవేటు ప్రాక్టీషనర్లు, ల్యాబ్స్, కెమిస్ట్లు తదితరులు టీబీ కేసులపై ప్రభుత్వానికి సమాచారమిచ్చేలా పటిష్ట పర్యవేక్షణ అవసరమన్నారు. నియంత్రణలో వినూత్న చర్యలు చేపట్టే దిశగా స్థానిక సంస్థలను ప్రోత్సహించేందుకు టీబీ ముక్త్ పంచాయతీ కార్యక్రమాన్ని కూడా అమలుచేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈకార్యక్రమంలో భాగంగా గుణదలకు చెందిన ఓ టీబీ ఛాంపియన్ వ్యాధిని జయించిన ఉదంతాన్ని వివరించారు.

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా

- ఎంపిక చేసిన బిజెపి అగ్ర నాయకత్వం


**న్యూఢిల్లీ,ఫిబ్రవరి20( వెలుతురు ):**




దేశ రాజధాని దిల్లీలో భాజపా ప్రభుత్వం కొలువుదీరగా, అసెంబ్లీ స్పీకర్‌గా రోహిణి నియోజకవర్గం నుంచి గెలిచిన విజేందర్ గుప్తా ను పార్టీ ఎంపిక చేసింది. దిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా పార్టీ తనను ఎంపిక చేయడంపై విజేందర్ గుప్తా హర్షం వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. దాదాపు 10 ఏళ్ల క్రితం అసెంబ్లీ నుంచి ఆయన బహిష్కరణకు గురయ్యారు. తాజాగా ఆయన అదే సభకు స్పీకర్‌గా ఎంపిక కావడం గమనార్హం. 2015లో దిల్లీ అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే ఆల్కాలంబాపై మరో ఎమ్మెల్యే ఓపీ శర్మ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో ఒక్కసారిగా ఆందోళనలు చెలరేగాయి. ఇందులో పాల్గొన్న భాజపా ఎమ్మెల్యే అయిన విజేందర్ గుప్తాను అప్పటి స్పీకర్ ఆరోజు సాయంత్రం 4 గంటల వరకు సభ నుంచి బహిష్కరించారు. అయితే బయటకు వెళ్లేందుకు ఆయన నిరాకరించడంతో.. మార్షల్స్ గుప్తాను భుజాలపై ఎత్తుకొని అసెంబ్లీ నుంచి బయటకు తీసుకెళ్లారు. తాజాగా దీనికి సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఇదిలాఉంటే.. రామ్‌లీలా మైదానంలో గురువారం వేల మంది ప్రజల సమక్షంలో దిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తోపాటు ఎన్డీయే నేతలు, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు హాజరయ్యారు. భాజపా పాలిస్తున్న 14 రాష్ట్రాల్లో ఎక్కడా మహిళా ముఖ్యమంత్రి లేకపోవడంతో పార్టీ అధిష్ఠానం రేఖాగుప్తా వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

## సికింద్రాబాద్ నుంచి కాగజ్‌నగర్ వెళ్లే రైలు రద్దు

- ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు




**హైదరాబాద్,ఫిబ్రవరి20( వెలుతురు ):**
సికింద్రాబాద్ నుంచి పలు ప్రాంతాలకు వెళ్లే పలు రైళ్లు రద్దు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భాగ్యనగర్ (సికింద్రాబాద్ నుంచి కాగజ్‌నగర్), దానాపూర్ (సికింద్రాబాద్ నుంచి బిహార్) ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు మరో రెండు రైళ్లు రద్దయ్యాయి. అయితే రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు టికెట్ రద్దు చేసుకునేందుకు ఆశాఖ అధికారులు అవకాశం కల్పించారు. కాని రిజర్వేషన్ కౌంటర్ ఎక్కడ ఉందో తెలియక ప్రయాణికులు సికింద్రాబాద్ కేంద్రీయ రిజర్వేషన్ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ కౌంటర్‌లో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగి స్పందిస్తూ, రైళు రద్దు చేశామని ఆ విషయాన్ని అనౌన్స్‌మెంట్ చేశామన్నారు. ఆపై రిజర్వేషన్ టికెట్ల రద్దుకు ప్రత్యేక కౌంటర్ సైతం ఏర్పాటు చేశామన్నారు. అయితే కొందరే స్పందించారని తెలిపారు. ఈ రైళ్లు రద్దుకు గల కారణాలు ఏమిటి? అనే వివరాలు తమకు తెలియదని ప్రయాణికులు చెప్పారు.

# మిర్చి ధర ఎందుకు పడిపోయింది

**గుంటూరు, ఫిబ్రవరి 20, (వెలుతురు)**



ధరల చదరంగంలో మిర్చి రైతులు నిలువునా దగా పడ్డారు. కాచుకొని కూర్చున్న వ్యాపారులు.. అదును చూసి దెబ్బకొట్టారు. నిరుడు ఇదే సీజన్‌లో క్వింటాకు రూ.22 వేల చొప్పున వెచ్చించిన ఖరీదుదారులు.. ఈ ఏడాది సీజన్ నాటికి ధరలను అమాంతం తగ్గించారు. ఖరీదుదారుల వ్యూహానికి ధరలు నేలచూపులు చూస్తుండడంతో ఎర్ర బంగారం రైతులు బోరుమంటున్నారు. నిరుడు క్వింటా మిర్చిని రూ.22 వేల నుంచి రూ.23 వేల మధ్య కొనుగోలు చేయడంతో అన్నదాతలు ఈ పంట సాగుకు ఆశలు పెంచుకున్నారు. ఈ ధర మరికొంత పెరుగుతుందేమోనని కొందరు రైతులు కోల్డ్ స్టోరేజీల్లో భద్రపర్చుకున్నారు. ఇప్పుడు ధరలు దారుణంగా తగ్గడంతో నెత్తీనోరూ బాదుకుంటున్నారుగత సీజన్ వరకు మిర్చి ధర 21వేలకు పైగా పలికింది. అయితే.. సడెన్‌గా 13 వేలకు పడిపోవడం రైతులకు షాకిచ్చింది. అంతేకాదు క్వాలిటీ లేదంటూ కొన్ని చోట్ల తొలి కోత కాయ కూడా 10 వేలు నుంచి 12 వేలకే అడుగుతున్నారు. దాంతో మహమ్మారి తెగుళ్ల నుంచి పంటను కాపాడుకున్న మిర్చి రైతులు లబోదిబోమంటున్నారు. ధర పతనంతో ఆందోళనలకు దిగారు. ఈ క్రమంలోనే.. వైసీపీ అధినేత జగన్.. గుంటూరు మిర్చి యార్డ్‌ను సందర్శించడం కాకరేపింది. మిర్చి రైతులను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరాకు సుమారుగా రూ.లక్ష పైగా పెట్టుబడి పెట్టారు. స్థానికంగా కూలీల కొరత ఏర్పడటంతో ఇతర రాష్ట్రాల నుంచి వాహనాల్లో కూలీలను తెప్పించుకొని మరీ మర్చి పంటలు కోశారు. మిర్చి తోటల వద్ద కూలీలకు అన్ని సౌకర్యాలూ కల్పించారు. ఇలా మిర్చి కోతలకే ఎకరానికి సుమారు రూ.30 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. కానీ.. ఇంతలా శ్రమించి మిర్చిని కోసి మార్కెట్‌కు తీసుకెళ్తే ధరలు మాత్రం దారుణంగా పతనమై కన్పిస్తున్నాయి. నాణ్యతను బట్టి బహిరంగ మార్కెట్లో క్వింటా మిర్చి ధర రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు మాత్రమే పలుకుతోంది. దీంతో మిర్చి రైతుకు కంటతడి తప్ప మరేమీ లేకుండా పోతోంది. మరుసటి ఏడాది వరకూ కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉంచుదామంటే ఇప్పుడు పెట్టుబడులు పూడే మార్గం కన్పించడం లేదు. పైగా నిరుటి అనుభవం దృష్ట్యా అప్పటి ధర ఎలా ఉంటుందోనన్న అనుమానాలు వెంటాడుతున్నాయి. దీంతో కొందరు రైతులు ఇదే ధరలకు తెగనమ్ముకుంటుండగా.. మరికొందరు రైతులు మాత్రం తమ పంటను కల్లాల్లోనే నిల్వ ఉంచుకొని ధరల పెరుగుదల కోసం ఎదురుచూస్తున్నారు.ఈ సందర్భంగా.. మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జగన్. 13వేల ధరతో మిరప రైతులకు పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే పంటలకు మద్దతు ధరలు కల్పించాలని.. లేనిపక్షంలో రైతుల తరపున పోరాటాలకు దిగుతామని జగన్ హెచ్చరించారుఇక.. రైతుల ఆందోళనలతో మిర్చి ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. మిర్చి రైతులను ఆదుకోవాలంటూ కేంద్రానికి లేఖ రాశారు. ధరల స్థిరీకరణ నిధి కింద రేటు పెంచాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా ఏపీలో మిర్చి పంటలు దెబ్బతిన్నాయని.. మిర్చి రైతుల సమస్యను ప్రత్యేక కేసుగా గుర్తించాలని కేంద్రాన్ని కోరారు. అలాగే.. ఢిల్లీ పర్యటనలో మిర్చి రైతుల ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.మరోవైపు.. మిర్చి రైతుల విషయంలో జగన్ కామెంట్స్‌పై ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రియాక్ట్ అయ్యారు. జగన్ తీరు కరెక్ట్ కాదని.. మిర్చికి మద్దతు ధర పెడితే అంతకుమించి రేటు పలకదని గుర్తుంచుకోవాలన్నారు. మిర్చి రైతుకు ఎక్కువ మేలు చేయాలనేదే తమ ప్రయత్నమని.. కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నామని అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఏపీలో హాట్ పాలిటిక్స్...

**విజయవాడ, ఫిబ్రవరి 20, ( వెలుతురు)**



ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు. మంగళవారం జైల్లో వంశీని పరామర్శించారు. బుధవారం గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్లారు. అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన... ఆంధ్రప్రదేశ్‌లో రైతులు సంతోషంగా లేరని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం జరగడం లేదని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని ధ్వజమెత్తారు. వైయస్‌ఆర్‌సీపీ హయాంలో రైతులకోసం ప్రవేశపెట్టిన సంస్కరణలన్నీ కనపడకుండా పోయాయి. గ్రామాల్లో ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మా ప్రభుత్వ హయాంలో ఇతర పంట కొనుగోళ్లకు రూ.7,000 కోట్లు ఖర్చు చేసి ప్రతి రైతునూ ఆదుకున్నాం. నేడు కల్తీ విత్తనాలు, ఎరువులు బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి.... కొత్తప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడి సాయం రావడం లేదని, సున్నా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయారని జగన్ మండిపడ్డారు. కల్తీ విత్తనాలు సరఫరా ప్రభుత్వమే చేస్తోందని ఆరోపించారు. మిర్చి రైతుల కష్టాలు చంద్రబాబుకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రైతులకు అండగా వైసీపీ పోరుబాట పడుతుందన్నారు జగన్. టూర్ తర్వాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన జగన్ కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో మొన్నటి వరకు ధాన్యం రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడు మిర్చి రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. చంద్రబాబు వచ్చినప్పటి నుంచి రైతులను పట్టి పీడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో క్వింటా ధర రూ.21-27 వేలు పలికిందని ఇప్పుడు రూ.8-11వేలకు పడిపోయిందన్నారు. ఈ ఏడాది తెగుళ్లు కారణంగా మిర్చి పంట దిగుబడి పడిపోయిందని ఎకరాకు పది క్వింటాళ్లకు మించి రాలేదన్నారు. కౌలు రైతు పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ముఖ్యంగా కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లా రైతులు మరిన్ని ఇబ్బందు పడతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. దీనిపై రివ్యూ కూడా చేయలేదన్నారు. రైతులకు సాయం చేయకపోగా తాము తీసుకొచ్చిన విప్లవాత్మక పథకాలు కూడా మూల పడేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం ఘాటుగా రియాక్ట్ అయ్యింది. అధికారంలో ఉన్నప్పుడు కనీసం అడుగు బయట పెట్టని వ్యక్తి ఇప్పుడు ఏదో రాజకీయం చేయడానికి బయటకు వస్తున్నారని అన్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు. జగన్ చేసిన కామెంట్స్ చూస్తుంటే మానసికస్థితి సరిగా లేదని అర్థమవుతుందని ధ్వజమెత్తారు. జగన్ చెప్పే అబద్దాలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌కు పని లేకపోవడంతోనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయం కోసం జగన్ చేసిందేంటని ప్రశ్నించారు. దీనికి తోడు భారీగా బకాయిలు పెట్టి వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇద్దరీ ప్రజల పట్ల చిత్త శుద్ధి లేదని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఎన్నికల హామీలు అమలు చేసి ప్రజలను ఆదుకోవడం తెలియడం లేదని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా జగన్‌కు లేదని మండిపడ్డారు.

# ఎట్టకేలకు ప్రభల తీర్థానికి గుర్తింపు

**కాకినాడ, ఫిబ్రవరి 20, ( వెలుతురు ) :**



నాలుగు శతాబ్ధాల నాటి ఉత్సవమది. ఎన్నో తరాల నుంచి సంప్రదాయంగా కొనసాగిస్తోన్న మహొత్సవం. నేటికీ ఏ మాత్రం తగ్గని భక్తిపారవశ్యం. తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని ఏటా జరిగే తీర్థమహొత్సవం. అదే జగ్గన్నతోట ప్రభల తీర్థ మహొత్సవం. లక్షల మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే ఈ ప్రభల తీర్థమహొత్సవం ఎంతో ప్రత్యేకం. పచ్చని తివాచీ పరిచినట్లుగా ఉండే కోనసీమ నేలపై జరిగే ఈ వేడుక చూసేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు, పర్యాటకులు తరలి వస్తారు. అద్భుత ఘట్టం కోసం ఎదురు చూస్తు ఉంటారు. ఇప్పుడు ఈ ఉత్సవం రాష్ట్ర పండుగగా మారబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్మన్ పి.తేజస్వి ఈ మధ్య సమావేశమయ్యారు. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించాలని ఓ నివేదిక అందించారు. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి నుంచి సానుకూల స్పందన వచ్చినట్టు ఆమె తెలిపారు. దీనిపై కోనసీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అంబాజీపేట మండల పరిధిలోకి వచ్చే జగ్గన్నతోట కేవలం ఖాళీ కొబ్బరి తోట మాత్రమే. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని కనుమ రోజున జరిగే ఈ వేడుకకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. ఏకాశ రుద్రులుగా పిలిచే ప్రభలు అక్కడికి తరలిరాగా వారిని సమావేశపరిచి తిరిగి వెళ్లిపోవడమే ఈ తీర్థమహొత్సవంలోని ప్రధాన ఘట్టం. కేవలం తీర్థమహొత్సవం రోజునే అక్కడ ఇసుక వేస్తే రాలనంత మంది భక్తులు తరలి వస్తారు. ఇది నాలుగు శతాబ్ధాలుగా జరుగుతుండగా ఇక్కడికి తీసుకువచ్చే ప్రభలను భుజాలపై మోసుకురావడం, పంటచేలు, కౌశిక కాలువలను దాటించుకుంటూ రావడం మరో ప్రత్యేకం.. మకర సంక్రమణ ఉత్తరాయణ మహా పుణ్యకాలంలో కనుమ నాడు కోనసీమలోని మొసలిపల్లి శివారు జగ్గన్నతోటలో జరిగే ఏకాదశ రుద్రుల సమాగమం ప్రాచీనమైనది. ప్రాచీన కాలంలో మొట్టమొదటిగా ఈ తోటలోనే ఈ పదకొండు గ్రామాల రుద్రులు సమావేశమయ్యారని ప్రతీతి. ఈ తోటలో ఏ విధమైన గుడి గానీ, గోపురం గానీ ఉండదు. ఇది పూర్తిగా కొబ్బరితోట. ఈ ఏకాదశరుద్రులు సంవత్సరానికి ఒకసారి ఇక్కడ సమావేశం అవ్వడంతో ఈ తోట విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ఏకాదశరుద్రుల కొలువు. హిందూధర్మశాస్త్రాల ప్రకారం.. ఏకాదశరుద్రులు ఒక్కచోటకొలువు తీరేది ప్రపంచం మొత్తం మీదా ఒక్కచోటే అదీ వేదసీమ అయినటువంటి కోనసీమలోనే అంటారు. లోక కల్యాణార్థం ఈ పదకొండు గ్రామాల శివుళ్లు జగ్గన్నతోటలో సమావేశమై లోక విషయాలు చర్చిస్తారని ప్రతీతి. సుమారు 425 సంవత్సరాల క్రితం నుంచి ఈ సంప్రదాయం ఉందనీ తీవ్రమైన పరిస్థితులు వచ్చిన 17వ శతాబ్ధంలో ఈ 11 గ్రామాల రుద్రులు ఈ తోటలోనే సమావేశమై లోక రక్షణ చేపట్టారని అంటారు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతీ ఏటా కనుమ రోజు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఈ రుద్రులను ఒక్కచోట చేర్చుతారు ఈ గ్రామస్తులు. సంస్థానదీశులైన శ్రీరాజావత్సవాయి జగన్నాధమహారాజుకు చెందిన ఈ తోట జగ్గన్నతోట అనే పేరుతో స్థిరపడింది.జగ్గన్నతోట ప్రభల తీర్థానికి అరుదైన గుర్తింపు లభించింది. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'ఉత్సవ్' విభాగంలో ఈవెంట్ అండ్ ఫెస్టివల్స్ జాబితాలో స్థానం దక్కింది. గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ ఏకాదశ రుద్రప్రభల తీర్థం విశిష్టతపై ప్రధాని నరేంద్ర మోదీ, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్రసింగ్ శెఖావత్‌కు లేఖ రాయగా, కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఈ గుర్తింపునిచ్చింది. 2023 జనవరి 26న గణతంత్ర వేడుకల్లోనూ ఏకాదశ రుద్రప్రభల నమూనాను ఏపీ తరపున శకటంగా ప్రదర్శించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com